పీఠిక

ఆంధ్రప్రసన్నరాఘవమునకు మూలము సంస్కృతమున జయదేవకవి రచించిన ప్రసన్నరాఘవము. జయదేవకవి విదర్భదేశీయుఁడు. విదర్భ కిప్పటి పేరు బెరారు. జయదేవుఁడు సుమిత్రామహాదేవుల తనయుఁడు; కౌండిన్యగోత్రుఁడు; హరిమిశ్రుని శిష్యుఁడు. కొందఱు జయదేవుఁడు వంగదేశీయుఁ డనియు నందురు. ఇతఁడు పుట్టుకచే శైవుఁ డైనను శ్రీరామభక్తపరాయణుఁడు. ఇతఁడు సీతావిహారము, ప్రసన్నరాఘవము, చంద్రాలోక మను గ్రంథములు రచించెను. కవనప్రాశస్త్యముచే నితనికి పీయూషవర్షుఁ డను బిరుదము కలిగెను.

ప్రసన్నరాఘవనాటకప్రస్తావనలో భాస కాళిదాస బాణ మయూర చోరకవుల నితఁడు స్తుతించుటచేతను, మఱియు క్రీ. శ॥ 1247 సం. ప్రాంతమున రచితమైన సూక్తిముక్తావళి యను గొప్పగ్రంథమున తత్కర్త జల్హణుఁడు ఈ ప్రసన్నరాఘవమునుండి కతిపయశ్లోకముల నుదాహరించుటచేతను, భోజుఁ డీరూపకము నుదాహరింపమిచేతను నీకవి పండ్రెండవశతాబ్దమువాఁ డనుట కేవిధమైన సంశయమును గన్పట్టదు.

వంగదేశమున జయదేవుఁడు గంగేశుని తత్త్వచింతామణి యను తర్కగ్రంథమునకు ఆలోకన మను వ్యాఖ్య రచించినవాఁ డని యొక ప్రవాదము సర్వజనాదరణీయమై యున్నది. ప్రసన్నరాఘవనాటక ప్రస్తావనయందును జయదేవుఁడు తర్కశాస్త్రజ్ఞుఁ డని పేర్కొనఁబడినందువల్ల నీయిరువురుజయదేవు లొక్కరే అని విశ్వసింపవచ్చును.

అర్వాచీననాటకములలోఁ బ్రఖ్యాతిగాంచిన ఈనాటకమును ఆంధ్రులు 'పిల్ల మురారి' అని వ్యవహరింతురు. దీనినిబట్టి యిది మురారి అనర్ఘరాఘవము ననుకరించిన దనుట స్పష్టము. దీనికవిత్వము పటువై సరసమై హృదయంగమముగ నుండును.

ప్రసన్నరాఘవము రామాయణకథను వర్ణించెడు నేడంకముల నాటకము. కవి మూలకథలో పెక్కు చిఱుతమార్పులు గావించి కథ నతిహృద్యముగ నడపెను. ఇందలి శతానంద రామలక్ష్మణ జామదగ్న్యులసంభాషణము వీనులవిందై పాత్రోచితముగ నున్నది. ప్రథమాంకమున సీతాకరగ్రహణార్థము వచ్చిన బాణరావణుల ప్రవర్తన మెవరికి నవ్వు పుట్టింపదు ? చివరియంకమున విద్యాధరమిథునము రామరావణయుద్ధమును, సీతాగ్నిప్రవేశమును, పుష్పకవిమానమున శ్రీరాముఁడు అయోధ్యకేఁగుటయును వర్ణించును. శ్రీరామపట్టాభిషేకములో కథ సమాప్తి యగును.

అట్టి ఈయుత్తమనాటకము నాంధ్రీకరించినవారు శ్రీ కొక్కొండ వెంకటరత్నము పంతులు గారు. వీరి జన్మస్థానము వినుకొండ. 1842-వ సం. మార్చిలో జననము. వీరు నియోగిశాఖాబ్రాహ్మణులు. వీరికి శ్రీతనుమధ్యాబిల్వనాథేశ్వరులభక్తి యపారము. శ్రీ పంతులుగారు గుంటూరిలో విద్యాభ్యాసము గావించి చెన్నపురి రాజమహేంద్రవరముల

లోని రాజకీయకళాశాలలయందును ముఖ్యోపదేష్టకాల మాంధ్రపండితులై వెలసిరి. ఆంధ్ర విద్యాపారంగతు లని పేరొన్నికగన్నవారు. ఆంధ్రములో మహామహోపాధ్యాయపదవి నందినవారిలో వీరే ప్రథములు. వీరు ఆంధ్రభాషాసంజీవని యను పత్రికను నడపి ప్రసిద్ధిగాంచిరి.

పందొమ్మిదవశతాబ్ది ఉత్తరార్ధమున ఆంధ్రవాఙ్మయమున ఆంగ్లవిద్యాసంపర్కముచే క్రొత్తపోకడలు పోవసాగెను. నాటకసాహిత్యము నూతనముగ నాంధ్రమున పుట్టి పెరుగఁజొచ్చెను. సంస్కృతనాటకము లెన్నియో ఈ భాషలోనికి తర్జుమా చేయఁబడెను. ఆతరుణమున వెలసిన విజ్ఞులలో సాహిత్యకృషి రాజకీయకృషి పత్రికలతో సంబంధము సంపాదించుకొని అన్యోన్యగ్రంథములపై విమర్శప్రతివిమర్శలు చేయుచు పోటాపోటిమి లేక వాగ్రంగమున సంకులసమరము సాగుచుండెను. పండితు లనేకు లను పోషకులై పత్రికాప్రచురణములకు ప్రోత్సాహ మొసఁగుచుండిరి. కొన్నివిషయములం దావిమర్శనములు వ్యక్తిదూషణపర్యంతములు పోవుచుండెను. భాషాభిజ్ఞులు కవి యే కొంచెమో యపప్రయోగపడినను పరస్పరవివాదములనే సలుపుచున్నట్టులను శ్రుతశల్యపరీక్ష చేసినట్లును నెరసులు వెదకుటవల్ల నాపత్రిక లాసందర్భమున నాటకుల కాలమందే చివర కల్పాయుష్కములైనవి.

శ్రీ పంతులుగారు సంస్కృతాంధ్రములం దసమానపండితులు. మహామహోపాధ్యాయ బిరుదము వారి భాషాపై మక్కువను జాటును. తెలుఁగుదొల్లి నవీనమునందుటచే సంఘతలోకమున కీయనపై మత్సరమునకు పోవు వని కొందఱనుదురు. వీరి విశ్వేశ్వరీయముపై "అముద్రితగ్రంథచింతామణి"యందు ప్రకటితమైన విమర్శనమే యట్టి మత్సరమునకు మూల మని మఱికొందఱి యభిప్రాయము. ఆయన యింటఁగాని, బయటఁ గాని యెల్లవారితోను సర్వకాలసర్వావస్థలందును వ్యావహారికభాషనే భాషింప నొల్లని వాఁడు. అప్పటివలనే ఆయనమిత్రు లాయనను "ఆంధ్రజాన్సన్" అని పిలుచుచుండిరట! ఇది యెట్లున్నను, ప్రిన్సాఫ్‌వేల్సు హిందూస్థానసందర్శనసందర్భము వర్ణించుచు, దేశభాషాకవులు అన్నిభాషలలో పద్యములు వ్రాసి ఆశీర్వాదములతోఁ బంపఁగా, ఆరచనలలోని ప్రౌఢికి లండన్ క్రౌన్ పెర్ఫ్యూమరీకంపెనీవారు శ్రీపంతులవారినే సమ్మానించిరి.

ఉ. ప్రిన్సపువేల్సు నాఁ బరఁగు శ్వేతముఖాధిపు రాక సాకపే
తన్నముదంచితంబుగను తారకపేరుఁడు పంచి పెల్లడి
విన్నపవల్లసీ పనసి విశ్రుతసత్కృతి నాంధ్రభాషకున్
మున్నెఱుతూర్చితేర గుణముల్ గవిరత్నము! ధీరరత్నమా!

—విశ్వేశ్వరీయము.

అహా! మనభాషకే యింతగౌరవము!!


శ్రీ పంతులుగారు నీతిచంద్రిక, ప్రిన్స్ ఆఫ్ వేల్సు హిందూస్థానసందర్శనము, శంకర విజయధ్వజము, సింహాచలయాత్ర, విశ్వేశ్వరీయము, ధనంజయవిజయవ్యాయోగము, నరకాసురవిజయవ్యాయోగము ఇత్యాది యనేకగ్రంథములకు కర్తలు. వీనిలో నీతిచంద్రిక చిన్నయసూరిగారి నీతిచంద్రికకు శేషగ్రంథముగ రచియింపఁబడిన వచనకావ్యము. ఇదియు విశ్వేశ్వరీయమును ఒకప్పుడు యూనివర్సిటీపరీక్షలకు పాఠ్యగ్రంథములుగ వెలసినవి. వీరిశైలి కడు పెడుసు. ఆ పెడుసుఁదనము ప్రకృత నాటకమున సైతము ప్రత్యక్షము.

పరస్పరవైషమ్యముచేతనైననేమి భాషోద్ధరణాశయమువలననైననేమి అన్యోన్య రచనలను పండితులు తీవ్రవిమర్శనములకు గురిచేయుచుండిరి. బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రులవారు శ్రీ కొక్కొండవారి గ్రంథములను తీవ్రఖండనములతో విమర్శించిరి. శ్రీ కొక్కొండవారు శ్రీ శాస్త్రులవారి ప్రతాపరుద్రీయమును చీల్చిచెండాడ నెంచి నాటకములలో గ్రామ్యభాషాప్రయోగమును నిరసించిరి. కళ్లారిలోని "వాగ్వల్లి" అను పత్రికయొకటియే శ్రీ వేదము వేంకటరాయశాస్త్రులవారి శాకుంతలము తొలిప్రచురణలో శతాధికదోషములు చూపినది. ఇరుపక్షములవారిని గానలసినవారు శ్లాఘించుచుండిరి. ఉద్దండపండితు లీలాగున చెలరేఁగి వ్రాసినవ్రాఁతలు మన కీనాఁటి కొక్కింత యేవపుట్టించినను నాఁటి కవి యుక్తము లనియే ఆదరణ మందినవి.

నాఁటివిమర్శన లెల్ల పదప్రయోగాద్యౌచిత్యమును మాత్రమే లక్ష్యముగ నాశ్రయించియుండెను. ఇట్టి విమర్శనములను ఖండించుచు శ్రీ గిడుగు రామమూర్తిపంతులవారు తమ "తెనుఁగుపత్రిక"యందు "భాషాభివృద్ధికి భేషజ" మనుపేర కవిప్రయోగముల నెల్ల నాదరయక యేలక్షణగ్రంథమునో ఆధారముగ నిడుకొని గ్రంథముల తీవ్రవిమర్శనలకు గురిచేయించు టుచితము కాదనియు, సమకాలికపండితులు పత్రికలలో దూషణ భూయిష్ఠము లగు వ్రాఁతలవలన వైరు లగుట సారస్వతాభివృద్ధికి బాధక మనియు పలువిధముల సూచించియున్నారు. వారియాక్షేపణములకు సమాధానముగాని వారిమత మసంగత మన్న యధిక్షేపముగాని నేఁటివఱకును వెలువడ లేదు. కనుకనే శ్రీ కొక్కొండవారు చేసిన భాషాసేవకై వారిని సంస్మరించుచు, ప్రసన్నరాఘవవిమర్శ భాషాభేషజములలో ప్రకాశితమైన గుణదోషముల నిష్పక్షపాతముగ పరామర్శింపఁగోరువారికి మూలగ్రంథ మత్యావశ్యకము గావునను, బ్రహ్మశ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులవారికిని శ్రీ పంతులవారికిని వెలసిన చిరకాలమైత్రిని పురస్కరించుకొనియు, నీగ్రంథమునను పునర్ముద్రణ మత్యంతావశ్యకమైనది. ఆలోపము దీర్ప సంకల్పించిన భాషోద్ధారక శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులవారు ఆంధ్రలోకమున కెంతయు నాదరణీయులు. వారి భాషాసేవ చిరస్మరణీయమైనది. ఈతొలిపలుకు వ్రాయు నవకాశము నా కొసఁగినందులకై వారికి నే నెంతయు కృతజ్ఞుఁడను.

చెన్నపట్టణము.
3 మే, 1945.

వేదము లక్ష్మీనారాయణశాస్త్రి.



శ్రీ ప్రసన్నరాఘవాయ నమః.

ఆంధ్ర ప్రసన్నరాఘవనాటకము

పీఠిక

శ్లో. శ్రీతనుమధ్యా మంబాం జగతాం శ్రీబిల్వనాథ మపి పితరమ్
తచ్ఛివమిథునం శివదం శివాయ చేతోంబుజే భజేఽహమిహ.

క. తనుమధ్యాం బిల్వేశ్వరు, నని జగములకెల్ల జననినిఁ జనకునిఁ ద
ద్వినుతశివమిథునమును శివ, మునకై సేవింతుఁ జిత్తమున శివదంబున్.

చ. భువి జయదేవనామకబుధపుంగవనిర్మితమై ప్రసన్నరా
ఘవ మను నాటకం బెసఁగుఁగా యది ప్రాకృతసంస్కృతాత్మకం
బవు నిది తత్సమాంధ్రకృతి యంచితమాంధ్రప్రసన్నరాఘవం
బవు నన జేయ నెంచితి సహాయుఁడు దేవుఁడె నేను రత్నమన్.

క. పద్యమునకుఁ బద్యంబును, గద్యమునకు గద్యమును దగం బొందికట్టుకన్
హృద్యంబుగ నీకృతియుం, దాద్యకృతిం గాంచినట్టు లర్థులు పొగడన్.

ఉ. జోఁ గనుకన్ దదర్థ మిట నారయుఁడీ రసికు ల్ప్రమదంబుగా
బాగుగ నున్నచోటులను బన్నుగ మూలకృతిని గన్నుఁడీ
బాగుగ లేనిచో ననుఁ దపం బెగడుండు ప్రసన్నరాఘవం
బేగద నాటకం బిది మహిన్ మహనీయమె యాతఁ డద్దయున్.

తే. అరసి సిద్ధాంతి శివశంకరాఖ్యశాస్త్రి, కరుణ నాంధ్రప్రసన్నరాఘవము దీని
నంకిత మొనర్పు నీతండ్రి కనియె మైత్రి, "నాత్మవత్సర్వభూతాని" యనువచమున.

చ. అపుడు ప్రసన్నరాఘవసమాహ్వయనాటక మిద్ది రాఘవుం
డపుడను దాతభక్తిభరుఁ డాక్రమమున్ గ్రహియించి యీకృతిన్
బ్రవణత నాదుతండ్రికి నిరంతరకీర్తి భువిం బ్రవర్తిలన్
దివి బహుసౌఖ్యము ల్వెలయఁ దృప్తిగ నంకిత మే నొనర్చెదన్.

"సీ. నరసుతుఁ జేసనేల సురసుతుఁడును నగు ధర్మకనిరతలో బాపపరత
రమ్యుండు విద్యచే సౌమ్యత మితహితసత్యభాషణముల శాంతవృత్తి
సింహాసంహననుండు స్థిరత శౌర్యముచేత సంపదల గెల్చె నరు లెవ రిఁక
గణనీయుఁ డతఁడె లోకత్రయజయమునఁ గామరోషాదుల గణికతన
గీ. రాజపూజ్యుండు స్వాశ్రితరక్షకుండు, యమనియమముఖయోగాంగ దాత్మబోధుఁ
డుచితవేషుండు భూసురుఁ డుత్తముండు, శ్రీముఖాభిఖ్యుఁ డితఁడె నాఁ జెలఁగునతఁడు."

(విశ్వేశ్వరీయము.)

షష్ఠ్యంతములు

ఓంకారవాచ్యభక్తున, కంకరహితసచ్చరితున కాత్మజ్ఞునకున్
శంకాతంకాజ్ఞునకున్, శంకరనారాయణైక్యసజ్ఞానునకున్. ౧

నరసింహకులామరునకు, నరసింహ సువిసుతునకుఁ బ్రణయవినయునకున్
నరసింగరాయశర్మకు, నరసాధిదేవరూపనామరతునకున్. ౨

మహితాదివేదునకుఁ బ్రాపహావిశ్వామిత్రగోత్రభవభాగ్యునకున్
మహిఁ గొండ్రుగృహాఖ్యున, కహితపదైకాఙ్క్షునకు మహాభిజ్ఞునకున్. ౩

శిఖిశేఖరనిజమతునికి, బుధవినుతాచారునికిని బుణ్యాత్మునికిన్
సుధరవరసుధీసునికిన్, మధురహితమితార్థభాషణప్రౌఢునికిన్. ౪

వాదప్రతివాదాభా, వాదరునికి దీనబాంధవాపనునికి స
త్యోదారునికి సుదారుని, కాద్యకవినయునికి ధార్మికాగ్రసరునికిన్. ౫

యతిభక్తునికిం గోవిం, దతనయవాగోద్భవునికి నరసాంబాప
త్యుతునికి రామాంబాపతి, కతులమతికి నాజనుని కథికసుకృతికిన్. ౬

ప్రథమాంకము

శా. చేయుం గాక శ్రేయము నిచ్చు [illegible] ప్రమలతాశ్రీకాంగుళిశ్రేణికన్
జ్యాయశ్శోణసరోజకోరక [illegible] ద్రాక్షారసశ్వేతులున్
ప్రాయ స్సల్లమొగంబు [illegible] వెలి మేల్ వ్రాల్తమ్మి వాల్గంటిచ
న్నోయుం జెక్కిటిలందుఁ బత్రముల నెంతో నేర్పు నొనర్చున్.

వ. మఱియును,

శా. ఆరూఢి న్సుఖదం బవు న్హరిముఖాబ్జాంచన్మరున్మాధురీ
ధీరోదాత్తమనోహరం బచె సదాప్తిం బాంచజన్యస్వనం
బారాల్లంఘితమేఘనాదవిభవం బై కుంభకర్ణవ్యధన్
గూరించుం దితిజేభరాజికెది ప్రీల్కాల్పం దశాస్యాళిలన్.

వ. అదియునుంగాక.

ఉ. ఫాల్గుణితమ్మినల్వ గదుఁ బొల్పఁగం బొగడంగఁ గన్నులం
జక్కఁగ విప్పెలర్పఁగను జందురుమోము పరంగఁ గిక్కమై
గ్రక్కున నక్కుమోటి చుపసైటభు [illegible] నిరెన్
మ [illegible] వాక్పతింగ [illegible] మున్.

[నాందీగీతమందు]

సూత్రధారుఁడు: [ముందుకు వచ్చి సహర్షముగ.] ఔరా! ఏప్రకారముగ నీవిబుధులు నిజాస్యశారదారవిందపలాస్యలాలసారస్యాలోచనఖంజనులుండును, నిఖిల మునిజనమనోరంజనులుండును, కపర్దరంగనర్తితగంగాతరంగనికరుండును మందాకినీహారి చందనలాలాటికాయమానమకుటఘటితసుధాకరుండును, అక్కటికమున కిక్కయౌను, ముజ్జగమ్ములనుత్తమ్ములఁ గలిగింపఁగల తెలిదామరదుంపమొలకయును, షాడ్గుణ్యసంపన్నుఁడునైన శంకరునియాత్రయందు గుమిగూడియున్నవారు! కనుక, వీరి వ్రాలఁ జేరి, స్వకలావలోకనానుగ్రహముకై వేడుకొనియెద. [అంతయును విమర్శించి] అవునౌ, వేడుకోలున నేమి? ఎందువల్ల ననఁగా;

క. నేర్పరులు రూపుచేతనె, యేర్పఱుపంగలరు పరులయింగిత మూహన్
వేర్పడని మొగలిపూవు ద్విలిర్ప న్వలపునను నళులలీలం బోలన్.

[విలోకించి సహర్షముగ] జగు నీయనుసంధానమువలననే, సామాజికసమాజముచే బోధింపఁబడినవాఁడు వీఁడె నాయొక్క చెలికాఁడు రంగతరంగుఁ డిక్కడకే వచ్చుచున్నాఁడు.

నటుఁడు—[ప్రవేశించి] ఓయిభావా! సభవారు నాచే నీకుఁ జెప్పించుచున్నారు. ఎట్లనఁగా, భరతరాజ [అని సగముమాట చెప్పఁబడఁగా].

సూత్రధారుఁడు—[చెవులుమూసికొని] హా! అయుక్తము. శాంతము పాపము. అప్రయోగార్హ. నిశ్శేష మగు సంవాక విందు.

న—భావా! ఇప్పు డిది యేమయుక్త మని నీవు చెప్పితివి?

సూ—ఓయీ! ఇద్దియొకట, పెద్దవాఁ డుండఁ జిన్నవాఁడ నైన నాయెడ రాజపదము చెప్పఁబడియె. నేనన్ననో భరతమాత్రుఁడనే. మఱి నాయన్న గుణారాముఁడు రాజపదభాజనుండు.

న—ఎట్టిగుణములఁ గలయట్టివాఁడు నీగుణారాముఁడు?

సూ—ఓయి! పేరనే యుత్తరము దత్తము.

న—[నవ్వి] గుణములపొందిక పేరనే యెట్లు?

సూ—అట్లే.

తే. గుణగణములను రూపించుఁ గుఱుక యొకట, గొప్పవారికిఁ బేరె యీక్షోణియందు
మొగి సువర్ణంబు శ్రీఖండమును మణియును, జలధి రత్నాకరసుధాకరు లెటు లటుల.

మఱి యిది యేమి? గుణారామునందుఁ జేయుచేతనే గుణాధిగమ మెట్లని యుపహసింపఁబడియె? ఎవఁడు జనకుఁడను పేరుగల యేలికయోలగంబున హరచాపారోపణంబను రూపకము నభినయించి, కడుఁ దనిసిన యామొదయనిచే నీయఁబడిన రంగవిద్యాధరుఁ డను ఖ్యాతిం గాంతంబొలెఁ బడసె, వాఁడుగదా!

న—అతఁ డిపు డేనాఁ డలరించుచున్నాఁడు?

సూ—దక్షిణాపథమును. దాక్షిణాత్యుం డగు నొకానొక నటాపశదుఁ డీగుణారామనామము తనదియే యని చెప్పుటచేత నీతనియొక్క రంగవిద్యాధరుఁడను ఖ్యాతి వానిచే నపహృతయయ్యె. అయ్యది విని గుణారాముఁ డాపెస కరిగె. నే మిపుడు వింటిమి, సుకంఠుఁ డనుపేరుగల గాయకునితోఁ జెలిమిచేసి దాక్షిణాత్యుం డను వాహినీపతియొక్క యోలగంబున రంగసంగర ముపక్రమించినాఁ డని.

న—అహా! మహోపక్రమము.

సూ—ఇం దచ్చెరువు పుట్టదుగద! ఎట్టు లన్న:

ఆ. బిసమనోజ్ఞభుజ సుపికసితాంబుజనేత్ర, శరదుదీర్ణపూర్ణచంద్రవదన
చంద్రికాస్మిత యవు సత్కీర్తి నపహ్నుత, దనుకఁ బోలె నెనయఁ బదనఁ దేవుఁడు.
కనుక, సామాజికులయొక్క సందేశరహస్యము నంశయుం జెప్పుము.

న——ఎది యన నిదియె గద, నీచే నభినయింపఁబడు దానిం గాంచెదను.

సీ. ప్రతియంకమునగు * సప్తసోపానంబు * స్థిరసుఖముకాశ్రీ * గాంభీర్యమునకు నిధు
* ఘనస్థైర్యకాంతమునకై * పదిపక్రమసైన * సాత్త్వికపమైత్రక * టంకసు
సంపర్గమై లో * కసన్నిరంభైకాత్మ * సుప్రబంధప్రస్థానసభ
వేదరాశిక నెట్లు వేదాంతశాస్త్రమ ట్లట్లును సాహిత్యవిద్యకు నెవి దుప
నమరు నమరాద్రివలె సువర్ణాఢ్యరుచిర *, పదకలన నప్సరోంగనభంగియక్ష *
ప్రకటనీయార్థమున నిధిపగిదిఁ గనిక్స *,తంబు శ్రుతిరంజనంబు గేయంబు సుకృతి. *

సూ——[విమర్శించి, సహర్షంబుగ] మారిషా! ఏ మని పేరుపొందిన దీనాట్యప్రబంధ మని
యెఱుంగుచున్నావా? [వెండియు విమర్శించి, విహసించి] ఓయీ యేనొదల నత్తమిల్లి
యున్న నల్లగల్వరేకును గడలికడగుల గమికడ నెమకునట్లు దీనినామధేయమును వేఱు
గా నిరూపించుచున్నాను. ఓయీ ! ఇదే యీపద్యమునం బాదినుండి యేదేసియక్కర
ములంగల పదిబంతుల నొగి వ్రాసినచో "ప్రసన్నరాఘవనాటకము" అని, మఱి
యెత్తుగీతి నాల్గడుగుల యంత్యాక్షరంబులం గ్రమంబుగం బఠింప, "రత్నకృతి" యని
సువ్యక్త మవును.

న——[పద్యమును బఠించి విమర్శించి సహర్షవిస్మయంబుగ] ఆహా ! ప్రసన్నరాఘవనాటక
మనునది యీదృశ్యప్రబంధమునకుఁ బేరుసరిగాని, రత్నకృతి యన నేమి ?

సూ——క. తనుమధ్యాబిల్వేశుల, తనయుం డనఁ బ్రథితుఁ డయ్యెఁ దచ్ఛిష్యుఁడు స
ద్వినుతుఁడు గొల్కొండాన్వయుఁ, డన వేంకటరత్నశర్మ యతనికృతి యిదో.

న——ప్రసన్నరాఘవనాటకగ్రంథమునకుఁ గొల్కొండ వేంకటరత్నశర్మ కర్తయా ?

సూ——ఈయాంధ్రప్రసన్నరాఘవనాటకప్రబంధమునకు.

న——ఈభాషాంతరీకరణమునకు మును దీనాటక మేభాషయం దుండెను ?

సూ——దేవభాషయందు.

న——ఆహాహా! కవు లనేకు కలుపలపికసనమునకు వెన్నెలయనఁదగిన చదువులయన్న యొక్క
మక్కువ పెంపుసొంపు. దాని యనుభావమువలననే కవుల కిటువంటి వింత తీపుఁబలు
కులు వెలయుచున్నవి.

సూ——ఇట్లని యీ కవిచేతనే చెప్పఁబడియెను.

చ. చదువులవెలంది త్వచ్చరణసారసరేణుకణంబు చిత్తభూ
మిఁ దనరుసజ్జనాళి కెవి మించు నదే కవితాలతాళికిన్
బొదలెడునీవెనిం జివురు పొందికసూక్తిచలచ్ఛిరస్స్వర
ద్గదితసుపారిజాతకలికాస్తబకంబులఁ బూవ యూనెడిన్.

[విమర్శించి] పలుకు మించుబోణి యను రాయంచ యెవ్వనియొక్క మొగముదమ్మి నిమ్ముగ నెనసి, నలువమోముదామరతోఁట చెలులాట యాయుసుపోక నెనరునో, ఆ కవిబ్రహ్మ యగు వాల్మీకిమునియందు నాచిత్తము మఱియుఁ గౌతుకాయత్త మగుచున్నది.

న—మజ్జగంబులందు నిది యిట్టే కదా.

ఉ. శ్రీరఘురామకీర్తినటి చెన్నుగ నాడఁగఁ దోఁక బ్రొద్దుయు వా
ద్యారవమాద్యముం గలుగు నట్టిఁ డెసంగెడుఁ బుట్టుపుట్టువో
వారక యేని మోము నెలవల్లను గల్గినకావ్యసత్సుధా
వారిధిఁ ద్రావి సత్కవి నవస్తనయిత్నులతో బ్రసంబిడున్.

[విమర్శించి] ఎవనికీర్తియనెడు పున్నమవెన్నెలచే మద్దిరఁబడినదై వాల్మీకియొక్కయుం జదువుసంద్రము ల్లసిల్లెనో, అరాగుచంద్రుఁడే నాయొసఁగును వెన్నెల పులుఁగును సలరించుచున్నాఁడు.

సూ—ఇది యుక్తము.

తే. చంద్రునందును శ్రీరామచంద్రునందు, నల్లగల్వలనెయ్యంపుఁ జెల్వుఁ జిగిని
సొబగుమీఱుమిటారులమాపునందు, నెవ్వనికీ న్మది మురిమొంద చెనక మెసఁగ.

మఱియు, మారిషా!

తే. వడిగఁ బుడమికి డిగిరెడి బమ్మకొమ్మ, దరిఁ బుట్టెడియలజడి దలఁగు నెట్లు
రామగుణకీర్తనామృతరస్యవాసి, యుంగఁ గ్రుంకక యుండిన ననువు మీఱ.

న—కుసుమితారామమ్మును దుమ్మెదలవోలె నేల యీకవు లందఱు రామునినే వెండియుం గొండాడుచున్నారు?

సూ—[విహసించి].

తే. తమ్మునెమ్మదినెందునుం దనుపుఁ దమకు, సుగుణమణిగణ మిదుఁ గాన సుకవులెల్ల
నల్ల శ్రీరామభద్రునె యభినుతింత్రు, వారి కది దోషమే గుణవర మగుఁగద.

ఇదియునుం గాక, మారిషా!

ఉ. దేనికి సచ్చరిత్ర మవు దివ్యము బీజము ప్రజ్ఞ మొల్కవై
జ్ఞానికకాండసంగతియుఁ గాండము గావ్యము నూత్నపల్లవం

జో నోగి సూక్తిప్రోతకవితావనిజం బడి రామసత్కథా
మానఫలంబు లేక మఱియు న్వితథీకృతమేనిచే నగున్.

ఎవండు మెండియు నీప్రబంధముచేతఁ గవితాకామినీకేళికర్ణపూరవిహారలీల ననుభవించుచున్నాఁడు ?

సూ—[పొలయులుకగా] మారిషా!

మ. ఎనయించుం దగ నేనివాగ్విలసనం బేణాక్షిబింబాధరం
బున కెంతే నధరత్వము న్మధురసస్ఫూర్తిం గనీంద్రుండు వ
న్నెను గన్నాఁ డతఁ డాతిథేయమును గౌండిన్యుండు నీపీచులన్
దినుసారం జయదేవుఁ డొందఁడో మహాదేవాత్మజుం డాపటన్.

మఱియును,

ఆ. లక్ష్మణుండుఁబోలె లలితసుమిత్రాగర్భ, జన్ముఁడై నయిశనికి న్ముదమున
రామచంద్రచరణరాజీవమున భ్రమ, ద్భ్రమరభావ మొందు స్వాంత మరయ.

న—చంద్రచరితము నెఱుఁగని చకోరముయొక్కసరణి నెక్కరణి నే ననుసరించినాను ! భావ ! ఈకవియే నాకుఁ దన కృతిపుస్తకమును సాదరముగ నొసఁగి యీచొప్పునం జెప్పెఁ గాపాడఁడగిన దిది పలుకుదొంగలవలననని. ఆయనయును నాచే సవినయముగ నిట్లు విన్నవింపఁబడియె.

క. వీనున నిడి యునిచి పెదన్, బూని తలం బాల్చి చేత మొనయించి యెదన్
స్తేనాపహారభయమునఁ, బూనికి నీపల్కుముత్తెముల నేఁ గాతున్.

సూ—మారిషా ! ఈయళీకశంక యీకవి కేల ?

క. సులలితవచనసువృత్తన్, లలనం గృతినొసనిదాని లాలసుఁడై మ్రు
చ్చిలి యెవఁడే న్గదలికి న,వ్వలిదరిఁ జేరినను మేలు వడయునె చెపుమా.

న—భావా ! ఈతండు ప్రమాణప్రవణుండుగాను వినఁబడుచున్నాఁడు. కాన నే నిందు రేయెండ యెండలందువలెఁ గవిత్వతార్కికత్వములయం దేకాధికరణవృత్తిత్వముం గాంచి కౌతుకముఁ గాంచుచున్నాను.

సూ—ఇందేమి కౌతుకము ?

చ. గొనబగువాణి యెవ్వరిది కోమలకావ్యకలాకలాప యా
ఘనులకు డిందునే యరయఁ గర్కశతర్కవచోవిజృంభణన్
అనువుగ గోళు లుంచఁబడు నన్నులచన్నుల నేరిచేత నె
న్నను మదకుంభికుంభదళనమ్మున నప్పులువోవె వారిచేన్.

న—బావా! నిజకవిత్వశక్తివినోదమునకు రసజ్ఞులై ట్టియ్యకవియొక్క కవితచేతఁ జొక్కుదురు ?

సూ—ఇది కలిగినదే. మారిషా! ఈతనిచేతనే చెప్పఁబడెను.

ఉ. చెందుచునుస్నోక్తిసైభవము చేసెను సంతస మెంతయేనియుం
బొందుదు రన్యసూక్తులను మోదముఁ గొందఱుసాధు లెందు మా
కందము స్వాలవాలమునఁ గల్గియుఁ బా మకరందపూరముం
జెందఁగఁ గోరదే కలశజీవనసేకము నైకమేనియున్.

న—ఆహా! ఈతనిపలుకుల సరళతయు మృదుళతయు.

సూ—ఒక్కచో వక్రతయుఁ గఠినతయు.

న—[సకౌతుకంబుగ] ఎట్లీరెంటికి రామణీయకము ?

సూ—అట్లే. ఇట్లే యిక్కవిచేతనె వక్కాణింపఁబడినదిగద యిది !

ఉ. వక్రములం గవీశ్వరులవాక్కుల దూఱుదు రేనిఁ బ్రాకృతుల్
వక్రములన్ మృగాక్షులయపాంగము లెన్నరయేని నీరసుల్
వక్రతఁ గోరదే బుధులస్వాంతము వచ్చతురత్వవిజ్ఞతన్
వక్రముఁ గ్రొన్నెలన్నివుఁడు బల్విడిఁ జెల్వుగ మౌళిఁ దాల్పఁడే.

మఱియును.

చ. పరఁగ సుధాబ్ధియం దమృతపానముఁ బల్మఱు సేయుచుం బయో
ధరుఁ డుదురూపము ల్వఱపు ధారుణిపై వడగండ్ల నవ్వియుం
గరకలు గ్రాలెడు న్క్షణముకాలమునం గఠినంబులై యటే
నిరతసుధోద్గిరంబులుమనీషులసత్ప్రతిభోక్తు లొప్పెడున్.

న—యుక్తము. ఈకవి కంఠగకరణ మే మో ప్రమోద మేదురము. అందువల్ల నిటువంటివి సుధాశీతలంబులు సూక్తు లుల్లసిల్లుచున్నవి.

సూ—ఉ. దేనికిఁ జోరుఁ డౌ దుఱుము ధీరమయూరుఁడు గర్ణపూర మౌ
లేనగ వౌను భాసుఁడు పరిష్కృవిలాసము గాళిదాసుఁ డౌ
నౌ నరయంగ హర్షుఁడు సుహర్షము బాణుఁడు పంచబాణుఁ డౌ
నేనికిఁ గాద దిక్కవిత యిష్టవధూమణి కౌతుకాప్తికిన్.

మఱియును.

ఆ. కాదు బ్రహ్మవిద్య గాదు రాజ్యేందిర, గాని కవుల కవ్వను గవితలలిత
జోక నిడఁబడుచును లోకోత్తరునికయి, కూఁతురీతిఁ గూర్పఁ గూర్మిఁ జేర్మి.

[నేపథ్యమందు.] బాగోయి కుశీలవోత్తంస బాగు.

సూ.—ఆహా! యాజ్ఞవల్క్యశిష్యుండు దాల్భ్యాయనుఁ డిటే వచ్చుచున్నాఁడు. వ్రతమును బూనినవాఁడును, తపఃప్రభావంబుఁ జెలఁగువాఁడును నగు నితనియెదుట నిలుచుట మన కనుచితము. కనుకఁ బోవుదము. [అని నిష్క్రమించిరి.]

ఇది ప్రస్తావన.

[తరువాత దాల్భ్యాయనుఁడు ప్రవేశించుచున్నాఁడు. కాదు బ్రహ్మవిద్య యను నా పద్యమునే పఠించి] ఇట్టే యిది. అట్లుగదా; ఈరాజు జనకుఁడును సకలజగజ్జనమాననళినద్యుమణి యగు నొకానొక పురుషునికిఁ బాదుకన్నియ నొసఁగ నెన్నికఁ గన్నవాఁడై మాగురువుచే నుపదేశింపఁబడిన బ్రహ్మవిద్యయందును, కులక్రమాగతమైన రాజ్యసంపదయందును, బొత్తిగా నాదరములేనివాఁ డాయెను. [చెవి నిచ్చి] ఎక్కడిది యిది నిఁగి నీవ్విణియరొక్కో మ్రోఁత? [విమర్శించి] తెలిసెను. మాగురువుపు జేరవచ్చువాఁడును, వాతాహతకలక్వణితవీణాగుణంబును, వేల్పుసిరాటారియు నైన నారదునిచేతఁ గలిగినది గాఁబోలు. [మీఁదు చూచి] ఆహా! శబ్దసామ్యమువలన మోసపోతి నిది కమ్మనిపలుకులఁగల తుమ్మెదకదయా? [వెంబడియును నాలకించి, సహర్షకౌతుకంబుగ] ఆహా! భగవంతుఁ డగు యోగీశ్వరుని యనుగ్రహమహిమ! జేసిచేసి నే నటువంటి వానియొక్కయు మాటలఁ దెలుపఁగలుగుచున్నట్టి సూక్ష్మదృష్టిసిద్ధిఁ బడసినాఁడనో! కనుక నివి పలుకుపలుకుల నన్నిటి నాకర్ణించెదఁగాక. [ఆలకించి] ఒక్కఁ డేమి వక్కాణించెను? చెలికాఁడా! కలాలాపుఁడా! ఎక్కడనుండి వచ్చినాఁడ వని యడుగఁబడుచున్నాఁడవు? మఱియొకఁ డేమనెను? చెలీ! షట్ప్రియుఁడా! అనవరత వికసనంబగు నమృతకరధరు కపర్ది మండాల మందాకినీ కమలవనములనుండి నేను వచ్చినాను.

దా.—ఆహా! వీనిపలుకు సన్మానమును, పేరుపొందికయును, [మఱియు నాలకించి] ఇది యొకానొక క్రొత్త వార్త. కలాలాపుఁ డేమనియెను? కలదుగదా; ఒకానొకఁ డుత్ఫుల్లకమలమయంబగు దండ నొసఁగి దండమిడి సుప్రసన్నుఁడైన సుధాకరమౌళితో వేయిచేతులబలియుండు బలినందనుండు బాణుం డిట్లనియెను. దేవా!

ఆ. లంకరేని కయిబలంబునం బలమును, వెండికొండకంటె వెలయుబలిమి
గలుగు నెద్ది ముజ్జగంబుల నే నందు, సఫలముగ నొనర్తు సద్భుజతతి.

వక్కాణింపఁబడియె ముక్కంటిచే.

క. కల దది నాయది దివ్యము, విలు మును పునుపఁబడె జనకవిభునొద్దఁ బురం
బులు మూఁడు మిడుతతనమును, జెలువఱఁగనె దేనిములికి చిచ్చున మెచ్చన్.

అది విని తన చేయి చేతులఁ బట్టుకొనుచు, బాణుండు బయలు వెడలెను. నేను వేడుక తోడ నిచ్చటికి వచ్చినవాఁడను. ఏ వృత్తాంతము నీ యిక్ష్వాకులకు వినుపించినాఁడవు వది వెండియుఁ జాలగనుము. అచ్చటి వృత్తాంతమేమియుకంటివి? [చెవినిచ్చి] సుధాస్త్రీయముం దేమి చాత్రువచ్చె? నేను బాణపురి వనములనుండి వచ్చినాను. అందు నాచే నొకానొక పిశాచరుని గర్జిత మిది వినఁబడినది. ఓరోరి! తోఁటవాండ్రారా! రాత్రించర చక్రవర్తి రాజమౌళిచేఁ బూజింపకయుండ, నెట్లు కోయఁబడిన కుసుమములఁ గలదిది నందనవనము? వారిచేఁ బలుకఁబడినది. ఓయి లంకమన్నినిలెంకా! ఇది మన్నింపఁదగి నది. ఇపుడు, జానకీ స్వయంవరావలోకనోత్సుకిత సకలసురలోక విమాన వితానముల కై నేఁతకై మిక్కుట మావు పువ్వులయొక్క యక్కఱగద? అది యాలించి, వాఁడీ వార్తయే లంకేశునకుఁ బూల కానికగా నొసఁగు నని చనియెను. నేనో వినోదంబున నిచ్చటికి వచ్చితి.

వాల్క్యాశ్రయనుఁడు—[సహర్ష కౌతుకంబుగ] ఆహా! ఏమో శ్రోత్రవృత్తాంతరహస్యము మధుకరద్వయమువలన నాచే వినఁబడినది. [ఆలోచించి] అయ్యో! ఇయ్యది నెను బెదరకుఁ బుట్టినట్టి మొలక. ఎట్లన్న; ఈ సీతా స్వయంవర వార్త. బాణ రావణులయొక్క చెవుల కెక్కినది. [నిట్టూర్చి] ఏ పక్షంబున నిర్వాహము బక్కఱలేదు. భ్రమరోక్తులు భ్రమారోపితంబులుగాను సంభవించుచున్నవి. [వెండియు విచారించి] ఇవి భ్రమరమాత్రనములు గావుగా? ఎట్లన్న;

క. మందేతరవరరసని, ష్యందమహోదారసుందరాలాపంబుల్
వందులవలెఁ గన శ్రవణా, నందకరంబు లివి సెలఁగు నరు లరుసందన్.

[నేపథ్యమందు] మునీ! యుక్తముగా నూహించితివి. మేము వందులమే కదా? పలు దేశలనుండి వచ్చిన పుణ్యుల గోనములగణుల నెన్నఁగ జనకరాజుచే నియోగింపఁ బడినవారము.

వా—[తనలో] ఆహా! మహోత్సవము! సాపచన మెది తుమ్మెద దోయిచేఁ జిగిర్చి నదో, యది వందిద్వయముచేఁ బండినది. అందువలన నొదవినది సీతాస్వయంవరావసరము. కావున నేను భ్రమరవృత్తాంతమును గురువునకు విన్నవింతును. [అని నిష్క్రాంతుఁ డయ్యె.]

ఇది శుద్ధ విష్కంభము.

[అంత వంద లిరువురు ప్రవేశించుచున్నారు.] వారిలో నొకఁడు—చెలికాఁడా! నూపురకుఁడా! చూడు చూడు.

క. ప్రీతిం దమతమవిక్రమ, ఖ్యాతులపఁగు లున్న పీఠపుంజము పొలుచున్
సీతాస్వయంవరముఁ గనఁ, గౌతుకమునఁ గూడినట్టికడలగమి యనన్.

నూ—నెయ్యుఁడా! మంజీరకుఁడా! చూడు. అ. ఇయ్యెడ, పలుగొమ్ముల మొగమ్ముల కొమ్ముల నునుపుగమ్ములచేఁ జేయఁబడిన గద్దెలందుఁ గూర్చున్నవారును, కెంపుమై పూఁతలం గలవారును, పైనజేడ్డు కట్టుకటికపుసొంపులఁ బెట్టుకొని యున్నట్టి బంగరు సింగంపుటుల్లెలవోలెఁ గ్రాలుచున్నారు. మఱికొందఱు బాలవెన్నెల వెల్లువకొనలం గ్రొత్తగన్నిగుడుచున్న వెన్నెలతేని చాయలో యన మెఱయుచున్నారు.

మం—చూడు. అ.

చ. వరనటపంచశాఖ పరివర్తితసూత్రవలగ్నరైన యీ
ద్విరదరదోరుమంచకృతవిభ్రమపుత్రిక యాడు నిత్తఱిన్
ఖరరిపుచాప మెక్కిడఁగఁ బొంపిరిపోయెదు వేడ్క నిక్క భూ
వరులయతిత్వరాన్వితవిభావన మైనది చిత్తవృత్తిసాన్.

నూపురకుఁడు—ఓయి నెయ్యుఁడా! ఇతఁ డెవఁడు? ముక్కంటివింటి నెక్కిడుట యందలి మిక్కుటంపువేడ్క యనెడు నామనిలచ్చిచే విచ్చిన గగుర్పు మొగ్గల గమిచేఁ గైసేయఁబడిన తనబుజమ్ము లనెడు తియ్యమామిడికొమ్మదోయిం జూచుకొనుచున్నాఁడు.

మంజీరకుఁడు—స్వకీయ యశస్సుగంధసముత్సుకితచారణషట్చరణకులకలకలముఖరితదిగంతుఁడు కుంతలాలంకారుఁడు మల్లికాపీడుఁ డను పేరుగలవాఁ డీతఁడు.

నూ—వెండియు నితం డెవండు? దవ్వుగ నెగఁద్రోయఁబడిన బంగరుకడియముచేతఁ దెలుపఁబడిన తన సింగాణిగొనము తాఁకులవలనం గలిగిన కాయలచాయచే నందమైనభుజమును గనుఁగొనుచున్నాఁడు.

మం—ఈతఁ డుత్తరదిఙ్మత్తకాశినీఫాలఫలకాలంకారుఁడు కాశ్మీరతిలకుఁడు.

నూ—మఱియుం నెవఁ డితఁడు? మగఁటిమి కలిమి గందపుఁజెట్టుకొమ్మకుఁ బుట్టపుట్టువపు కత్తిఁ బట్టుకొని యున్నాఁడు.

మం—స్వప్రతాపప్రభాపటలపాటలితమలయాచలనితంబమండలుండు కాంచీమండనుండు వీరమాణిక్యుఁ డని పేరువడసినవాఁడు వీఁడు వీఁడు.

నూ—మఱి యితఁ డెతఁడు? ఎడయని గగుర్పుగల చెక్కిళులఁ గదలు పోగులఁ దాల్చు

కోపమున వెల్లడిపఱుపఁబడిన ముక్కంటివింటిని వీనుసొమ్ముగం గావించుకొనుటయందు వేడుక గలవాఁ డగుచు వెలయుచున్నాఁడు.

మం—వీఁడు, అసమసమితి మహార్ణవమకరము మత్స్యరాజు.

సూ—వెండియు వీఁ డెవండు? గంధపుఁబూఁతచేతఁ దెల్లనైన తనభుజములచేఁ బోల్పఁబడిన చిలువతేనిమేనిజిగి గలవాఁడు. పైఁడికొండవింటివిదంటవింటిం బూవువంటి దని యెన్నుచు నిలుచున్నాఁడు.

మం—వీఁడు, స్వచ్ఛహాస్తికహారాలంకృతవిశాలోరస్థలుండు నుత్తుంగదోస్తరంగుండు సింహరాజు. [నటియు సకౌతుకంబుగ,] చెలికాఁడా! చూడు వీనిని.

గీ. కడఁకముక్కంటివింటి నెక్కిడెను వేడ్క, రోమహర్షణముం గల రుచిరబాహు
లవనిజాలోకనసుకుతూహలవికటిత, హృదయము లగుచున్నవారు తేం డ్లెల్లయెడల.

సూ—[చెవినిచ్చి] నెచ్చెలీ! తెలియఁబడని యింపయిన నిబ్బరపుఁ బెనుగ్రం దిదేది?

మం—క. దివిజేంద్రచాపయుతమై, ప్రవర్షణమునను జనుఘనవర్గముధ్వని నా
శివుసింగాణిం గొనివచ్చుపరమదేశములయుంలివు సుమ్ము చెలంగున్.

ఓయీ! శంకరకర పరిమండిత కాండాస మెట్లు తేఁబడె? [వెండియుం జూచి] ఓయీ! అద్భుతరసైకతాండవరంగమండపము కోదండరత్న మిది.

చ. గొనముగనైన మైనులియ గొప్పఁగ దప్పినిఁ గన్న పన్నగే
శుని దగునూర్పుగాడ్పునను జొప్పడుఘోరవిషాగ్నికీలలీ
లను లలిగాలఁ బూస్త్రయివలద్భసితంబును జోపనోపె దే
నను వెలువడ్డమఁలుక్కలమునంబగుగాడుపు ఘోరఘోర మై.

సూ—ఓయీ! ఎందు సువర్ణమయపత్రపత్రిభావమును సుపర్ణరథుఁడు గోవిందుఁడు పొందె నని బృందారకులచేతం దలఁపఁబడెనో, అదియ యిది త్రిపురవినాశకము కార్ముకము.

మం—చుట్టు దిరిగి, రాజులారా!

శా. ఆకర్ణంబుగ నీడ్చునీహారధనుర్జ్యావల్లిజ్యామండనుం
డేకల్యాణగుణుండు వానికడకే యింపొందఁగ స్వచ్ఛఁ దా
త్మాకాంతాత్మజ మందయాన దరకూజత్కాంచికాశ్రోణియై
యాకర్ణాక్షిమహోత్సవంబుకొఱ కాహా భాగ్యమెవ్వానిదో.

[విలోకించి] ఓయీ! సమయసంచారసమ్మిళద్గండస్థలకర్షణమసృణరణరణన్మణికుండలం

గీ. కనకకనుమి వెల్లఁగ విలుంకాంద్రచేత, భక్తియే చూడఁబడునది శక్తి గాదు
చేయఁబడిన దాజలి దృష్టి సిద్ధి గాదు, తలఁచి సంపాదఁబడినయది ధనువు గాదు.

సూ—సవ్యాచు సంస్కృత మాశ్రయించి, ఓయీ! బాణగణోత్పలపాతవరి సిరిసారంభ
సంరంభ మెట్లు ప్రవర్తిల్లెను? ఎట్లనఁగా:

ఉ. కొందఱు పశ్చిమం గనిరి కొందఱు చీకాం తని చెంతఁ జేరి పే
కొందఱు దాఁకి తెన్నఁగను గొందఱు గాఁగిటఁ జేర్చి పట్టిగాఁ
గొందఱు పట్టి నేలఁగొని గొప్ప స్వదోర్బల మెల్ల నల్లఁగ
గొందఱు శైవ పినాకము నెత్తఁగ నెత్తి చింతిలు చెందిరో.

[సవిషాదంబుగ]

శా. నానాద్వీపములందునుండియు నృపుల్లెల్లొండఁగా సందుకొ
రాశై రీయెడ నేసి కానో యశ మన్న న్వొండిడాల్గన్న దీ
చో నేఁడుం గదలింపఁడయ్యె ధనువుం జూ నంపలేఁడయ్యెపుకొ
హీనత్వంబును గన్న దయ్యెనె యహో యీ యూరిర్వి నిర్వీరమై.

[నేపథ్యమందు]—ఆ! ఎవఁడు వీఁడు విపరీతవైతాళికుఁ డొకవిల్లు వంపఁబడమివల్లనే
నిర్వీర మూర్వీతల మని వ్యపదేశించుచున్నాఁడు?

సూ—[భయముతో] చెలికాఁడా! త్వాకలనిచుత్త్రైంగోకేయుస్యంపన వ్వని కఠోరము
కంఠ ధ్వానము వినఁబడుచున్నది.

మం—చెలికాఁడా! నేను నెఱిఁగినవాఁడం గాను. కాన, వీని నడిగెదను. [పరిక్రమించి]
ఓయీ! నీ వెవఁడవు అన్నిసీమలం ద్రిమ్మరు నాకుం దెలియఁబడనివాఁడవు?

పురుషుఁడు—[ప్రవేశించి] గర్వముతోఁ బరిక్రమించి [క్రోధముతో]

ఓరీ! కొన్నియూళ్లు ద్రిమ్మరు దుర్విదగ్ధవైతాళికుఁడా! ఎట్లు నన్నును దశ [అని
యర్థోక్తియందు], [తనలోఁ సాశంకంబుగ] ఆ! దాఁచఁదగినదాని వెల్లడింపఁ దల
పడితి. కానీ. దీనినే నిర్వహింతును. [ప్రకాశముగా] ఎట్లు నన్నును, దశదిగ్వర
వర్ణనీకర్ణపూరీకృత కీర్తికిసలయునిన్, త్రిభువనవీరనామధేయునిన్, నూతికప్ప
మున్నిటి నప్రసిద్ధ మున్నట్లు పలుకుచున్నావు? అదంతయుం జెప్పుము. కర్ణాంతనివేశ
నీయగుణం బగు కార్ముకరత్నమును గన్యారత్నము నెక్కడ?

మం—ఇద్దియే యద్ధనువు. కన్యామణినో పిమ్మటఁ జూడఁగలవు.

పు—ఛీ! మూర్ఖుఁడా! రాశి నక్షత్ర పాఠకుల గోష్ఠినే నెట్లు చూడవైతివి? వారును
నన్నునే మొట్టమొదటఁ దెలుపుచున్నారు. పిమ్మట ధనువును.

మం—తనలో, ఎట్టివాఁడు ప్రల్లదనము నే వెల్లడిచేయుచున్నాఁడు! కానీ! ఇంటిచేతనే యాతని నెంతయుం వారింతును. ప్రకాశముగా నవ్వి, ఓయీ ! మీరవారమునందెల్ల నీవే నక్షత్ర విద్యాకుశలుండవు.

పు—ఆ ! నే నెట్లు నక్షత్రవిద్యాకుశలుండను ?

మం—విశ్లేషించకయే కన్యాలోకనమునకు వెక్కఁగని నీను లెక్కింతువు వచ్చుచున్నావు?

పు—నాకను [illegible] ?

మం—ఔను.

పు—[illegible] ?

శా. విద్యుల్లేఖ ఘనంబు లేకయె [illegible]
ఖద్యోతప్రతతిం గడు న్వెలిఁగెడు న్బాల్యంబుగా నెంతయున్
హృద్యంబైనది శైవలాపగయు లే కింతే నభోదేశమం
దుద్యత్సద్యుతిమేచకోత్పలవనంబు న్మస్తకాలోక్యమై.

[మ్రోలఁ జూచి, తనలో]. నా ప్రతిజ్ఞాభంగమునకై విధిచేత విపరీతసృష్టిసైపుణ్య మెట్లు ప్రకటింపఁబడియె? ముం దిదియా ? [విద్యుల్లేఖ ఘనంబు లేకయె యని పద్యంబు పఠించి విమర్శించి]. అటు గాకున్న మత్ప్రతిజ్ఞాభంగమునకై యీ విధి యొకఁడు ?

మ. అలదుగ్ధాబ్ధిని నున్న [illegible] యూ సంచంప్రనాభ్యబ్ధి న్
జెలువొందన్నిజవాపికాకమలం బేయు న్నెం గోక యం
కిలికంక న్నలు మోములం బలుకు పెక్కింపంగ నాథైన య
ర్మిలిక్తై తియ్యనిపల్కులం బలుకుటు న్నేఁ గాంచఁగా నీకేదున్.

[నిపుణంబుగ న్నిరూపించి] అహః ! సాదృశ్యముచే మోసపోతిని. ఎట్లనఁగా;

ఉ. కాదిది మించు మేఁడపయిఁ గ్రాలఁ నొకానొకచాన మేనిడాల్
గా వలుకొత్తెడుంబసిఁడి కమ్మిఁ గల్వలతోఁట మోటెయుం
గాదు సమీనఖేలనము గన్నను దన్నయనావలోక మే
కాఁదగు నబ్బురం బహహ కాంత యి జేనికిఁ గాంతయూ నొకో.

ఔ నిది సీతానామధేయము గలది కన్యారత్నము ! [నిర్వర్ణించి]

మ. వనజం బామనెదేవు వ్యర్థమగ నో కద్దారి యీనారిమో
దనఖం బేసియుఁ బోలఁజాల వీకఁ దద్వక్త్రంబునుం బోలదే
వనితారత్నముకన్నదోయి యెదుర న్వర్తిల్లవే జింకఖం
జనమా నీవు జనాభిరంజనము మెచ్చం జేయఁగం జాలుదే.

[వెండియు సవిస్మయంబుగ]

ఉ. ఒకటి సృజించె వేధయె పయోనిధి మగ్నమయంబు చేవ్రఁ గం
కొకఁ డుపమన్యుఁ డిస్తపసిఁ డున్ సృజియించెఁ దపంబు సల్పి మున్
బ్రకటముగాఁగ నిప్పుడు పరంబుగఁ గేవల లేకవంటికం
టికిఁ దుదచూడ్కి నీసతి ఘటించును జెక్కిటిఁ బాలచంద్రముల్.

మం—నెయ్యుఁడా! నూపురకుఁడా! ఒకానొక తెచేలివలనఁ గ్రాసి యిదేమి యంతఃపురికాజనము సకౌతుకంబుగ నాలోకించుచున్నది?

నూ—సురగృహము నుండి వచ్చుచున్న యంతఃపుర పరిచారికయగు చంద్రికయొక్క చేలివలన గ్రహించి చిత్రపటమును జూచుచున్నది యని నే నూహించుచున్నాను.

మం—నీ చేత నా చిత్రపుఁ బటము చూడఁబడెనా?

నూ—ఆ! (చూడఁబడెను.)

మం—అం దేమి వ్రాయఁబడి యున్నది? అది తెలుపు.

నూ—రాచకూఁతురు (సీత), మఱిబాలతివాఁ డెవఁడో నల్లగలువవలెఁ జామనిచాయయు, మెడవునయిన మేనుగలవాఁడు, తనయంతం జూన యుండగాఁడు. కొనచెవిసొమ్ముగఁ గావింపఁబడిన ముక్కంటిబంటి సుడుసుగలవాఁడు రాజాజానుబాహుఁడు.

మం—ఆహా! ఈ స్త్రీజన మతిముగ్ధము. ఎందువలన నన, రాజతికఠిన ప్రతిజ్ఞగలవాఁడు గాఁగా, చిన్న యీడుగల యల్లుని (పెండ్లికొడుకును) గోరుచున్నది. [వెండియు సాభూతంబుగ] ఈ పట మెవనిచే వ్రాయఁబడిన దని యెఱుఁగుదువా?

నూ—ఓయీ! భగవంతుఁ డైన యాజ్ఞవల్క్యుని ద్వితీయ ద్వితీయ చేత నని దీని నెఱుఁగుదును.

మం—ఇప్పుడు కోరిక మొలకరించినది.

నూ—ఎట్లు?

మం—దేవి మైత్రేయి త్రికాలదర్శిని సిద్ధయోగిని దబ్బఱ వ్రాయదు.

నూ—[నిట్టూర్చి] సబాహుచేఁ గట్టడియగు వీఁ డిటుఁ దోఁచెనా; అంతయుఁ దలఁపఁదగినదే.

మం—హా! వీఁ డేఁడు? వీనిని దోఁచింతు [నని యంతటం గలయఁ దిరిగి] ఓయీ! ఈవల నావల నేమి విలోకించుచున్నావు? ఇది యేమి కోదండము గాదా! ఔను గాన నిందే దృష్టి యుంపఁబడందగు.

పు—ఆ! దృష్టి యని యేమి చెప్పుచున్నావు? ఓయీ! ఇది ముష్టియే యీయఁబడు

చున్నది. [ససంరంభంబుగ, సంపరిక్రమించి, శేఖరభ్రంశ మభినయించి సవిషాదము ఖముగం గాంచుచున్నాఁడు.]

క. ఓలంకేశా వికళిత, చూడాఖండనము చేతఁ బా చనెనుఁగదా
కాలంబు గావున న్వే, శూలివి బిల్లంవిరొమ్ము శూరత మీఱక్.

పు—[తనలో], నే నెట్టు లీనిచే నెఱుఁగఁబడితిని? అటుగాదేని, ఘుణాక్షర న్యాయాను సారముగ శబ్దసామ్య మాయది. [ప్రకాశముగా]

గీ. హేలమెయి నారసిం గట్టి యెక్కు పెట్టి, శూలివిలు మేలువే లనఁ జూడఁబడుదు
నేను బూనిన విది యెంత ఘూన సడ్డ, యేమి యుండెడు నీ నారి కింతపమంబు.

[పరిక్రమించి, తనలో] అయ్యో! ఈ ప్రతికూలశకునశంకువుచే శైలచాప చాపా రోపణముకొఱకు నాభుజబలము కట్టఁబడిన ట్టయ్యెను. దీనిచే నేమి? [ప్రకాశంబుగ] ఓయి! ధను వన నంకరయే పద్ధతి. కావున సరళమైన కరవాలధారాపథంబున సీతం బెత్తుదు.

మం—ఓయీ! ఏల ప్రాగల్భ్యములఁ బలంకుచున్నాఁడవు? చూడవా యేమి?

తే. భూరిరోషారుణాక్షిశోభోరుభిన్న, భూరిభంగకృకుటికన సుభ్రుకుటీమంతము
కోశనిర్ముక్తనిస్త్రింశఘోరబాహు, ఒండచండంబు నరివీరమండలంబు.

పు—[కత్తిమాసి చుట్టుపట్లఁ జూచి], చూడు,

తే. దారితారిద్విరదకుంభతటవిముక్త, మౌక్తికసుతారకితనభోమండలరుచి
కాళరాత్రి వలెనె యెడిక్రాలుసాలఁ, సుచన నడివి నాడుకైదువు భూపులార.

[ఆకాశంబునఁ జెవి నిచ్చి] యేమి చెప్పుచున్నారు? ఏ.

తే. ఒకఁడఁ డెక్కుండ్రతో నెట్టు లోపుదు నని, సలుప నని వగ మానుము తలఁతు వెద్ది
జయముమదియొనర్పు చిత్తమున సమరముననను, బూన్కి నమశేఖచే నింపుఁ బొందుఁగాను.

ఆహా! మానిసిపురుగులదిట్టతనము? కాఁబట్టి సాకారముచే వీర న్వొఱపించుచున్నాను.

[నేపథ్యమందు]. [అని, నిష్క్రమించెను].

చ. అమరసరిత్సువర్ణజలజాంచితభూరిబిసాంకురంబులన్
సమదదిగంచితోల్లసితసామజసద్దశనాంకురంబులన్
భ్రమదముచేత నేయవి పరంగను బీఁకుటఁ బాపె బాలభా
వ మవి మదీయబాహు లివి బాగుగ సత్క్రికటీకృతంబులా.

[అంతట స్వరూపముతో దశాస్యుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

స్వా—చెలికాఁడా! చూడు. ఏ. అచ్చెరియము. ఏ. ఒకమానిసికిం బనితలఁబు.

మం—భయపడ్యూఁడా! వీఁడు మనుష్యుఁడు గాఁడు. వీఁడు, రాక్షసరాజు.

నూ—[భయముతో], కావున నన్ను నా శోకాకారుఁడు కాపాడవలయును. ఓయీ! రక్కసుఁడే తన కెదురుపడిన మానిసి మ్రింగుచున్నాఁడు. వెండియు రక్కసుల దొడయండు దన నేల?

మం—[నవ్వి] ఔరీ! వెఱ్ఱివాఁడా! శివుని పరమభక్తుఁడు నే రక్షించినందునంగదా, వంచి జాలి? అందువలన, భుజబలైకశూరుఁడైన యీ నిశాచర చక్రవర్తి మనవంటివారి విషయమున నెట్లు విపరీతవర్తనము గలవాఁ డగు?

కావున నిర్భయుండవై యుతని నడిగెదను. (రావణుని సమీపించి) ఓహో! ఇప్పి తల తేమని మోసపుచున్నట్లు? విపరీతమా? ఒక్కటిం బ్రోచి తక్కినవి నరికి యొక్కడ వేసి విడచబడ వుండెను?

రావణుఁడు—[సక్రోధముగ] హా! ఓరి పాపుఁడా! ఆస్థానమందు నాదు శిరశ్ఛేదముం దెలుపుచు నాకమంగళమును భావించుచున్నావు. నీవు వైతాళికుఁడవు కావున జీవించి యున్నాఁడవు.

మం—[విహసించి,] ఓయి దశకంఠుఁడా! స్థానమునకైన చోరమాత్రము మస్తకచ్ఛేదంబు మంగళమున కెట్లగు?

రా—ఓరి! స్థానమునకైన మంగళమునకే, ఎట్లన్న;

క. ఘనవిద్యాధరవనితా, జనకరవిన్యస్తకుసుమచయసంకీర్ణం
బన శివచరణమునను రణ,మునఁ దలఁగమి దెగుట నాకు మొగి మంగళమే.

నూ—నీ వట్టివాఁడ వైన నెందువల్ల నిందు నిజరూపముం గోపనము సేసి మ్రుచ్చువలెఁ జొచ్చినాఁడవు?

రా—ఛీ! మూర్ఖా!

క. పురహరగిరిసంచాలన, వరశక్తిసమన్వితములు బాహులు నావి
గురుభుజములచేఁ దచ్చిన, శరాసను మొకఁ డెక్కిడ నెటు సైఁతును లజ్జన్.

దీనిచే నది చాలును. జానకి యొక్కడ? వక్కాణింపుము.

మం—అపవారించి (మఱుఁగుసేసికొని) నెయ్యుఁడా! నూపురకుఁడా! అప్రతీకార మనర్థము. మఱియుం [సవిషాదంబుగ]

చ. అగుఁగద యాజ్ఞవల్క్యుఁడు మహాముని నీకులసద్గురుండు నీ
కగుఁగద తండ్రి యజ్జనకుఁ డంచితుఁ డంబ ధరిత్రి యట్టి నీ
వగుదువదో పలాశనకరాంకగ దుర్విధి నైశసంబునన్
సుగుణరో బిడ్డరో యిపుడు శోకముఁ బొందకయుండ శక్యమే.

సూ—నెచ్చెలీ! వీఁడు రావణుఁడనుకొందును. ఈ రాక్షసులందెల్ల నొకండైనను, జనకనృపతికిఁ బూనిన పీని నెదురుగ నిలువఁగలవాఁడు లేఁడా?

మం—[నిట్టూర్చి] క్రోధోద్ధతుఁడైన దశకంఠునకు సహస్రబాహువైన కార్తవీర్యుని కంటె నన్యుఁడైన క్షత్రియుఁ డెవ్వఁ డభియుక్తుఁడవు!

సూ—[సహర్షంబుగ] బ్రదికితిమి. ఏ. అదె వేయిచేతులు గల కృతవీర్యసూనుఁడు వచ్చెను.

మం—[విహసించి] ఇస్సీ! తెలివితేలివాఁడా! పరశురామ కఠోరకుఠార ధారాజల నిమగ్నుఁడైన యర్జును నిపు డెట్లు చూచుచున్నావు?

సూ—ఓరీ! దబ్బఱ వదుపరీ! ఎట్టయెదుట నున్నను లేనట్లెట్లు వాదించుచున్నాఁడవు? ఓయీ! సుందర వీఁడు వేయిచేతులవాఁడు చూడఁబడుచున్నాఁడే; చూడుము.

మం—ఔను. వీఁడు బాణాసురుఁడుగా నుండవచ్చును. [భయముతో మనస్సునందు] కనుక, ఇది మఱియొక యనర్థ మంకురించినది. [విమర్శించి] అది గాకున్నను, విష మునకు విష మౌషధము గాఁగలదు.

బాణాసురుఁడు—[ప్రవేశించి. గర్వముతోఁ బరిక్రమించి] చిరకాలమున కిప్పుడు,

క. కైలాసముకంటెను గడు, నాలసరంబైనపట్టుఁ దడవెనిపి నా
కేలం దనుమనసుమునకున్, గ్రాలంగాదింపు భుజవనము సఫలముగన్.

రా—[వినఁబడమిచేత] ఓయీ! ఇప్పుడును సీత రప్పింపఁబడకున్న దేమి?

బా—[చూచి, తనలో,] ఇక్కడ దశకంఠుఁ డెట్లు వచ్చె? ఆగఁగాక. [ప్రకాశముగా] ఓయీ! ఇంత శూరవారమందు ఘనవిభేతఁగాని యీ సింగాణి యెక్కుఁడఁబడ దయ్యెనా?

మం—ఎక్కుఁడఁబడదయ్యెడు.

రా—[వినఁబడమిచేత.] అందువలన నాదు చంద్రహాసమే సీతను రప్పింపఁగను.

బా—[విహసించి] నీ వీరలక్ష్మీవిలాస మిటువంటిదేని, విల్లెక్కుపెట్టకయే సీతను రప్పింప నేల?

రా—ఆ! పొల్లు ప్రల్లదము లాడువాఁ డెవఁడు వీఁడు?

గీ. చండబాహుదండచలితహారాచల, కీర్తిశాలి నగుచుఁ గేరలునాకు
బాలబిససదృశము బాణాసనము నెక్కు, పెట్టుకోర్కిఁ గలుగ నెట్టి దనము.

బా—ఇది యశక్తి పర్యాయోక్తి.

రా—ఆ! ఓరీ! ఈ దశవదనునికిఁగూడ నశక్తిసంభావన యెట్లు?

బా—[నవ్వి] ఓయీ! బహువదనత్వము బహుప్రలాపితకు హేతువు. పరాక్రమమున కు బహుబాహుత్వమే.

రా—ఓరీ! ఏల? పలాలజాలమువోలె నిస్సారమైన నిజభుజసారముచే వీరంమన్యుఁడ వవుచున్నాఁడవు?

బా—పలాలజాల నిస్సారమా, నా భుజసారము? [బాహువులం జూపుచు] ఇక్కఁడఁ గదా?

శా. పాతాళంబున కేఁగి తండ్రి నిపట బ్జప్తాఙ్ఘ్రి యుంచుమూర్చి సం
ప్రీతిన్ మ్రొక్కఁగ నెన్నిమాఱు లట నావే చేతులం దాల్చి యా
ధాత్రి న్నిర్గతభారసర్వఫణిఁగాం దద్దాదశాకేంద్రు సం
ప్రీతుం జేయఁగ నైతిఁ గూర్మకిటిదిగ్వేదండముల్ వ్రక్కఁగాన్.

రా—ఓరి బలితనయుండా! చలితనయుండ వవుచున్నాఁడవు. ఎందువలన నసత్యవిక్రమ వర్ణనచే, సత్యవిక్రముఁడవు లంకేశ్వరు సమక్షమున నిన్నుఁ బొగడుకొనుచున్నాఁడవో, అందువలన.

బా—మఱి నీ వెట్లు సత్యవిక్రముండవు?

రా—శ్రీ. చంద్రస్ఫాటికశిఖరము శయనగల్లనకైలాసము, గాఁగఁ జేసె నేని కలశసంప్ర
తిష్ఠ విరచిత్తి దివ్యసౌధంబులా, మహస్సుజనులమహిమ నుడి నెఱుఁగవు.

బా—ఈ వ్యర్థప్రగల్భములచే నేమి? ఓయీ! మన యిరువుర బాహుసారతారతమ్య పరీక్షయం దీశరానమే త్రాసు గాఁగలదు.

రా—అట్లగుఁగాక.

మం—ఓయీ! నరవీరైకసమర్పణీయజానకీవివాహమనోరథముచేతఁ జేతోమార్గ మేల నలఁగింపఁబడుచున్నది?

బా—క. శివధర్మ మెక్కుఁ డెట్టుట, యవనితనయ నేను బెండ్లియాడుటకై కా
దు బహుళదోర్యుగ్మ్యవ్యగ్రహబల, ప్రవరత ప్రథితముగ దెలియఁబఱుచుటకొఱకే.

రా—క. శివగిరిశిఖరముఁ బెఱికుట, సువిదితమస్మద్భుజబలసుపరీక్ష యిదో:
శివధనురానమనక్రియ, యవనిజకుచయుగళకేళి కాసక్తినె యా.

[నేపథ్యమందు,]

క. ఎవఁడేని సురాసుర మానవకిన్నర సిద్ధచారణ ఖగాహులతోఁ
దివి నెక్కిడు నీధనువుఁ, దవువాఁడు మదీయసుతకు ధవుఁడుగ నుండన్.

రా—[సహర్షంబుగం బరిక్రమించి చేతులఁ జూచుకొనుచు,]

తే. చేతులార త్ర్యంబకమ్మును జెఱచుఁ డీవు, తెలుపుమా నీ శివభక్తునుస్సు పలుచు కీర్తి
నడగ జానకి కుచకుంభపరిరంభమును, బాహుబలశ్లాఘయుఁ బరిహరించి పోయెనహహ.

[మిక్కిలి [illegible] చేతి లలాటము గట్టిగ [illegible]] [పకపక] కదా దేవ! [ప్రకాశం బుగ] ఓయీ బలినందనుడా! నీవే యిప్పుడీ త్రైలోక్యవిఖ్యాతుండవు. క్రొత్తగా వచ్చినవాఁడవే [illegible] [illegible] [illegible] [illegible].

బా—[illegible] [అని [illegible] [illegible], [illegible] [illegible] నలము నాలోకించు చున్నాఁడు]·

రా—[స్వగతంబుగ] ఏ మహానుభావుఁడా! ఏమి వచనము? సంతతక్షత్రియ [illegible] [illegible] నీకింకను [illegible] [illegible] [illegible] ?

మ. ఎవఁడే నన్నుఁ [illegible] [illegible] భీమవిక్రమమున [illegible] నుక్కించి తా
నపని ప్రోద్ఘటించె దెండ్లికిరాటిచేను నే నత్యుద్ధతిన్ మైథిలిన్
జనమానంగను బంకజేక్షణ [illegible] తద్వ్రతం జేయుదున్
స్వవశంగా నొనరింతు [illegible] [illegible] గాంచెదన్.

మం—[సహర్షంబుగ] మిత్రుఁడా! సూత్రధరుఁడా! చూడుము. ౨.

చ. కలను [illegible] [illegible] [illegible] [illegible] సహస్రబాహుండై
[illegible] నై [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] నై
[illegible] [illegible] [illegible] [illegible] [illegible].

రా—[సవిషాదంబుగం దనమనంబున] సీతాపరిణయాంతరాయము దెలుపు నీ దురుప శ్రుతియేల? [ప్రకాశంబుగ] ఓయీ బాణుఁడా! సీతాపరిణయమంతయు నీ [illegible] వాలె నిస్సార మాయెనా?

బా—[సక్రోధంబుగ] ఓయీ! [illegible]! [illegible]! నా భుజవనము నాలోకించు చును వెగటుమాట లేల యాడుచున్నావు?

రా—[నవ్వి] దీనిచే నేమి చేయఁగలవు?

బా—సహస్రబాహుఁడైన [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

రా—ఆ! పాత్రుఁడా! ఇదే, నా ప్రతాపానలము నీ భుజవనమును దగ్ధముఁ జేయును.

బా—ఇదే, ధనుర్లతాసంగతమగు బాహులు [illegible] [illegible] [illegible] శరధారా సారము నీ ప్రతాపానలము నార్పును.

రా—ఆ. బాణపంచశరులిద్దఱు [illegible], కలఁడు నా [illegible] [illegible]
[హృదయమును సఖిలతోఁ జూచి,]

పంచబాణ నీవు పలుమఱు బాణముల్, నన్నుఁ జూచి వచ్చు నన్నెలంతుక.

సూ—ఓయియా! బాణాసనంబులు తమతమ దవుర యోగములొనుచు సిద్ధించవస్తున్నారు.

రా—అహహ! ఏ ట్టాత్మ్యము త్ర్యంబకుని ధనువుఁ జూచినఁ జెదరినాఁడు పంక్తికంఠుఁడు?

శా. మామందోదరి నొల్లకొల్లన రసాంబుల మానసంబారగా
మా మోహస్థితి [illegible]
[illegible]
రా మద్విక్రమము న్యాయప్రా[illegible] గ్రీ త్తించెదన్.

బా—ఎట్టు పెఁడు మందార తనుమ బాహు [illegible] మినీనోపభోగ సౌభాగ్యలీలచే స్వీయవిక్రమమును నిభాళించుచున్నాఁడు? అవునవల్ల నిప్పుడు,

మ. తులితస్వర్ణ మహీధ్రశేఖరము తా దోర్దండమున ల్నా ఐపై
బలవైరిం బవిహస్తగర్వకలితుం భంగించి తన్నుంచనో
జ్జ్వలమందార ముఖామరద్రుమ లతావర్గంబులం బెల్లగిం
చిల నావేడుకతోఁట దేవతరువల్లీశ్యంబుగం జేయుతన్.

[అని నిష్క్రమించెను.]

రా—వీని పీఁడు పోయినాఁడే. పోనీ! జేనో,

క. నాగుణసంపద విని పెండ్లాడ నీయుద్దేశకముసుస్త్రీ నోటను సీతా
తి [illegible] నేత్రం బనిసిన, జేమక చే [illegible] నే యిటు లయ్యెన్.

మం—[స్వ.] బిడ్డా! జానకీ! ఇప్పుడు దైవముచేఁ గాపాడఁబడినదానవు.

రా—[ఆలకించి,] ఇది యెవరియేడుపు వినఁబడుచున్నది? స్వరముచేత మారీచుఁ డని యూహించుచున్నాను. తనును. నీఁ డొకానొకపిరుని నారసముచేఁ దీపింపఁబడినవాఁ డగుచు నంబరము నవలంబించి పోవుచున్నవాఁడుగా నుండవచ్చును. అందువలన వీని నాటంకింతును.
[అని నిష్క్రాంతుం డయ్యెను.]

సూ—చెలికాఁడా? పులినోటినుండి బడినయట్టి మృగదయితవోలె సీత యిప్పుడు విడువఁ గన్నది.

మం—ఇది యిట్లే కాని, ఈవృత్తాంత మంతయును దేవికి విన్నవింతము.

[అని యందఱు నిష్క్రమించిరి.]

ఇది ప్రథమాంకము.

ఆంధ్ర ప్రసన్నరాఘవ నాటకము

ద్వితీయాంకము

[తరువాతఁ దాపసుఁడు ప్రవేశించుచున్నాఁడు]

[ముందు సూచి,] ఆహా! పెక్కులు చిలుకపిల్లలతోడఁ గూడుకొనుటవల్లం జెల్లుగఁ జామనిచాయ గలిగిన పసరువన్నె తీఁగల మేలుకట్టుచే బాగుమీఱిన పూఁదోఁట యొక్క వాటమైన యునికిగల యీప్రదేశము నాయుల్లమును జల్లఁజేయుచున్నది. [ముందు సూచి] ఈ భిక్షు వేల దండనుండెడు? [బిగ్గఱగా] ఓయి భిక్షూ! ఇక్కడ.

భిక్షువు—[ప్రవేశించి] తాపసున కంతయుం గుశలమా?

తాపసుఁడు—నీరాకచేత నిప్పుడది విశేషము. [వెండియు సస్నేహముగా] భిక్షువా నీవు పురుగువలె భూపర్యటనముచే బడలినావు. కావున నీమిథిలయందు నైదురేలు విశ్రమింపుము. ప్రసంగమువలన నీ ఖేదంబు బాపఁబడఁదగు.

భిక్షువు—కోరికలేని మాకు జేని పరిచయమువలన నేమి?

తా—కాదు కాదు. ఈ సీరధ్వజుండు బ్రహ్మవిద్యావినోదశీలుఁడు.

భి—[కౌతుకముతో] సత్యము. ఈరాజు బ్రహ్మవిద్వాంసుఁడు.

తా—నిజము. స్వామియయిన దశకంఠునకు [అని యర్థోక్తి గలుగఁగా,] స్వామియైన శితికంఠుని యాజ్ఞ.

భి—[విహసించి] తెలిసెఁ దెలిసె. నీవు రాక్షసుఁడవుగదా! తాపసుఁడవు కావు.

తా—నీ వెవ్వఁడవు? అది చెప్పుము.

భి—నేను నెవ్వఁడో యొకఁడను; నీవంటివాఁడను.

తా—సర్వమంత్రి మకుటమాల్యభూతుఁడైన మాల్యవంతుని చేతఁ దాటకం గుఱించి పంపఁబడిన వాఁడనుగదా నేను. అతని చేత వినఁబడెఁగదా? ఎట్టన్న; విశ్వామిత్ర ముని తనజన్నమును గాపాడుటకొఱకు నీకొడుకుల రామలక్ష్మణుల నిమ్మని యయోధ్యానాథుఁడైన దశరథరాజును యాచించెను. అతఁడీముని యవశ్యము మాననీయుఁడని యెన్ని తనకన్నులకన్నఁ బ్రీతిపాత్రము లైన యయ్యిరువురు తనయుల నతని కొప్పగించెను.

భి—అటుపిమ్మట నటుపిమ్మట.

తా—అంతట సంతుష్టుఁడై యాముని యాభూమీశ్వరునకు దివ్యమైన తాటంకయుగళము పారితోషికముగ నొసంగెను. మఱి, ఈ తాటంకద్వంద్వము వెలుఁగొందఁదగినది.

క. కాన నిది పేరజననివి, పీనుల కుచితం బటంచు విలసిల నౌరా
మానికములలో వర్ణవి,తానము తానే తెలిపెడుఁ దక్షమ్ముగాఁగన్.

అందుచేతఁ గౌసల్యా కర్ణములయం దునుపవలసినది యని చెప్పెను. రాచకొమరుల నిరువురఁ దోడ్కొని యమ్ముని నిజాశ్రమపదమునకుం జనియెను.

భి—అహా! మణులలోపల వర్ణములు స్ఫురించుననుట యసంభావ్యమఁట! [ఆలోచించి] మఱియు మాల్యవంతునిచే ఎవనివలన నాలకింపఁబడియె?

తా—తే. వార్త కౌతుకకరివిప్ర వరమునిమల, మఱి జగన్నుత మృగనాభిమహితగంధ
పుంబుపునఁ దైలబిందువునట్లు లఱఁగ, కేచు నీమూఁడు దను యంత నీజగమున.

అందును బలుగుండ్ర వేఁగుచాండ్ర నియోగించినవాఁడు మాల్యవంతుఁడు.

భి—పిమ్మటఁ బిమ్మటం.

తా—అది విని యాకమ్మదోయి లంకజేఁ బంపమ్ము చెవులకుఁ దగిన దని యెంచి దానిని హరింపఁ బ్రేరింపఁ దాటకం బూన్చి మును పే యొకఁడో పంపఁబడెను. ఇపు డా తాటక చేతులనుఁ దాటంకములఁ దెచ్చుటకుఁ దాటకావనమునుగుఱించి నేను బంపఁబడినాను.

భి—అట్లయిన నెట్లు మిథిలానగరంబుఁ బ్రవేశించితివి.

తా—లంకేశ్వరుఁడు మిథిలకు వచ్చె నని నేను వింటిని. మిథిలావృత్తాంతము దెలియఁదగిన దని మాల్యవంతుఁడుం జెప్పెను. అందువలన నేనును మిథిలోపకంఠమునకే వచ్చితిని. మఱి నీ వెవ్వఁడ వది చెప్పుము.

భి—తాటకంగుఱించి మాల్యవంతుఁడు నెట్టిమొపట నెవనిఁ బంపెనో! వాఁడే నేను గదా? మిథిలాగమనకారణమో నాకు నీసప్రరకు సమానము.

తా—[సహర్షంబుగ] ఇప్పుడును చెప్పు మంటివా సతాటంక మగు తాటకావనమును గూర్చి.

భి—[నవ్వి] చెలికాఁడా! సతాటక మని యంతవఱకు కడుగుము.

తా—[సాతంకంబుగ] మఱి యా తాటక యిపు డెక్కడ?

భి—పురిం బ్రవేశించెను.

తా—ఆదేమి దశరథునిదా?

భి—కాదుకాదు, కాలునిది.

తా—తాటకకు దేనిచేత నంతకపురప్రవేశము?

భి—రామబాణముచేత.

తా—ఓహో! ఆరాముఁ డెవఁడు?

భి—[విమర్శించి] విశ్వామిత్ర పతిపర్యాప్తప్రసాదుఁడైన దశరథునకుఁ గుమారులలోఁ బెద్ద వాఁడు వీఁడుఁగదా!

తా—సరే. మఱి, తాటకాపుత్రులగు మారీచసుబాహుల నేమి చేసెను?

భి—సుబాహుఁడు వానిచేఁ [illegible] మారీచుఁడు మాత్రము [illegible] రామబాణముచేత [illegible] ప్రాణముతో [illegible].

తా—ఐన నిది యేమి చేసెనని దశకంధరునకు విన్నవింపఁబడెనా?

భి—సరే. వాలమ్ముగారిచేఁ గొనిపోఁబడినవాఁడు [illegible] చుసిచేతనే మిథిల కరుగఁజాలిన లంకేశ్వరునకు నిది విన్నవింపఁబడియెను.

తా—పిమ్మట, ప్రకృతికోపమునుండిన రావణుఁ డేమని పలికెను?

భి—చెలీ! సీతాముఖకాంతి శీతలమైన లంకేశ్వరుని మనసునం దేసంతాపమును పొడమదు.

తా—అందువలన రామలక్ష్మణు లిపుడు విశ్వామిత్రాశ్రమమునందే యున్నారా?

భి—లేరు లేరు. ఆయిరువురతోడంగూడ విశ్వామిత్రుఁడును మిథిల కరిగెనని నేను వింటిని. [తెరవంకఁజూచి సాటంకముగ] ఆహాహా! మహోత్పాతము. [illegible] దావదహనము [illegible] సంప్రాప్తించెను! దానఁ దొలఁగి చనుటయే మనకు శరణము. [అని యిరువురు నిష్క్రమించిరి.]

ఇది శుద్ధ విష్కంభము.

అంతట రామలక్ష్మణులు ప్రవేశించుచున్నారు.

రాముఁడు—వత్సా! లక్ష్మణా! ఆరామమునయొక్క రామణీయకము జూడుము.

లక్ష్మణుఁడు—ఆర్యా? స్వభావముచేతనే యీతోఁట యందమైనది. ఇప్పుడన్ననో వసంతలక్ష్మీసమాగమముచేత మఱింత విశేషము.

రా—అబ్బాయీ! ఇది యిట్లే. వసంతలక్ష్మి అవతరింపనే యుపక్రమించినది. ఎట్లన్నఁగా?

తే. లేఁతి పూఁదేనెఁ ద్రావెడు లేఁటిబోంట్ల, కాకలీధ్వని యింపయి క్రాలఁ జాల
దక్షిణానిలనిర్దిష్టతత్పదగతి, నిందు వంజుళమంజరి యెలమినాఁడు.

మఱియును,

ఉ. చిత్తజరాజశాసనముచే మలయాచలమందునుండి యా
గిత్తహయాయిరౌతు దగుకీర్తిశైలముదాఁక భూతలం
బిత్తఱి గెల్వఁ గోరి సురభీపితబాలసమీరణుండు ముక్
జిత్తజవైరి వ్యాళధరుఁ జేరఁగ జంకుచుఁ బోవుఁ దిన్నఁగన్.

ల — నేను మఱియు నిట్లూహించుచున్నాను.

మ. ప్రతిమార్గంబున సల్లతావరతనూవర్గంబు పుష్పౌఘము
త్కృతమాధ్వీకరసంబువర్షముగఁ బర్వింపఁగఁ బూజింపఁగాఁ
జతురాళి ప్రమదానుగీతపరమాసక్తంబు సా జింకపై
క్కి తగం ద్రిమ్మరుఁ దిన్నదిన్నఁగను బూనిక్కిం బూవడిం గా డ్విలన్.

రా — అబ్బాయీ! ఇంతతోఁ జాలు. ఇపుడు భగవంతుఁడైన విశ్వామిత్రుఁడు పూజనీయుఁడైన యాజ్ఞవల్క్యునిసమాగమసుఖ మెంతదడ వనుభవించుచుండునో, యంతదడ వాయనయొక్క సాయంతనదేవతార్చనమున కుచితములైన కుసుమములను గోయుము.

ల — వల్లె [యని చెట్లనడుమఁ బూలుగోయుట నభినయించుచున్నాఁడు.]

రా — [పరిక్రమించి.] ఏమి! ఇచట చండికాలయ మొకటి యున్నది! (బద్ధాంజలియై).

క. తల్లీ దయాతరంగిణి, ఫుల్లాంబకసత్కృపోర్మిపురుశీకరిణీ
సల్లలితచంద్రమౌళి, ప్రోల్లసితసతీమతల్లి మ్రొక్కెద నీకున్.

ఆహా! ఇదె దగ్గఱనే, మదకలకలహంసోత్తంసితకమలసముదయకమనీయము సరోవరము నాచిత్తమును స్వాయత్తముగఁ జేసికొనుచున్నది. [సకౌతుకంబుగ] ఔరా! ఎట్టిది పిల్లరాయంచ, వనజవనచరి స్సహచరిఁ బాసి, మామిడిచెట్లనడిమియెడ కరుగుచున్నది? [చెవి యొగ్గి] ఆహా! ఇ దేది? మదనమహారాజవిహారమదావళముయొక్క పసిఁడిగొలుసుల చప్పుడుచాడ్పున మనోహరమగు కోలాహలము వినఁబడుచున్నది. [నిపుణంబుగ నిరూపించి] నిజముగ నిది యందెలరొద ఈరాయంచపిల్ల తిగిచికొనఁ బడినందున. ఇందువల్ల నిందు ముందుగ నెవతెయో యొకసుందరి, కాళ్లకదలికచే మ్రోయుచున్న యందియలఁ గలదియగుచుఁ జండికకో వెలకు వచ్చుచున్నదిగా నుండవచ్చును. కాన, నిఁక నాలోకించుట చాలును. పరస్త్రీశంకయు, రఘువంశజులమైన మాసంకోచమునకు; [అని పరాఙ్ముఖుఁ డగుచున్నాఁడు.]

[తెరలో] భర్తృదారికా! ఇక్కడ నిక్కడ.

రా — ఈమె రాజకన్యయా? అందువలనం దిలకించెద. [అంతయు విలోకించి, సకౌతుకంబుగ].

ఉ. ఏయదియిద్ది జాతిపయి నేర్పడ గీచినమైఁడిగీఁత గాం
గేయపరంటిలోనిజిగిఁ గేరెడు నంగముల న్నిడుక్ హరి
ద్రాయుతనీరపూరరుచి దర్పకక్రీడలగీము వాకిటన్
శ్రీయుతమైనదివ్వెవలెఁ జెల్వుగ వెల్గుచున్న దెన్నఁగన్.

[అంతట సీత ప్రవేశించుచున్నది. సఖియును.]

సీ——చెలీ ! చూడు మిప్పు డిప్పొఁడోఁట, విల్లెక్కిడికొన్న వాఁడును, ఆమనితోడఁ గూడు కొన్న వాఁడును, నగు మరుని చేతఁ గై సేయఁబడినకై వడిఁ గానఁబడుచున్నది.

స——అనవద్యాంగి ! ఇది యట్లే.

రా——సర్వానవద్యాంగి యని చెప్పఁగఁదగు. ఇప్పుడఁతికి వ్యక్తముగదా ?

తే. మోవిబంధూకబంధువు మొగలిరేకు, వన్నెగ న్నిప్పుపూ మొగ్గవలెను బుగ్గ
పలువరుస దాడిమీబీజపరిభవకర, మగును మొగ మప్పఁ దమ్మి కొనఁగును గొలువు.

[వెండియుం జూచి,] అహా ! ఈమె ముగ్ధయయ్యును, అయా కమనీయవస్తువుల విషయమైన పరిశీలనౌచిత్యచాతుర్యమును, అంగముల చేతనే యంగీకరించుచున్నది.

చ. అడుగులచేత నంచదరుణాంబుజకాంతి నధఃకరించెడుక్
గడుగొని కేలఁ గైకొనెడుఁ గమ్రకిసాలసుశోణశోభలక్
విడువక విద్రుమద్యుతి నివే పలుకప్పనఁ గ్రోలులీల నో
ప్పడచెడు నవ్వువెన్నెల సుధాంశురుచి న్నగునన్నె మిన్నగన్.

స——రాజపుత్రీ ! ఇదిగో ముందు చండికగుడి.

సీ——[సాంజలియై] ఓసి దేవేరీ ! నెలదాలిసామేనిదానా ! ముజ్జగముల ముత్తైదువా ! నీకుఁ గేల్మోడ్పు.

ద——[నవ్వి] జోతరీతి మిగులఁ దగినదే.

సీ——[పొలయలుకతో] పొల్లు ప్రల్లదములఁ జాలింపుము.

స——[దోయిలించి] ఓదేవీ !

క. ఇందుశిరోమణిరమణీ, యిందుశిరోమణి మదీయహితసఖియా నీ
యిందుముఖి యిందుసుందరుఁ, బొందుగ మగనిం దొరదొరఁ బురుషోత్తమునిన్.

రా——ఎట్టిమె పెండ్లిగోరునది చెలికత్తె? [ఆలోచించి] ఇది యుచితమే. వయస్సంధియం దీమె యున్నదిగదా ? అట్లే.

చ. కడవఁగ బాల్య మీడుగడఁక న్నమానఁగ రాఁగ మూర్ఖ్య మె
క్కుడనొ చనంగఁ గొఁగిలిడుకాంక్ష పొసంగఁగ మిక్కుటంబుగాఁ
దొడరక యున్న నెవ్వఁడును దొయ్యలిదైనది మేను మానుగా
నడరెడుఁ గామ దేవత మహాకవచంబుగ నిజ్జగంబునన్.

స——ఓదేవీ ! నాకోరికను వేగిరముగానే నెఱవేర్పుము ఈమె నెంజెలిం జేందకముందే.

సీ——ఏమని నెంజెలిం జెందెద ?

లక్ష్మణుఁడు—ఓరాజహంసకన్యకా! వీల సెంటెలిం జెందుచున్నావు? ఇపుడో నీ మగండు మామిడిచెట్లనడుమ మఱుఁగిపడియున్నాఁడు.

స—[సహర్షంబుగఁ దనలో] ఓమనసా సంతోషింపుము. ఇది సుఖోపక్రమతిగదా?.

సీ—[సకౌతుకంబుగ] ఎవని దిది యేసికగున్న గొంతు కళిపలెఁ విన్నని తీయని బలుపుఁ బలుకు వినఁబడుచున్నది? కాపుఁ కాపె కాంపుము. [అని యందఱును పరిక్రమించుచున్నారు.]

రా—[సవిషాదంబుగ] అయ్యో! ఎట్టి [illegible] [పరిక్రమించుచు]

క. స్తనవిజిత స్తబకశ్రీ, వినుతా[illegible]
వనిత న్మఱుఁగిడియెద నా, నను గనతున్నావు [illegible].

[మఱియు, సహర్షంబుగ]

క. సలుపైన యరఁటియాకుల, నడుమఁ గనంబడెడునంగసామణి జలదం
బులనడుమఁ గానఁబడుశశి, కలపలెఁ దనిపెడుఁ జకోరకమునువలె ననున్.

రా—[అరఁటిచెట్టుంగూర్చి.]

ఆ. బాలహేమరంభ పడఁతుకతోడసిరిఁ, బడఁయుఁ గడఁగు మీ [illegible]
నీవిలాసవతిని బోవనీ కాపుమా, స్త్రీలకెల [illegible]

సీ—[సకౌతుకంబుగ] చెలీ! వీఁ డెవఁడు, [illegible] బడిన చెవులుగలవాఁడు, పసిఁడిపన్నెవాఁడు, మఁగుదతనముచే విడువఁబడిన మాడ్కి వేడబములు గలవాఁడు, కొమరుఁడు, చూడఁబడుచున్నాఁడు? వీనియెడ నామది ప్రేర్మిచేఁ దోడుగఁబడుచున్నది.

ల—ఔరా! ఈమె యేమె? నిర్వికారపమధురమూర్తి, శ్రద్ధయు దయగలదిగ వర్ణింపఁబడుచున్నది. ఈమెయందుం దల్లియందువలె నాచిత్తవృత్తి వర్తిల్లుచున్నదిగద?

సీ—[సకౌతుకంబుగ] చెలీ! ఈకొమరునిఁ గనుచున్ననాకు బిడ్డయైన యూర్మిళ మదిం దోఁచుచున్నది.

స—[నవ్వి] యుక్తము. ఇతఁడును, ఎవనితో యొకని కట్టివానికి బిడ్డఁ డను శబ్దముచేఁ జేర్కొనం బడఁదగినవాఁడు కాఁగలండు. ఎవనిఁ జూచుచున్న నాకు నీవును మనస్సున స్ఫురించుచున్నావో?

సీ—ఓసీ? నవ్వులమారీ! ఈమాట చాలు. ఇతఁ డెతఁ డని యడుగు.

స—[పరిక్రమించి] ఓయీ! ఎవ్వఁడవు నీవు? చిన్నప్రాయమువాఁడ వయ్యు, స్వైరముగ నీ వనవీథులయం దొంటరిగానే విచ్చలవిడి విహరించుచున్నాఁడవు?

ల—ఛీ మూర్ఖురాలా! సమీపమున వర్తిల్లుచున్న యన్నయైన రామచంద్రునితోడఁ గూడియుండుటచే సాధ్వంతుఁడ నైన నన్నొంటరి యని యెట్లు చెప్పుచున్నావు?

స—ఇపుడు నామనోరథశాఖ పుష్పితము.

సీ—మనము ముందువలె నిపు డెట్లు తిరుగుచున్నారము? [అని పరిక్రమించి, యపక్రమించి.] సకియా! ఒకటి మఱచితి. దేనికి బండిగురివెందతీఁగతోడికూడిక నమ్మగారు గోరుచున్నారో, అట్టి యీతియ్యమామిడిచెట్టు చూడఁదగినదిగదా?

స—[సకౌతుకంబుగ మనస్సున,] అహా! లజ్జాకుతూహల హేలాలాలితంబులు, వయస్సంధిమధురంబులు, వనితాజన లలితంబు లివి యెట్టివి? (మాటలు.) [ప్రకాశంబుగ,] అందాఁక రమ్ము. చూతము. [అని యిరువు రరిగిరి.]

రా—[చూచి, సహర్షంబుగ,]

క. ఇదె నామది యనుకలువకు, ముదంబు నిడు శారదమగుపున్నమ రేయై
పొడలేదు వెండియుఁ సీయెడ, నిదియె జగన్మోహిని యన నెసఁగెడు నాహా.

[చూచి,] అట్లుగదా?

ఉ. ఒందుత దీనిచూడ్కి యసితోత్పలమాలికమాడ్కి వేడ్కమైఁ
బొందుతఁ బూర్ణచంద్రరుచిఁ బోల్పగుదీనిదిసెమ్మొగ మ్మిఁగం
బొందుగ దీనిచన్నుఁగవ పోలెడుఁ దామరమొగ్గలందముణ్
బెం దమముణ్ సృజించెడును వింతగ దీనిదిగొప్పకొ ప్పొగిన్.

[విమర్శించి,] రసాలాలోకనకుతూహలమువలన నీచెలువ యెట్లిక్కడనే మెలంగుచున్నది? అందువలన నందనుకం దోలఁగియుందును. [తొలంగి తీఁగపొదయందణఁగుచున్నాఁడు.]

సీ—[సరభసంబుగఁ జనుదెంచి] చెలీ! ఇదిగో తియ్యమావిచెట్టు. [సలీలంబుగ, రసాలలతను పరామర్శించుచు] సకియా? మొలకగోరులకొనలచే వ్రాయఁబడిన మెత్తని యాకులచే నెన్నుచున్నాను ఇది యెవఁడో యొకనేర్పరిచేతఁ గావింపఁబడిన దని. ఇటు గాదేని, తనమది కదలికఁ దలరిన తుంటవింటిదంటచేతనే.

రా—ఓసీ లతాంగీ! మఱి నే నిట్లూహించుచున్నాను.

ఉ. భూవిలుకాఁడు నీతనువెపో తనవి ల్లని మధ్యదేశముణ్
దాఁ బిడికింటఁ బట్టి భువనత్రితయైకవశీకరోరుము
ద్రావిభవత్రిరేఖ లన రాజిలువ్రేఁకలుసందుగీరలం
దో వరవర్ణినీమణి యొహో త్రివళీకపటంబుడంబునన్.

స—[చేరఁబోఁటి] ఇదిగో యీ వాసంతిక. [సకౌతుకంబుగ,] రాజపుత్త్రికా! ఈకడ నాలోకింపు.

క. ఇందు న్వాసంతీరస, బిందువు నిందిందిరములు పేర్మిం ద్రావుక్
మించెడి మందిర మయ్యెర,విందము నతిమందమున గని వే విడనాడున్.

సీ—ఇది యిట్లే [ఇందున్వాసంతీత్యాదిపద్యముం జదువుచున్నది.]

స—ఆహా! తీఁగయొక్క చక్కందనము!

రా—ఆ! ఇది యేమి? వెండియుం దీవ వర్ణింపఁబడుచున్నది. ఇది యుక్తమే.

క. వదలఁగ శైశవశిశిరము, పొదలఁగ యౌవనవసంతమును గుచగుచ్ఛా
భ్యుదయ మొదవుటను నవయువ, లిదితనులత ముదమునిడు మదినిఁ గడు మాకున్.

స—[నవ్వి,] చూడు. ఇదె వాసంతీలత తానే బాలరసాలము నాలింగనము సేసికొన ముందుగ నరుగుచున్నది.

సీ—[పాలయలుకతో] ఇప్పుడు తప్పునుడువులఁ జెప్పు నీయొక్క ప్రక్క నెడలి వేఱొక్క చక్కి కరిగెద.

రా—[నిర్వర్ణించి]

తే. విమలబిసరోచులు కపోలవిభ్రమములు, చంచలసలీలనీలాంబుజములు కనులు
చారువికసదశోకకిసలములు కరయము, లలితవిలాసములు మనోహరము లవును.

సీ—[సకౌతుకంబుగ, తనలో]

చ. విరిసిననల్లగల్వలను బేర్చినదండ యనంగ నల్లనై
మరుపగవానియాదలను మానగుక్రొన్నెలవోలె లేఁతయై
పరఁగెడువీఁ డెవండు సిరిపాపని మీఱెడుఁ గుంచెనోమ్మువాఁ
డిరవుగఁ దీఁగయింట నిడు చెంతయు వేడ్కను నాదుచూడ్కికిన్.

స—భర్తృదారికా! తీవెఁ జూచు కుతూహలము నేల మానినావు?

సీ—[వినన ట్లభినయించుచున్నది.]

స—ఎట్టిమె యన్యాసక్తచిత్త యయ్యెను? మఱి యీమె చిత్త మెట్లో? [రాముని జూచి, సాకూతంబుగ,] ఆ! ఇది యీమె చిత్త మను గజమునకుఁ గట్టుకంబము. [నిర్వర్ణించి] ఇది యుచితమే. అట్ల కదా?

క. ఈముగ్ధాకృతిచేతక్, శ్రీమహితునిచేఁ గుమారవృషభునిచే నా
రామం బీయది సలతము, సోమాప్తిఁ గపర్దమువలె సొబగొందుఁ గడున్.

స—[సీతను జేతఁబట్టుకొని] ఏమమ్మా! నీచెలికత్తె నేల విడనాడెదు? అటు గాదే నిది యుచితము.

క. నామాట వినుటవలనన్, శ్యామ లతావలయమునకు నరుదెంచుట వే
సీమనమున నీమనసిజుఁ, డేమే నెలకొన్నవాఁడె యెఱిఁగింపవుగా.

సీ—[తనలో] దీనిచే నే నెట్లెఱుఁగబడితిని ? [అని సిగ్గుతో మొగము వంచుకొని నిలుచున్నది.]

రా—క. కనవే కురంగనయనన, యనములఁ గమలస్మయాపహరణములఁ గనుఁ
గొన నగుఁ గళింపనంపని, ఘనతుంగతరంగశోభ ఖతలం బెల్లన్.

స—[తనలో] ఈమె యేల సిగ్గుపడుచున్నది? అందువలన వేఱుచోటికిఁ జేర్చెద. [ప్రకాశంబుగ] నీహృదయ మేల యిప్పుడును నీప్రణయకోపమును వదలకున్నది ?

సీ—[తనలో] ఏల యిది యలంకరించి పలికెను ? . మఱి యిది కాదు. [వెల్లడిగా] చెలీ! నీయెడ నే నేల కనలుదు? నే టెందో డెంద ముంచితిని, అందు చేత నట్లు తలంచితిని.

స—ఇప్పుడు మఱి యెక్కడ దత్తచిత్త వవుచున్నావు ?

సీ—ఆరామ సీమనే.

స—ఆహా ! ఈమె జాణగా నగుచున్నది. ఆకారప్రకటనముచేతనే వ్యక్తముగా నాకారగోపనమును జేసినది.

సీ—[లజ్జ నభినయించుచున్నది.]

స—నమ్మిక కమ్మయిన నావంటిదానియందును, మనస్సు దాఁపకుము. నే నెఱిఁగినదే.

క. సీమన మున్నది జలిసిలి, రామునియెడ శ్యామతామరసదామశ్రీ
శోమలునెడఁ గమలాక్షుం, డామహితునియెడ శిఖండకాంచితునియెడన్.

సీ—సకియా ! చూడు.

క. వలతేనిచానదగునం, బలరవళి యనంగ నేమొ నెఱిఁబల్కుచు నీ
యొలమావిమొగడ లేనియ, నెలమిం ద్రావియుఁను దేఁటి యిటఁ ద్రిమ్మరెడున్.

[తనలో]

క. కనులార త్రావుఁడీచెలు, వుని నెమ్మొగమ నెడితమ్మిపువుదేనె స్త్రీ
రసు వొంద నందుఁ దిరుగుఁడు, గనఁబడియెడి నెం దితండు గడుఁగడు మఱియున్.

[అని, సలీలంబుగ రాము నాలోకించుచున్నది.]

రా—[నిర్వర్ణించి.]

మ. అగుసర్వస్వము యౌవనంబునకు గీమా సర్వభోగాళికిన్
దృగుపాత్తం బగుభాగ్యము స్మదజయశ్రీకన్నసౌభాగ్య మా

జగదేకం బగుసారమా జనికి మెచ్చంగా ఫలం బంగజా
ధ్వగశృంగారరహస్య మీరమణి యా బా గించు కేఁ గాంచితిన్.

సీ—[తనలో, వెండియు నాగాథనే చదువుచున్నది.]

స—భర్తృదారికా!

క. ఇది యొకబాలభ్రమరము, గదురఁగ మది నల్లగల్వగమిని మెలంగన్
గదిసి కడుఁ గడఁకఁ బొదలిన, ముదమున నీకనులయెదుర మురియుచుఁ దిరుగున్.

సీ—[స్వగతంబుగ] ఓ కనులారా! ఈమేలు వినికిచే నెగడుఁడు. [అని మఱియును రాము నాలోకించుచున్నది.]

రా—[సోత్కంఠంబుగ]

తే. బాల యమృతపయోధికల్లోలలోల, లోకనముల మునింగించు నీకడ నను
గాదె యిది సుముహూర్తంబు గాకయున్న, బ్రహ్మనిర్మాణము లవెట్లు బాగుమీఱు.

చేటి—రాచకూఁతురా! రాణిగారిచే నాజ్ఞాపింపఁబడినదానను. ఏ మని యనఁగా, బిడ్డ యగు సీతను దోడ్కొనిపచ్చి యచ్చెరువుఁ గలిగించు మంచి నగలచే సింగారింపవలె నని; అందువలన నాసీతమొగముదామరం గనుంగొని కన్నులు చల్లగాఁ గలవారము గాఁగల మని.

సీ—ఎట్లు కూరిమివలన ముద్దరాండ్రు నాయమ్మగారు?

చే—మిగుల ముగుద లని యనఁదగును.

సీ—మఱి యెట్లు నాయమ్మగారు ముగుదలు?

చే—సహజముచేఁ జక్కందనము గలిగి చూడ్కులకు జాబిలిరేకమాడ్కిం జూపట్టునట్టి నిన్ను, నైసేతచేతఁ నైసేయఁ గోరుచున్నందున వారు మఱి మిగుల ముగుదలు గారా?

ఆ. చెలియ నీదుమొగము వెలఁగుఁ జందురుఁడుగఁ, బండువెన్నెల నిడుఁ బండ్లడాలు
నల్లగలువదండ నాతి నీయదిజడ, పాలపోఁతమాడ్కిఁ బరఁగుఁ జూడ్కి.

ఇందుచేఁ జాలు. అందువలనఁ బోదము. [అని ముగు రరిగిరి]

రా—[సవిషాదంబుగ, తనమనమున] అయ్యో! ఇయ్యబ్జాస్య చూపుమేర మీఱి పోయెను. [వెండియు సప్రత్యాశంబుగ]

తే. అగపడకయుం నాకనులకు నగపడియెడి, నెంతయును వింత యింతి మేల్పంతియిద్ది
పగలురా రేయిపోయినఁ బలుదమిఁ గను, సచ్చకోరకములకును జంద్రికవలె.

ల—ఆర్యా! ఇది యగపడుచున్నది.

రా—అది యెట్లు తిరిగి వచ్చెను? [చూచి] కాదుకాదు. [బిగ్గఱగా,] అబ్బాయీ! ఏది యగపడుచున్నది?

ల—శా. లీలానిర్జితచిత్తసంభవఘనుస్త్రైఖుండుశ్రై చూడఁగా
బాలుండై నసుధామయూఖునికి నొప్పం గాంతి నిండించుచున్
జాలన్ రాగముచేత మించుచు నుదంచత్తారకావాప్తిరై
త్రాలు న్సంధ్య స్వయంవరాంగనవలెం గావించుచున్ మోదమున్.

రా—(స్వ.) సుఖోపశ్రుతిచేత నింతను జేమో యూఱడింపఁబడుచున్నాఁడను. (ప్ర
అబ్బాయీ! ఇది యిట్లే. ఇప్పుడు గదా?

మ. పొనరం జేసి కడుం బ్రబుద్ధకమలంబు ల్గాఁ ద్రిలోకంబులన్
దనరం బొచ్చుఁ బయోధిగర్భమును మార్తండుం డితం డిప్పు డ
వ్వననిధ్యాశ్రయంబాభిపంకజము నొప్ప న్విప్పఁజేయంగఁ బా
ఘనకౌతూహలుఁ డౌటనో యన హరిఖ్యాతుండు పద్మాప్తుఁడున్.

[మఱియు సకౌతుకంబుగ.] అబ్బాయీ! వీని నిక్కడఁ జూడుము. ఇంచుక మెఱయ
చీఁకటిగుత్తు లనెడు కస్తురిమకరికలగములఁ గలిగిన రాత్రిమత్తకాశినిఫాలస్థలమునందు
గందపుబొట్టువలె శేజేఁడు వెలుఁగొందుచున్నాఁడు.

[విలోకించి, నిర్వర్ణించి]

శా. చాలం జక్కనవాఁడోయి కీయది మనశ్శల్యంబు జ్యోత్స్నాప్రియా
పాళీత్రోటికవాటయుగ్మమును జెర్వం గుంచెకో ల్గాంచఁగన్
శూలిప్లుష్టమనోజభూజముబడిం జూపట్టు కొమ్మొల్కకా
మ్యాలీధన్యయసామజాంకుశము నుద్యచ్చంద్రమోరేఖయా.

[విలోకించి నిర్వర్ణించి సహర్షంబుగ.]

మ. అలలం బోయినపంకముం గలదిగం గాంచ న్మృణాళంబు నో
ప్పులరుం గప్రపుడబ్బి పువ్వశరభార్యాశీధుభృంగారనా
శరుచిస్ఫీతము వార్ధివెన్న ఖసరోలక్ష్మ్యబ్జపత్రాంబుబిం
దులసద్ధర్మము చంద్రఖండ మిది సంతోషంబు నీ చేరికిన్.

[చుట్టుపట్టుఁ జూచి సహర్షంబుగ,] అహాహా! ఇప్పుడు.

రత్నావళి.

పొందఁగఁ దూరుపుబంధకిబంధువు - పొదలినఘనతిమిరప్రకరం
బందఁగఁ బడమరనై వ్రరిణివైరిను - ధాంశునికరనికరంబు పొరిం
బొందు గనీలార్ఘస్ఫటికమువలెఁ - బొనరుచు దిఙ్మధ్య మిటం గా
శిందిగంగామిళదమలాంభో - లీలాన్యోన్యాంచితమైత్రిన్.

అందుచేతం ద్వరితముగానే దేవతార్చనముకొఱకుఁ గోసినపూవులతోఁ బూజనీయుం
డైన విశ్వామిత్రుని నుపాసింతము. [అని రామలక్ష్మణు లిరువురు నిష్క్రమించిరి.

ఇది ద్వితీయాంకము.

ఆంధ్ర ప్రసన్నరాఘవ నాటకము

తృతీయాంకము

[అంతట వామనకుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

వామనకుఁడు—[తన్నుఁ జూచుకొని,] ఆహా! నా మేని పెంపు. కాని! సొగసుగా నిర్మింపఁబడిన కేలు దలలతోడఁ బొల్చు నాకు వాకిలితలుపు సిగరములు దాఁకకున్నె? అందువలనం గుజ్జుగా నయి పోదును. [అని యట్లొనర్చుచున్నాఁడు.]

కుబ్జకుఁడు—[ప్రవేశించి, వికాసించి,] ఓయి వామనకా! ఇపుడు నీవు, అన్ని గోనములచేత నిండుకొన్నావు. ఎందువల్ల ననఁగా, మొదట వామనకుఁడవు. ఇపుడు మఱి గుజ్జుతనముం బొందినవాఁడవు.

వా—[సక్రోధంబుగ] ఓరి మోఁజకా! నీ గుజ్జుతనము నొరునియెడ నెట్టు పెట్టుచున్నావు? నీవే గుజ్జువురా. తలుపు దారబంధములు దాఁకు నను జంకుచే నాచే నాయందు గుజ్జుతనము గలిగించుకోఁబడినది.

కు—ఓరీ బుద్ధిలేనివాఁడా! జేనెడంత నీ మేనిచేఁ దలుపు దారబంధము లెట్లు తాఁకును? మఱి నేను గుజ్జని నీకు నెవఁడు సెప్పెను.

వా—ఓయీ! నీ వెన్నుసందలి యీపొలముద్దయే.

కు—ఓరి బుద్ధిమాలినవాఁడా! ఇద్ది యెట్లుం గొలముద్దరా! మఱి సొబగు సిరికిఁ దలగడ యింపురా!

వా—ఓరీ! మెల్లమెల్లఁగాఁ జెప్పు. మనవంటి యంతిపురి కొలువుడుగాండ్రకు సొబగన్న మాట విన్న నొడయుఁడు కనలఁగలఁడు.

కు—వెఱవ నేల? ఱేఁ డిపుడు సమాధియింట నున్నాఁడు.

వా—లేఁడు లేఁడు. ఇపు డెవఁడో యొక పెన్నిరాభారిరాక వార్చుచు మోసల నున్నాఁడు.

కు—ఇపు డెవఁడు వెను నిరాభారి? వేగుగా నుండును.

వా—సరే.

కు—అందువలన మనము చెడిలిమి. మొదటనే మనము యాజ్ఞవల్క్యుఁ డను పేరుగల

యెవఁడో యొక పెనునిరాబారిచేఁ గఱపఁబడినవాఁ డగుచుఁ గన్నుల మూయుట చేతను దెఱచుటచేతను రేలుంబవల్లు గడుపుచున్నాఁడు. ఇప్పు డీతనిచేతఁ గికురింపఁ బడినవాఁ డప్పుడు నంటిపురముసే విడువఁగలఁడు. పిదప దినముల తపసి నూలుగుడ్డ లచేఁబోలె నితఁడు మనచే నేమి సేయఁగలఁడు?

వా—వే యుండును. వీఁడు మన రాచతపసికి విఘ్న గఱప వచ్చువాఁడు గాఁడు. మఱి ముక్కంటివింటిఁగంటకు.

కు—[విహసించి] వేలిమిపొవచే నల్లనైన కన్నులు గలవారికి ముక్కంటివింటిఁగంటకు వేడ్క యెటువంటిది? అందువలన వీఁడు రాచపాఱుఁ డని యెన్నుచున్నాను.

వా—ఎట్లు నీయొడలివలెనే నీమదియును వంకర యయ్యె? వీఁడు నిక్కముగ రాచవాఁడె యని యెఱుఁగఁబడుచున్నాఁడు.

కు—కావునఁ దడవుగఁ దపసితనమున విసికినవాఁడై వీఁడు సూటియైన మదిగల మన రాచతపసియొక్క దొరతనమును గైకొనుటకు వచ్చుచున్నాఁ డని వీని నే నెంచుచున్నాను. అణఁగుత దోసము. ఛి. ఇటువంటిది పలుకకు. ఛి. ఇతఁడు తడవుగ నలరింపఁబడిన బమ్మయొక్క పలుకుచేత రాచతనముఁ బాపికొని పాఱుతనముఁ బడసినవాఁడు.

కు—ఎట్లు నీమేనివలె నీమదియుఁ బొట్టిదయ్యె? ఎవఁడో యొకనియొక్క మాటచేత బాఁపఁడు గానివాఁడు బాఁపఁ డౌనేని, నామాటచే నీవును బాఁపఁడ వవుము.

వా—ఓరి పాలసుఁడా! భగవానుఁ డగు నలువకును గొడ్డుమాఁతిగల నీకును వేఱిమి యెట్లులేదు?

కు—నిక్కముగా వీఁడు బాఁపఁడే యైన నీవింటిఁగంటకై యేల పూనెను?

వా—కలదు. ఇతని ప్రక్కల నిక్కపునే యలవఱిచికొన్న విద్దెలఁగల యిద్దఱు రాచ కొమరు లున్నారు. అందువలన వీరికిం గనఁబఱుపఁగలవాఁడ నిచ్చిచ్చుకంటివింటి నని వచ్చుచున్నాఁడు.

కు—అందువలన నెట్లు వీఁ డచ్చమైన తలఁపుఁగలవాఁడు.

వా—సరే.

కు—అందువలన నంతయుం జెప్పుము. వీనియందుం దబ్బఱదోసము మోపుటచే నాకు దోసఁగు గలిగినదా లేదా?

వా—పెద్ద దోసము గలిగినది.

కు—దమ్మముతత్తువ మెఱుఁగవురా. తగులము గలవారియొడఁ బరియాచకపుఁ బలుకులు దోసమునకుఁ గతములు గావుగా.

వా—[విహసించి,] ఎట్టివాఁడు సీతకుఁ జుట్టఱికము గలవాఁడు?

క—వీనికి నిరువురు కొమరులు. మనకును నిరువురు కొమిరెలు. కాఁబట్టి చుట్టఱికము గలుగఁగల దని తలఁచుచున్నాను.

వా—ఎట్లు మన కిట్టి భుస్నము? [నేపథ్యమందు,]

మ. శరసంతాడితతాటకుండు విలసత్సద్రత్నతాటంకుఁడున్
శరదంభోజదళాయతాక్షుఁడును సైజానొందు శ్రీరామతో
వరలీలాత్తశిఖండమండితుఁడునై భాసిల్లుసౌమిత్రితోఁ
బరమామోదుఁడు వచ్చునిచ్చటికి విశ్వామిత్రుఁ డీతం డహో.

[సహర్ష విస్మయంబుగ] ఎల్లజగములకు వెఱపుఁ గొలుపునది యెదియో యది తాటక యను రక్కసి యని వినఁబడుచున్నదిగద? అద్ది యీతనిచేత బిద్దింపఁబడియెను. కావున నితనికి ముక్కంటివింటి నెక్కిడుట యెన్నఁదగియున్నది. అందువలన రమ్మీ. వీనులవిం దగు వేలుపుబువ్వను దేవేరులకు విన్నవింతము.

[అని నిష్క్రమించిరి.]

ఇది ప్రవేశకము.

[అంతట రామలక్ష్మణులచే ననుగమింపఁబడినవాఁ డగుచు విశ్వామిత్రుఁడు,] వత్స రామభద్ర! ౘ.

భాస్కరవిలసిత వృత్తము.

జక్కవపులుఁగుల కూటట గల్గన్ జానుగ నొగి సవి కవగ సుఖింపన్
జుక్కలగములను నొక్కట మెక్కన్ జుక్కలదొరఁ బరిహాసనము సేయన్
దిక్కరిగమనలు గుంపమువూఁతన్ దేజరిలఁగఁ గలువలు బెగడొందన్
బక్కన నగఁగను బాగుగఁ దమ్ముల్ భాస్కరుఁ డిదె యుదయించెను గనుమా.

రా—[కేల్మోడ్చి]

మాలిని. వనజవనచయంబుం బాగుగా నేలువానిన్
వ్వనదుపగతశోకవ్రాతముం ద్రోచువానిన్
ఘనతిమిర మఱిన్ లోకత్రయిం గాచువానిన్
దినకరుని నుతింతుం దేవు వేఁగాల్లవానిన్.

వి—[స్వగతంబుగ=తనలో] నాచేఁ గొనితేఁబడిన యీబిడ్డని రామభద్రునిం జనకరాజు తన తనూజచే సమ్మానింపఁగలఁడా?

ల—ఆర్యా! చూడుము. ౘ.

శా. ఎండాఁకం ద్యుమణిం బ్రభాతసమయం బింపొందఁ బై కెత్తి వే
న్నింద్రంబందుననుండి నింగియనుబాజాఱందు నుంచుం జగం

బంధూకం బొనసాను మాల్యమనిడ యంచద్భాస్కరం బెంచిరో
యింధుక్ ఫుల్లసరోజహస్తముల త్రిశంకుల్ నిజస్కందజున్.

వి—[సహర్షంబుగం దనలో] సిద్ధమైన లక్ష్మణుని చేతనే యుత్తరము దత్తమయ్యె! ముగ్ధవచనములు చేత లోకోత్తరములు గదా?

రా—భగవంతుండా! బహుయజ్ఞకారణారంభసంరంభసమయోత్సవరంగితయయ్యె నీరాజధాని తపోవనధాత్రివలెం బ్రకాశమానమై కన్నులు భావింపఁబడుచున్నది?

వి—దీనిని జనకుండు పాలించుచున్నాఁడు. అతనికి భగవంతుఁడు యాజ్ఞవల్క్యుఁడు సరహస్యోపనిషదుపదేష్ట.

రా—ఎవఁడు యోగీశ్వరుఁ డని కొనియాడఁబడుచున్నాఁడు?

వి—వత్సా! అతఁడే యితఁడు.

క. పొంది దినేశప్రసాదముఁ, బొందుగ యోగీశ్వరుఁ డనుభూతిప్రథకున్
మందిర మయ్యెను దన, యుల్లంబిర కరతలామలకమువలె నెంచఁదగుఁ గదా.

[నేపథ్యమందు,]

చ. చెలువుగఁ గుంకుమాంబువులచేఁ దడుపంబడుఁగాత భృంగసం
కలితసుమాళిచే నెనయుఁగాతఁ గడుం బొలు పంతకంతకున్
సలలిత మౌక్తముత్తెములచప్పరము క్రొవ్విరియంగ నల్వురం
బురవనితాళిచే నిపుడు ప్రోలిపె మించెడు లాజవృష్టిఁ బోరిన్.

వి—తగునిది, నారాకవలన సానందుఁడైన శతానందునియొక్క వాక్పరిస్పందము.
[విలోకించి] ఆహా! వీనియొక్క సంభ్రమాతిశయము, నగరాలంకారము కావింపఁబడినను, రెండియు నాజ్ఞాపించుచున్నాఁడు.

శతానందుఁడు—[ప్రవేశించి] భగవంతుఁడా! అభివాదనము సేయుచున్నాఁడను.

వి—వత్సా! అపరిమిత తపఃప్రభావుఁడవు వత్సము.

శ—ఓ భగవంతుఁడా! ఈ జనకరాజును భగవదాగమనమును ప్రతిపాలించుచున్నాఁడు.

వి—ఇదిగో వచ్చుచున్నాను. [అని పరిక్రమించుచున్నాఁడు.]

వి—[విలోకించి] ఈతఁడు రాజర్షి జనకుఁడు.

క. ఆంగన నా జేదెనిమిది, యంగంబుల నెపనియమసంగీర్ణకమై
రంగుగఁ ద్రయిరాజ్యశ్రీ, యుం గనుకొని యోగవిద్యయును రాణిల్లున్.

[అంతట జనకుఁడు పీఠమునుండి లేచి ప్రవేశించుచున్నాఁడు.]

జనకుఁడు—[విలోకించి] ఆహా!

తే. ఎవఁడు తప మనునగ్నిలోఁ జెనకి మెఱుఁగఁ, దాను పసమీఱు బంగారుగానె యొనరిచె
కనియె నొకని వర్ణోత్కర్షమును ఘనముగ, నతఁ డితఁడు గాధినందనుం డధికశక్తి.

[ముందఱ వచ్చి,] భగవంతుఁడా! ఇది సకలసంపల్లతాప్రరోహానువర్తనాలవాలము ప్రణామము.

వి—శునాసీర సీరధ్వజా! అప్రతిహతమనోరథుఁడవు కమ్ము. [అందఱు యథోచితముగాఁ గూర్చున్నారు.]

జ—భగవంతుఁడా! శునాసీరపదముచేత యథార్థముగాఁ గీర్తింపఁబడితిని.

వి—ఎటువలె? హరిచందనపవనకరుని శునాసీరునిఁ గూడఁ గ్రిందుగాఁజేసి వర్తిల్లుచున్నాఁడవు.

జ—క. ఎటువంటిది యగు నాకుం, బటుసుఖహేతువు త్వదీయపదయుగనమనం
బటువంటిది గా దనిమిష,తటమున నందనవనజము కుశికతనూజా.

వి—ఆహా! నీయొక్క హర్షోత్కర్షము! అందుచేత సహజసంతోషసముద్రమగ్నుఁడ వయ్యు నస్మత్సమాగమసంభవమువలనఁ గలిగిన సుఖశీకరములను బహూకరించుచున్నావు.

జ—భగవంతుఁడా! రాజ్యరాహుగ్రస్తచేతశ్చంద్రము లగు మాకు సహజానందచంద్రికోద్భవ మెక్కడిది?

వి—ఇట్లు కాదు.

శా. తాఁకున్ జ్యానినదంబు దిగ్దశకమున్ దూరంబు కంఠంబునన్
లోకంబాదు వెలుంగఁ దేజము గడున్ లోజ్యోతియాత్మీయమే
మీకు న్స్వాంతము సింహపీఠిస్పృహలన్ మీశాంతిఁ బద్మాసనం
బోకళ్యాణులు రాజు లీను నిమిషంబొప్పున్నతే యాఁడురా.

శ—ఇట్టే యిది.

తే. సక్తిలేకయు సద్రాజ్యసరసునందుఁ, జారువారాంగనోద్ధూతచామరోర్మి
వెలిగొడుగుఁ దమ్మిరాజహంసులు రహింతురు, యోగిరాజపక్షంబున నున్నవారు.

ల—[అపవారించి] ఆర్యా! ఈరాజులు బ్రహ్మవిద్యావినోదు లని నాకుం గౌతుకము.

రా—ఏమిందుఁ గౌతుకము?

ఉత్సాహం. గొడుగునీడ జేని జాటు గొలుపఁ జాల పంట చె
న్నందును మత్తగజమదవృష్టి నాంబడెడికళంకమున్
గడిమినార్పనోపకుండు గాలిచామరములద
క్కడిదియోదొ జ్యోతి దానిఁ గాంతురాత్మ నీనృపుల్.

వి—శతానందుఁడా! రాజహంసు లని సత్యముఁ జెప్పితివి. ఈ రాజహంసులు కువలయో త్తంసులేకదా.

జ—ఇది మా పూర్వులయం దొప్పుచున్నది. కొన్ని యూళ్ళ కేలికయైన సీరధ్వజునియం దొప్పదు.

వి—ఆ! ఏమి చెప్పఁబడీయె?

తే. అవనిపాలుర వెలయించు నవనిఁ బలువు, రవనిపతి సుతుఁ నీకె యన్యుని కెటు
లవురవనిదసహాయుఁ డనుఁగసఁగునుఁ, జేసెఁ గాతాపునసు నీవె చెలఁగె దధిప.

జ—భగవంతుఁడా! అభినవభువననిర్మాణనిపుణుఁడ వగు నీకు సత్యసమ్భాషణ భంగ నిర్మాణ నిపుణత యిది యెంతటిది? నీ వతఁడవుగదా! ఎవనికి,

మ. తనచూడ్కిం బొనరించి కోపగుణరక్తచ్ఛాయముం బెన్నలా
కను నాకంబనుభిత్తిపాయ మును వేడ్కం దేవతాచిత్రమో
యనఁగా నాయె సుధాకరారుణుల గేయంబైనబింబంబుల
ఘుకోగిం గాంచ సుధాసులాక్షుల ద్రవంబుల్లల్లు వెల్లిప్పలే.

శ—ఇట్లే యిది. అతఁడుగదా యీ భగవంతుఁడు.

చ. ఎవనిది నూతనత్రిదివసృష్టిసముద్యమసంభ్రమం బహో
యపనిఁ బడం ద్రిశంకువును నాకమునందుననుండి త్రోయ నా
కవిభుఁడు సాఁపఁ బాదమును గాంచె వికాసముఁ జాల దేవతా
ప్రవరులు గేలుమోడ్పు లిడ భక్తిఁ గనెన్ ఘనశక్తి మెంతయున్.

ల—[అపవారించి] ఇట్టి దితనిది సంతాపితత్రిభువనంబు తపోఽభిధానంబు తేజంబు.

రా—అబ్బాయీ! నీకు దెలియదు.

చ. కనలిన వేల్పుఱేనిపవఘాతముచేత నగోగతుం ద్రిశం
కునిఁ గని దృష్టి యీతనిది కోపవిపాటలకాంతి నెంతయుం
గని ముకుళీకృతోరుకరకంజవిరాజిత వాచు సంజచా
యున్న నమరాళ్యుపాసితగఁబో ల్చె మహాత్ముల క్రోధ మల్పమే.

వి—[స్వగతముగ] ఇంతతోఁ జాలు. ప్రస్తుతవిషయము విచారింతము. [ప్రకాశముగ] రాజర్షీ! వసుధాసంభవంబగు కన్యారత్నంబు నిన్ను నలంకరించుచున్నదా?

జ—తమ యనుగ్రహమువలన జామాతృరత్నమును నలంకరించును.

వి—యుక్తము.

జ—[విలోకించి] భగవంతుఁడా!

క. సకలజనలోచనోత్సవ, నికరమునకు నిరవుగ నిట నెగడుచెతం డీ

సుకుమారుఁడు హరితమణి, ప్రకరము కల్పద్రుమ మన భ్రాంతిఁ గొలిపెడున్.

శ—ఇతఁ డెవఁడు ? ఇతని కే యాతఁ డౌఁగదా !

ఆ. నల్లగలువరేకువాడెంపు మేల్మిగి, చెంతఁ బసిఁడివన్నెఁ జెన్నుమీఱు
ఖంజరీటనయనకర్ణాగ్రమున నున్న, చంపకస్తబకము చందమునను.

వి—పేర వీరిరువురు రామలక్ష్మణులు.

జ—ఆహా ? కర్ణామృతము ! [మఱియు సకౌతుకంబుగ] భగవంతుఁడా ! ఏ మిది ?

మ. భవగాఢాలిగభావలభ్యము పరబ్రహ్మంబునందు న్మహో
త్సవ మెట్టుంచెద నట్టి నీలజలజశ్యామాభిరామాకృతిన్
దవునీరామునియందుఁ బొందెద మహానందంబు నాకుం దృగు
త్సవమున్ డోచుఁ గడుంగడుం గనఁబడుం దద్బ్రహ్మమే యాతఁడో.

వి—[స్వగతముగ] ఇది యుచితము. సకలలోకలోచనానందకరుఁడు సుధాకరుఁడు కపర్దికపర్దకలిత కలానిధియొక్క పరతత్త్వ మగుఁగదా ? [ప్రకాశముగ] రాజర్షి సౌందర్యాతిశయముయొక్క మహిమ.

శ—ఆ. మిగులరూపరులు సమిద్ధసహజసౌహృ,ద్యులవు వీరియందె దో మదీయం
లసెడితలఁపుఁ గొందు నలకౌస్తుభామృత, కరులయందువలెను గర మరిదిగ.

జ—[నిర్వర్ణించి]

ఆ. ప్రకృతిసుందరులు స్వభావమిత్రులునైన, యీయిరువురియోగమో యనఁగన
దేవజీవసన్నిధివలెఁ దోఁచును నాకు, నింతకన్న వింత యేది గలదు.

వి—ఓయి యోగీశ్వరశిష్యుఁడా ! ఇటువంటి యభినవోదంత సుధావేశంతములయందు నీ మనస్సు మజ్జన మొనర్చుచున్నది. మఱి యీ యిరువురి స్వజనభావమునందు మేము సాక్షులము.

జ—ఈ యిరువురు సోదరులా ?

వి—అట్లే.

శ—వంశస్థవృత్తము. స్వవర్ణకాంతిన్ జితచంపకోత్పలుల్
సువర్ణనీలోత్పలసుందరచ్ఛవుల్
తపంగనే త్రోత్సవదానదక్షిణుల్
ప్రవీణు లీలక్ష్మణలక్ష్మణాగ్రజుల్.

జ—ఎవఁడు మఱి యీయిరువురిచేతను బుత్రవంతులలోఁ గిరీటముగాఁ దలఁపఁబడు వాఁడు ?

వి—మ. ఇవి శీతాంశుమరీచు లాసురనదీహేరాళసద్వీచు లా
యివియుం గేదఁగిపూచు లామొదటిని వ్విందవ్వశ్మసద్రోచులా
యివి యేమంచుఁ గుతూహలాధికతచే బృందారకస్త్రీలచేఁ
దపఁ జూడంబడు చేనికీర్తులు దిశాస్థానంబులం దాడెడున్.

రా—[జనాంతికముగ] వత్సా! యుక్తము. ఇతఁడు సకలగుణవిశదుని తండ్రినిఁగాః
లయు కొనియాడుచున్నాఁడు.

ల—ఔను. మఱి తమకుఁగఁ బొగడుదురుగాక!

వి—ఇంతేకాదు.

శా. వ్యాళోద్యద్భుజదండఖండితధనుర్వ్యాహార మేవానికిన్
లీలామాత్రముగా నలంగ నసురీలీలావతీభ్రూలతల్
పౌలోమీకరజక్షతాంకితమునా వాస్తోష్పతిక్షేత్ర మా
కాలంబందు నసృగ్విపాటలరుచిం గాంచు న్విరిం గ్రచ్ఛలన్.

ఇంతియకాదు.

క. ఇనకులకిరీటకోటీ, కనదరుణోపలముకుళముగఁ దగు నతనికిన్
జనపతికి దశరథుని కీ, సనయులు తనయులు సుధాంశుసమసమవదనుల్.

జ—చ. వడిగల వేనిబాహువులు వైరిసతీకతికజ్జలంబునం
దోడరినకాళిమం బనఁగఁ దోఁచునుదాల్చి ధనుఃకిణచ్ఛవిన్
గడిమిని నేని జ్యానినదకాండముచేత నిపీతమయ్యె నా
నడఁగెను మూడుచేడియలయంచితకాంచనకాంచికాధ్వనుల్.

మఱియును,

మ. తెలఁగంగా నెవఁడింద్రశత్రువిజయశ్రీతోడనే యాడ్పినా
ర్వ్యలతన్ భూవలయంబుతోడనె ధనుర్బింబంబు దోర్దండలిన్
నలిఁ దాల్చె న్మది వేల్పుఱేఁ డవిచంటం గన్నగోర్వంక నే
లలితంబున్నవముగ్ శరాసనముఁ గేలంగాదు పోలుంగదా.

[సహర్షంబుగ] మఱియు,

ఆ. ప్రథితమిత్రవంశరత్నంబనం బొరిం, బొరిఁ బరంగునల్లభూపతికిని
దశరథునకుఁ దగినతనయం లీయిరువురు, రూపవిజితకుసుమచాపు లరయ.

వి—ఇఁక నేమి?

జ—ఆహా! దశరథునిరెండుకనులును పుత్రాలోకనశీతలములు.

శ—దిక్కులును.

వి—దిక్కులని వక్కాణింపం దగు.

జ—అ దేమి ? వే ఱిరువురు కొమరులను దశరథునియొడి నిండించుచున్నారా ?

వి—ఔను. రామలక్ష్మణుల ప్రతిబింబములవలె వారిరువురు భరతశత్రుఘ్నులు గదా !

శ—తగుదురు వీరు ఋశ్యశృంగునివదుభాగధేయములవిలాసములు.

జ—దశరథభాగధేయములయొక్కయు.

వి—ఇది యిట్లే. భాగ్యవంతులలో దశరథరాజగ్రియుండుగదా ?

వి—ఆవిషయమందు మే మెవ్వరము వాక్రువ్వఁగలవారము ? మామహిమవిషయమున మీరే సాక్షులు.

జ—దశరథునియొక్క మహిమ ననుసరించుటకు వారిరాశికిఁ గాసారమువలె నే నెవఁడను?

వి—[విహసించి] రాజర్షీ ! వినయమధురులకు, అధరీకృతాత్మమహిమలు సత్యవిధురములు వాక్కులు శోభిల్లుచునే యున్నవి.

శ—ఇది యిట్లే.

వి—ఆ. కనియె దశరథుండు క్ష్మాపతి యాతండు, రామచంద్రు దృగభిరాముఁ రాముఁ
గంటి వీవు సీతఁ గలఁపతీవియవంటి, నాటి లోకలోచనాతిరమ్య.

ల—[అపవారించి] అన్నా ! ఇందూత్పలిసీదృష్టాంతముచేత భగవంతుఁ డగు విశ్వామిత్రునిచే నేమో సంభావింపఁబడియె.

రా—[సప్రణయకోపంబుగ] అలీకజల్పితము చేఁ జాలు.

జ—[స్వగతంబుగ] ఈ వాక్ప్రణాళికచే నిమి దిలీప కుల మంగళ మేమో యభిసంధించుచున్నాఁడు. ఎట్లు? [నిశ్వసించి] సరే. సరభసవచనుండు శంకరశరాసనమును స్మరింపకున్నాఁడు. కానీ. [ప్రకాశంబుగా] భగవంతుఁడా ! నీయొక్క యీ ప్రక్రమ నీయవాగ్విలాసముచేత రెండవ ఖండపరశుకోదండమో యన నొప్పుచున్న కుతూహలము గలవాఁడ నగుచున్నాఁడను.

వి—[స్వ.] ఏల యీతఁడు చంద్రశేఖరచాపారోపణ ముద్భావించుచున్నాఁడు ? అవుఁగాక. [ప్ర.] రాజర్షీ ! చక్కఁగా స్మరింపింపఁబడితిని. నామనస్సు భీమకార్ముకాలోకనమున మిక్కిలి వేడ్కఁ గలిగియున్నది. కానఁ దదానయమునకై నియోగుల నియోగింపుము. అటు గాకున్న నస్త్రులచే నేమి ? రామచంద్రుఁడే నిరూపింపఁబడుఁగాక.

జ—భగవానుఁడా ! ఎఱుఁగ వేమి ?

మ. ఇదవే యెద్ది సురాద్రిగం బరఁగె విల్లెత్తంగ దుస్సాధ మెం
దొడవై శ్వారిగఁ బన్నగేంద్రుఁ డిషువై యొప్పొంచె గోవిందుఁడుగ్

ష్ఠుఁడుచే వంపుగ వంపఁబడ్డదియు నై యిష్వాసతత్త్వన్నతిన్
గదిసెం గ్రాలెఁ బురాంగనాశ్రువులవానన్ శాక్రమైశంబునై.

వి—ఎఱుఁగుదునుగదా !

మ. పరిచర్యాగతసర్వఖేచరకరప్రాంచచ్చలచ్చామరో
త్కరజాతానిలపానపీనగుణభూతవ్యాళపాకర్షిచేఁ
బరమాకర్షణజృంభమాణతుహినవ్రాతాప్తిచే దేన నీ
శ్వరుచేత న్నిడువంబడెన్ శ్రమమదే శైలేశసారం బిదో.

జ—ఇట్టుండ నెట్లు ముగ్ధుఁడువోలె దుగ్ధముఖుని రామభద్రుని భీమబాణాసనానయనమునకు న్నిరూపించుచున్నావు ?

వి—కేవల మానయనమునకే కాదు; ఆనమనమునకును. [రాము నుద్దేశించి] వత్సా! సిద్ధపడుము. ఇదియును,

క. మారీచమారిచతురము, క్రూరసుబాహునికి దుష్టఘోట్టాణంబున్
ఘోరము తాటకకుం గో, ట్టారా విలు లక్ష్మణుకరమం దునుపుము మున్.

జ—భగవానుఁడా ! ఇ దేమి, అచుంబిత మనువర్ణించుచున్నావు ?

వి—ఎట్టిది మీ కవిదితము ? ఎందువలన ననఁగా, సీతని చేత.

క. పొంది ధనుర్నిగమము లోగి, మ్రందించి నిశాచరుల శరంబులచేతన్
బొందుగ మఖరక్షయె న్యాకుం దగఁ గావించినాఁడు గురుదక్షిణగాన్.

జ—[సహర్షంబుగ] ఎట్లు వీఁడు వీరావతారుండు కుమారుండు ? [విమర్శించి, మఱి నిట్టూర్పు వుచ్చి], భగవానుఁడా !

క. మారీచాదినిశాచర, వారశిరోమణిమరీచిభాసితపదుఁడున్
మారారిగిరివిచాలన, సారబలుఁడు వీరుఁ డిట నశక్తుం డయ్యెన్.

వి—ఆ ! ఇంతతో నేమి? ఓయీ! అందువల్లనే రామచంద్రుని న్నిరూపించుచున్నాను.

జ—[కనలో,]

మ. సుతపశ్శ్రీయవుని స్తమిస్రభువనస్తుత్యంబు ప్రఖ్యాతమే
కృతికాకౌశికుఁ డీమునీశ్వరుఁడు దా నెట్టా ముఖోత్కంఠుఁ డ
ప్రతిమం బీశధను స్సనం గహనమా రాముండు బాలుం డెటో
మతి నా డీయెడ నూఁగులాడెడును బల్మా బోలి డోలాగలిన్.

[వసుధ నభిలక్షించి,] ఓ దేవీ !

ఉ. సుందరి పుష్పబాణసలిచొప్పున నొప్పు జనాళిలోచనా
నందిని నీదునందిని ఘనంబుగ నాఁ గద పుష్పబాణరా

ట్నుందరుఁ డీకుమారుఁడు గడున్సుకుమారుఁడు వీనిచేతిసిక్తా
బొందుగఁ బొంచెనీధనువు పుష్పమయంబుగ నున్నఁ జెన్నుగన్.

శ—[ప్రణయకోపముతో] రాజా! ఇది యే మని, కర్తవ్యతామూఢుఁడవోలె మాటి మాటికి నాలోచించుచున్నాఁడవు? మునివచనము ననువర్తింపుమయ్యా!

జ—ఇదె యనువర్తించితిని. వత్స! రామభద్ర! గుర్వాజ్ఞ యనుష్ఠింపఁబడుఁగాక.

రా—[పరికరమును బంధించుకొనుచున్నాఁడు.]

ప్రతీహారి [ప్రవేశించి] ఏలి[illegible]ము విన్నవింపఁబడుచున్నాఁడు. హాహాకారము మొనగడలఁ బలువుఁ జూడ వేఁడి యుం... యొక పోఱుఁ డున్నాఁడు, అందువలనం బ్రవేశపెట్టఁ బడవలసినవాఁడా?

జ—ప్రవేశపెట్టఁబడుఁగాక.

ప్రతీ—[బయలువెడలి బాడబునితోడఁ బ్రవేశించుచున్నాఁడు.]

జ—బ్రాహ్మణుఁడా! ప్రణామ మొనర్చుచున్నాను.

బ్రా—రాజర్షీ! సుమతివి గమ్ము.

జ—[స్వ] ఈ యాశీర్వచనవిధ మన్యాదృశముగా నున్న దేమి? కానీ. [ప్ర] మహర్షీ! ఇందుఁ గూర్చుండవచ్చును.

బ్రా—ఆసన మేల? నేను సందేశహారుఁడను గదా. కాన వినుము.

శా. క్షత్రస్త్రీకులకజ్జలాశ్రువిషమం బాలంగముల్ గ్రోలి తా
నీత్రైలోక్యముఁ జేసి తెల్లఁగను గీర్తిద్ఘాట్టహాసద్యుతిన్
గోత్రేశ్వాసునిఁ గొల్చు నిష్ఠ నెది నిక్కం బ్స్వామ్యధర్మాప్తి నో
ధాత్రీంద్రా భృగురాముగొడ్డలి యదే తాఁ జెల్వు నీ కిక్రియన్.

జ—[స్వ] ఆహా! గర్వాంకురముయొక్క వక్రత! కానీ, వినుదుము. [ప్ర] ఏ మది?

బ్రా—సీ. ఇమ్ము నీకన్నియ నెవ్వనికేనియుం నరపతిసుతునకుఁ బొరయుం బూయు
వును శివధర్మంబు పొడవార్చ బల్కిన యఘమువలన నష్మద్ప్రియంబు
వలనను విరమింపు వదలవే నీకొండు పంకసంశ్లేశనోపాయసరణి
గల దది మామకవిలసితధారాంబుపూరావగాహం బుదారముగను
(నీ రశైవధర్మంబును వినవ దేమొ, కనిసఁ దెలిసెదుగాక నాపనిని నీవు
పదపడి విచారపడినను ఫలము గలదె, సావధానుఁడవై చూడు జనకరాజ.)

జ—అందువలనం దానికి నేను, నీముఖమునఁ బ్రతిసందేశించుచున్నాను.

మ. భృగురామాయుధ మైన యోపరశువా యీ వోట నామిత్రమి
ప్పగిదిం జెప్పెద నిప్పు డేఁడు హరచాపం బెక్కుడు న్వానికిన్

దగ నాకన్నియ నిత్తు నిత్తఱిన పంతం బారఁగా నంత నో
ప్పగునా యల్లునిముందఱ న్విపులవంగా నా నీరసఘోరాంబువున్.

బ్రా—అవుఁగాక. [అని నిష్క్రాంతుఁ డయ్యెను.]

జ—[జనాంతికముగ] ఆంశపఱప జామదగ్న్యునిచేత నిజకోపాగ్నియొక్క విస్ఫులింగము వేయఁబడినవి.

శ—ఇంతమాత్రాన నేమిభయము? గంభీరభుజసారశ్శైరవ రాముఁడు గదా, రాముఁడు.

వి—ఓయీ! నీ పేరు మఱిమండిశమకటుంబు వేనవే లగనడు చున్నావు?

జ—ఆఁ భవధనుర్నిరస్తబాహుగర్వులు సర్వ, భూమిపతులు నీవు పోలుతురుగద
కొనుచు నాదుపూజఁ గోన్నాళ్లగా నున్న, వార లిచటఁ గుశికభవసుపేంద్ర.

వి—వత్స! రామా! వీరి యెదురనే యీ చంద్రశేఖరుని విల్లెక్కిడుటచేత మము సంతోషింపింపుము.

రా—వల్లె [యని, పరిక్రమించి, నిష్క్రాంతుఁ డయ్యెను.]

జ—ఆంగిరసా! అపరిశీలితసన్నివేశుఁ డగు రామునికి నీచేత సన్నిహితము గలుఁగుఁగాత. తమ్మిపూదండతోడఁ గూడిన కేలుదామర గల సీతయొక్క స్వయంవరాంగణావతరణమునకుఁ గంచుకి పంపఁబడుఁగాక.

శ—ఆట్లే. [యని నిష్క్రాంతుఁ డయ్యె.]

కంచుకి—[ప్రవేశించి] జేనియానతి నెఱవేర్పఁబడినది.

వి—రామచంద్రుని యశోవైజయంతీధ్వజపటమను నూగకోదండ మెట్లు లేచినది? [వెండియు సకౌతుకంబుగ,] వత్స లక్ష్మణ! చూడుచూడు.

క. శిశువవు రామునిచేతన్, శశిధరధను వాటగా నెసఁగ వంపఁబడెన్
దశదిశల నొదుదవ్వగఁ, బ్రసరించెఁ దదీయగుణమురవ మబ్రముగాన్.

ల—ఇది యిట్లే. ఇప్పుడు గదా?

శా. ఆయెం బూర్ణము లేదిశల్ శివధనుర్వ్యాభగ్నజాపలచ్ఛన్నదుర్
జ్ఞేయానేకగుహాగభీరకుహరస్ఫీతప్రతిధ్వానముల్
స్ఫాయజ్జ్యాయితసర్పరాజముఖసంసర్పద్వచోరాశిసం
ధేయారోర్ధ్యరయశశప్రశస్తులుఁ బ్రవర్తిల్లంగ నూర్వీధ్వనుల్.

జ—ఇది యేమి చెప్పుచున్నావు? దిశలు పూర్ణము లని, పీనిచేఁ గదా!

అమృతవాహిని. శ్రీరామాస్ఫాలితేశానో, దారథర్మగుణధ్వనుల్
గూరంగఁ బంతము న్నామ, నోరథం బయ్యెఁ బూర్ణమున్.

ప్రతీహారి—[ప్రవేశించి, కంచుకి నుద్దేశించి,] ఇపుడు చూడు వేడుక, సీతారాములచే వెండియు ముక్కంటివిల్లెక్కుపెట్టుట తుదముట్టింపఁబడుచున్నది.

కం—[సకౌతుకంబుగ, ఎట్లో విలోకించి విమర్శించి విహసించియు,] ఓరీ! తెలిసెను. ఇది విధిగదా!

మాలిని. కరకిసలయలీలం గాంచుముక్కంటివిల్లా
శరధి యఁటుక యాకర్ణంబుఁ గావింప వంపన్
సరభసరసయుక్తిం జాలఁగాఁ గ్రాలుసీతా
తరుణికవలయాంచ ద్ధామదృష్టుల్ని గిడ్చెన్.

స—[ససంభ్రమంబుగ] భగవంతుఁడా! అత్యాహిత మత్యాహితము. ఇది గదా!

మ. హరిసిద్ధం దొలఁగించి సర్వనృపశౌర్యావార్యగర్వంబు ని
ద్దరఁ బోఁడించి దిశేభకర్ణములపొత్తుం ద్రుంచి తామేటిమే
టిరహిఁ న్నొంచి యుగాంతకాలఘనకోటీగర్జ నిర్జించి సం
భరితంబయ్యె వికర్షితేశ్వరధనుర్భంగోద్భవధ్వానమే.

ప్రతీహారి—ఇపుడు కడు నబ్బుర మబ్బురము.

ఉ. కొండగవిం గదుస్నిదురఁ గూరియు మేల్కని గాల్కి సింగముల్
మెండుగ మ్రోయ మార్సెలఁగ మిక్కిలి త్రొక్కని మజ్జగంబుల
న్నిండియు బమ్మగుడ్డశియ నిగ్గెఱ మమ్మొనవాలుదాల్పువి
ద్దండులు గాఁగఁ బుట్టి యిది తోఁచును బిట్టులిపట్టె నెట్టనన్.

శ—రాజర్షి! తలరుదువో? అలరుదువో? ఇది చూచిన ట్లుపవర్ణించెద.

మ. కను మాకర్ణము గాఁగ జ్యాలతను లాఁగన్ ప్రేల్చి గుల్లారయం
గనుఘూర్ణభంగము లేదు రామునికి భగ్నంబయ్యె నీశానువిల్
ఘనశకలధ్వని లే దహంకృతిజహుంకారంబు జీర్యద్ధను
ర్గుణటంకారము తద్విభంగరవ మొక్కం డెల్లెడ న్నిండెడున్.

జ—ఎట్టు లింతపట్టు మేరమీఱి పోవుచు నీవత్సుఁడు నివారింపఁబడకున్నాఁడు?

శ—ఎట్లు వారింతుము?

మ. తనరం గంతుకలాంఛితంబుగను హైహై వారఁ గెందమ్మిగా
ను నకౌసల్య యొసంగుమంగళసరంబుం గల్గునీబిడ్డకే
ట్లోనయం గొంచె మవంకలోనె విదళద్భూతేశచాపోచ్చల
త్సద్వపవారాళి మునింగె నింతగ నహః త్రైలోక్యమైక్యంబు గన్.

కం—చూడుచూడు. వేడుక.

శా. క్రీడాభగ్నగిరీశచాపవలయుఀ క్షిత్యాత్మజాతార్పిత
శ్రీలీలాంబుజమాలికాప్తహృదయుఀ శృంగారవీరాంచితుఀ
వ్రీడావాంచితవక్త్రు రామునిని మున్వీక్షించు రాజాళికిఀ
జూడం గ్రోధవిషాదవిస్మయసుసుప్తుల్పుంచు నూర్పుల్లడన్.

జ—ఈ భగవంతుఁడు, జానకీరామభద్రుల పాణిసంఘటనమునకు నభ్యర్థింపఁబడవలయును.

శ—ఏ మని ?

క. ఇపుడే వేర్పడినది యహా, విపులారథధనువునకునె సువిదితము గాఁగఀ
నృప కూర్పంబడియెఁ గదా, విపులాపుత్త్రికిని రామవిభునికిఁ గరముల్.

కావునఁ గేవల మార్త్విజాలక్షణులకుఁ బాణిగ్రహణార్థ మభ్యర్థనీయుఁడు.

వి—[నవ్వి] ఇదియుం గానీ.

క. జనకునితనయలఁ గైకొను, ననుజులతోఁ గూడ రాముఁ డనువొందంగఀ
మునుసీతాకల్యాణంబును గావించుకొనుఁగాత ముదము వలిర్పన్.

జ—[సహర్షంబుగ] భగవంతుఁ డెట్లు మాండవీశ్రుతకీర్తులతోఁ డఁగూడ భరతశత్రుఘ్నులకును సంబంధ మభిసంధించుచు నిమిత్తలమాంగల్య మభిసూచించుచున్నాఁడు. అందువలన భవదాజ్ఞాప్రహూన మిది తాల్పఁబడుచున్నది. కావునఁ గోరిక నెఱవేర్చుకొనుచున్నాము. [అని యందఱు నిష్క్రమించుచున్నారు.]

ఇది తృతీయాంకము.

ఆంధ్ర ప్రసన్నరాఘవ నాటకము

చతుర్థాంకము.

[తెరలో, పరశురాముని ప్రవేశికి పాడఁబడుచున్నది.]

క. మణిమయమంగళదీపము, జనకనృపునిమండపమున జ్వలియించు లలిన్
   జనుదెంచెం జండానిలమును విఫలాగమముగ నగు మొగి నెట నటకున్.

[మఱియుఁ దెరలో] ఓరీ! క్షత్రియులారా! చూపున కందక తొలఁగి పొండు. ఇం దితఁడు గదా!

సీ. భానుభానుసటావిపాటలంబగువృష్టిపాతంబునం బరశ్వధమిపుడును
   క్షత్రకంఠచ్యుతక్షతజసరిత్స్రక్తధారంబు దారంబుగా రచించు
   చతితీవ్రనిశ్శ్వసనాభీలమారుశోద్ధతి చేత వెండియు క్షితికి క్షతిని
   సూచించుచున్ మార్వి నేచి మ్రోయించుచు శార్ఙ్గి యాతండె నాశార్ఙ్గహస్తుఁ
   డగుచు ముజ్జగముల గెల్చి పొగడు గనిన, యల్ల జగదేకశూరుండు బల్లిదుండు
   రుద్రశిష్యుండు మాఱటరుద్రుఁడనఁగ, జామదగ్న్యుండు వచ్చునిచ్చటికిఁ గనుఁడు.

[అంత, జామదగ్న్యుఁడు ప్రవేశించుచున్నాఁడు. ౨. ససంరంభంబుగ.] ఆహా! సీరధ్వజునియొక్క ధృష్టత్వము. అందువల్ల సీతఁడు ముక్కంటివిల్లెక్కుడు వానికి గన్యాదానము సేయఁ బూనినాఁడు. [సక్రోధంబుగ పరశువు నెత్తికొని],

క. మహిపతితతిగళపాళీ, బహుళగళద్రుధిరఘాతబహుధార మిదే
   యహిభూషణశిష్యునియది, మహాతముపరశువజనకము మహిని నొసర్చున్.

[విమర్శించి, కనికరముతో]

క. కలిగితి వర్జునభుజవని, వెలిఁగితి పుత్తుంగభూమిభృద్వంశములన్
   లలినిమికులకలమపలా, లలవము నీవంటెదె మరలన్ రోషాగ్ని.

[ఆలోచించి,] అటుండనిమ్ము. కోరఁబడిన యల్లుని చేతి బలిమి గరువమువలన సడరు వీనియొక్క యేడ్తెఱ చేతఁ జాలు. వీనిచే సందేశింపఁబడియెఁగదా నా గంత్రగొడ్డలికి.

"మ. భృగురామాయుధమైనయోపరశువా! యీ పోట నామిత్రమి
   పృగిదిం జెప్పెద నిప్డు డేఁడు హరచాపం భెక్కుడు న్యానికిన్

దగ నాకన్నియ నిత్తు నిత్తఱిన పంతం బారఁగా నంత నొ
ప్పగునాయల్లునిముండఱ న్విడువఁగా నా నీదుధారాంబువున్.''

[అని యా పద్యముఁ జదివి,]

అహా! వీనిధార్ష్ట్యము! ఏమిచెప్పెను? ''విడువఁగా నానీదుధారాంబువున్'' అని.

మహాస్రగ్ధర. తనరంగన్ జేనిధారన్ దళితపరిపత ద్బాహుశాఖాసహస్రం
బున మద్యద్రక్తధారల్ పొలిచె జితనవాంభోజమిత్రాంశుజాలుం
డనఁగం దత్కార్తవీర్యం డమరపురసుదృగ్ఘర్ష దాపుష్పితాశో
కనగంబయ్యెన్ స్వశౌరాంగనల కధికశోకప్రదాశోకమయ్యెన్.

మఱియును.

శా. రేవావాహినిఁ గట్టెఁ గట్టువఱిచెన్ రేకెత్తునారావణున్
దేవారాతి నజేద్ధియర్జునభుజానీకం బెట స్మన్గిరా
ద్దేవీదృగ్జలపూర మన్నెపమునం దీపించు నెద్దానిక్రీ
డావారం బది యిద్ది నాపరశు వీడన్విడ్చు ధారాంబువున్.

[విలోకించి] ఎట్టు వీఁడు శతానందశిష్యుఁడు తాండ్యాయనుఁ డిచ్చటనే వచ్చి
యున్నాఁడు?

తాండ్యాయనుఁడు [ప్రవేశించి] భగవంతుఁడా! అభివాదనము సేయుచున్నాఁడను.

జామ—ఆయుష్మంతుఁడ వపుము. నీ యుపాధ్యాయుని యజమానునియొక్క త్ర్యక్ష
చాపారోపణశ్రద్ధ యెట్లుంతవఱకు వదలెను?

తాం—భగవంతుఁడా! ముక్కంటివి ల్లెక్కిడుటతోడనే వదలినది.

జా—ఆ! ముక్కంటివి ల్లెక్కిడుటతోడనే వదలిన దనియా?

తాం—పిమ్మట నేమి?

జా—ఏమి జరిగినది? అంతయుం వెల్లముగం దెలుపుము.

తాం—క. ఎవనికొ భగ్నంబయ్యెన్, శివధనువుస్స్వబాహుదండసిద్ధబలమునన్
శివశిష్యపరశురామా, యవలీలన్ హస్తికిక్షువనఁగా నహహా.

జా—ఎవనికి?

తాం—క. గాధిసుతయజ్ఞఘాతకు, లాదైత్యులు తాటకేయు లై రేనికిహ
స్తాధీనులు,

జా—చాలుఁజాలు. ఎఱుఁగఁబడినాఁడుగదా, దుర్జనాగ్రణి దోషాచరగ్రామణి.

తాం—[తనలో] రావణునిచేత విల్లు విఱిగె ననియా భగవంతునిచే నెట్లెఱుఁగఁబడెనొ?
అంతవఱకు నిట్లె కానీ?

జా——[సక్రోధంబుగ, గొడ్డలి నెత్తుకొని,] ఇటు చూచి,

ఆ. రాజపుత్రకంధరానాళదళనక్రీడాపటిమను నాదిగా జతార
మింకఁ బఙ్క్తిముఖుని మిక్కిలిచిక్కని, కుత్తుకలను దవిలి కోయుఁగాక.

[విమర్శించి] అట్లేని,

ఉ. కొండలకొమ్మలం జిదిమి గొప్పతనంబును గాంచి మించునా
ఖండలువాలు సి గ్గెనయఁగం గదునర్జునబాహుశాఖలన్
జెండి పరేతరాజపురిఁ జేరఁగ వాకిలియైన దిద్ది నా
చండపరశ్వధంబునకు శ్లాఘయె రావణకంఠఖండనన్.

[మఱియు విచారించి,] అట్లయినను మహాపరాధముగల మానవాధమునియెడ నుదాసీన
భావముఁ జెందుట యయుక్తము. అందువల్ల నిప్పుడు,

తే. దక్షిణాంభోధిమధ్యమస్థానమునను, గొంకణము నెన్నడవదానిఁ గొఱలఁ జేసి
లంక కాతంకమును మిగులంగఁ జేయు, నస్మదంబకభూతాగ్ని యడరుఁగాక.

[అని, పరిక్రమించుచున్నాఁడు.]

తాం——ఇప్పుడు క్షత్రియకులమునకు క్షేమము. [నేపథ్యమునకు] నియోగులారా!
వివాహమంగళమున నెసంగు జానకీరామచంద్రులకు స్వస్తివాచనికులగు బ్రాహ్మణులఁ
బిలువుఁడు.

జా——ఓరి బ్రహ్మబంధూ! ఎట్లు దబ్బఱగా, దశకంఠకీర్తనుఁడవైన నీచే నేను మోస
పోతిని? జనకునల్లుఁడు వేఱెవ్వఁడో కాఁబోలు.

తాం——భగవంతుఁడా! నాదుతప్పేది? నేను సగము చెప్పఁగానేకదా, మీరు భ్రాంతు
లగనైతిరి?

జా——అది యంతయుం దెలుపుము.

తాం——క. గాధిసుత యజ్ఞఘాతకు,లాదైత్యులు తాటకేయులై రేనికి నా
స్వాధీనులు లేఁజోలవ,బాధితులై పరిభవంబుఁ బడసి రరివిగాన్.

జా——ఓయీ! తాటకేయదమనుఁడు వీఁ డెవఁడు?

తాం——క. మునుఋశ్యశృంగచరువున, జనియించినదశరథసుతసముదయమున నీ
యన పెద్దవాఁడు రామాఖ్యసుతుఁడు గాధేయశిష్యుఁ డసదృగ్బలుఁడౌ.

జా——చ. ఎది విధివోలె వక్రత వహింపఁ ద్రిలోకవసజ్జనాళికిన్
మదమఱఁ జూడఁగూడనిది మానెను బూస్త్రయికాలికాలి యా
యది శివధర్మ మీదశరథాత్మజుచేతను భగ్నమయ్యెనే!

శతా—[భయకౌతుకములతోఁ దనలో] ఇతఁ డేమి చెప్పునో ?

జా— ని దలఁపు శస్త్రధారను మఱసింగెను రాఘవవంశ మంచహో.

శతా—ఈ భగవంతుఁడు సంరంభించినాఁడు. కావున నీవృత్తాంతమును గురువునకు విన్నవింతును. [అని నిష్క్రమించెను.]

జా—[విలోకించి] అభినవవివాహమంగళ వేషమ్మువలనం దమ్మునితోడఁ గూడుకొని యున్న రఘురాముఁడు వీఁడే యని యూహించుచున్నాను.

[అంతట, రామలక్ష్మణులు ప్రవేశించుచున్నారు.]

లక్ష్మణుఁడు—[చూచి, తనలో,]

మ. విలునారిన్మయియిద్ది తూణీరి సదాప్తిం దాల్చుఁ దీక్ష్ణాగ్రముల్
విలసిల్లు న్ములుకుల్ గళగ్గరమునన్ విద్యోతధారంబునూ
జ్జ్వలమౌ గొడ్డలియుం గమండలువు నిచ్చ న్వీరశాంతంబు లె
ట్లెలమిం గూడెను జూడ నిట్టులొకఁ డున్నే యబ్ర మెందేనియున్.

ల—అన్నా! ఇదియేమి? సుందరము, బ్రహ్మక్షత్రవర్ణమయమైనది (రూపము) చిత్రము వలెఁ జూడఁబడుచున్నది ?

రా—తమ్ముఁడా ! భగవంతుఁడైన భార్గవునిని నీ వెట్టెఱుఁగకున్నావు ? ఇతఁడు గదా!

కవిరాజవిరాజితవృత్తము.

ఎవనికి భేద్యము క్రౌంచమహీధర - మెవ్వని కీయిలదేయము ము
న్నెవనికి నూతనభూస్థలిఁ గైకొన - నెంతయు నబ్ధి విధేయుఁడు దా
నెవనికి జేసుఁడు తారకజేతయు - నే నిదియా పెనుగొడ్డలికిన్
సువిదిత హైహయబాహువనం బసిఁ - జూడఁగ ఛేద్యమునయ్యె నహో.

ల—ఐన సీతఁ దచ్చోరువందం దగిన సచ్చరిత్రుఁడు.

రా—విస్మయనీయశీలురకు శిఖామణి యని చెప్పనొప్పు. ఇతఁడుగదా !

ఉ. బంగరుకొండ మొండె గలపంటవలంతిని దీని హైమవ
చ్ఛృంగ మొకండె యుండు పసిచెల్వునఁ గశ్యపమౌని కిచ్చె దా
నాంగముగం గిరీశతనయాధికశక్తియుఁ దూఁటువేయ లే
మిం గని క్రౌంచగుబ్బలిని మించి సురంధ్రముఁ జేసె మల్కిచేన్.

జా—[విలోకించి,] వీఁడర్థముగ్ధుఁడుగదా ? ఎందువలన ననన్ వీనిఁ గామ యని చెప్పుట యందు రాముఁ డని పలుకుచున్నాఁడు. [విమర్శించి] మఱియొకతెఱఁగున నేనే

మూర్ఖుండను. ఎట్లన, క్రిందుపడుపఁబడిన తామసౌందర్యసంపదఁగలవానిని, కామ సమీకరణమువలనఁ గ్రిందుపడుపఁ గోరుచున్నాఁడు. [నిర్వర్ణించి]

ఉ. చక్కఁదనంబు మిక్కిలిగఁ జాటునుగా మునికన్నమిన్నయౌ
చెక్కఁసయైనకైవలిమి యంతర్వస శ్రీస్వభావ నేఁడు క్రిందుగన్
మిక్కిలికంటిమా శిశలి మేలిమి నామమున శాస్త్రి మస్సు
చక్కనిమూర్తి యెట్టులు రసత్రయ వెల్లిముగ్ధ యయ్యెన్.

రా——[సమీపించి] భగవానుఁడా! నానుజాతసైన నా సంపద్యుగ మదిగో, పరమో న్నతిరమణీయపరిణామము.

జా——వత్సా! కలహావిజయివి కమ్ము.

రా——భృగుకులశిరశ్శిఖండుండా! అనుగృహీతుఁడ నైతిని.

జా——[విమర్శించి స్వగతంబుగ,]

శా. వీలాసద్వినయాప్తుఁడుగ్ శిశువునా నీరామునం దీరసం, బు
[స్మరించి, సక్రోధంబుగ]
జాలే శూలిశరాస మించుగడగాహో నీఁడె ఖండించెఁ గా
[విచారించి, సకరుణంబుగ]
బాలారణ్యమునీశ నాశగముగ్ వైభవ్యమున పొందరా, దు
[మఱియుం సదర్పంబుగ]
వీలాశాంతమవుం బరశ్వథము నాదీ రేణుకా వైరియున్.

[ప్రకాశంబుగ]
ఓయి దాశరథీ! నీయెడ నాది యీయయాశీర్వాదసరణి, సదాచారానుసారిణి, వాగ్వృత్తియే చుమీ.

రా——[చిఱునవ్వునవ్వి] భగవంతుఁడా! చిత్తవృత్తి యన నెట్టునంటివి?

క. ముక్కంటివింటి విఱుచుట, మిక్కుటముగ గర్వముఁ గని మెఱసెదఁ గదు నీ
యొక్కభుజంబులు వీనియ, స్రుక్కనఁ బరశువున నేను వృత్తిమొనర్తున్.

రా——నీ నిగ్రహానుగ్రహముఁకు స్వజనుఁడు నీఁడు. కోపకారణ మెఱుఁగఁ గోరు చున్నాఁడ.

జా——అవఁ! గర్వాంధకారము. నీవు చేసినదియు నేను జెప్పినదియు దుర్వినయమున జ్ఞప్తిఁ గనకున్నావుగా! వినరా!

క. ఎవి యిపుడును త్రిపురాసుర, సుదతీవిరహవ్రతంబుఁ జొప్పడఁ జెప్పన్

విదితముగా కన్నది యది, విదితము శివధర్మమయ్యె విదితము నీచేన్.

రా—భగవంతుఁడా! అళీకలోకవార్తచేత నిరపరాధుఁడ నైన నాయం దిట్లేల యెన్నుచున్నావు?

జా—ఐన నీశానశరాసనమునకు యథాస్థితియా?

రా—కాదుకాదు.

జా—ఐన నీ వెట్లు నిరపరాధుఁడవు?

రా—క. తాఁకంబడియెనో నాచేఁ, దాఁకంబడలేదో శివునిధనువు శిసంతక
బ్రేఁకఱవితిగె మహాత్మా. శ్రీకంఠసుశిష్య యేమిసేయుదు నెఱుఁగన్.

జా—చందనదిగ్ధముఖంబగు శిలీముఖంబును నాటె నాయుల్లమును జల్లఁజేయుచున్నావు.
[కుఠార మెత్తికొని]

ఆ. ఓరిరామ కామవైరికార్ముకమర్మ,ఘాతజాతపాతకా కఠోర
ధారమీకుఠారమార సీతాకరగ్రహణ మఱఁగ నీదు గళముఁ ద్రెంచు.

కావున నీవు వీరుఁడ వపుము.

రా—సీ. హారమొ నీకుఠారమొ మహామహా యందుఁ డెదుమాతు గుత్తుకక
నారులకన్నుల న్నెగడు నల్వగఁ గజ్జలమో జలంబో చె
ల్వారఁగ వేసుఖంబో పితృభర్తముఖంబొకో కందుమేదో కా
నీరసయందు విప్రతతి నెప్డుఁ బ్రవీరుల మేము గామయా.

జా—అ! నన్నున్నమస్కారమునకర్హుఁడైన బ్రాహ్మణసామాన్యునిఁగా నెన్నుచున్నావుగా?
[సాక్షేపంబుగ]

చ. ఎఱుఁగుదె జామదగ్నిగుహుఁ డేపునఁజేసి నియుద్ధమూని నా
నెఱకయిబల్మిఁ బోకడఁకనేరక క్రోధముతోడఁ జూచె ను
క్కఱియును గాలకంధరకరాంచితకాంచనగర్భ మస్తకం
బుఱు నని యూస్యవైఖరినొహో కనెదే బలమున్న దీయమున్.

[ససంరంభంబుగ] ఏమిచెప్పితేమిచెప్పితివిరా! "రసయందు విప్రతతి నెప్డుఁ బ్రవీరుల మేము గామయా" యని; ఎట్లు రాచకొలపు గరువమున నేలవేలుపు వంగడమును గఱకపరకపలెఁ దలఁచుచున్నావు? అందువలన నిపుడు మనయొక్క వర్ణములలో నేవి గొప్పదో దానిని గలహతులయే నిర్ణయింపఁ గలదు. కాఁబట్టి కలనికిం గట్టాయితమ్ముగఁ గమ్ము.

రా—శా. నీతోఁబోటనమాట యంటయును జన్నే మాకు విప్రోత్తమా,

ఖ్యాతుల్మీరలు సద్బలాఢ్యులరు మే మాచుందుమద్యున్మతే

ల—సత్యమే యిది.

నీతం జేకగుణంబు మాకు విలుపూన్కిన్ జెంద్దకు న్మీకనన్
ఖ్యాతంబౌ నవమాగుణంబు బలమై యజ్ఞోపవీతం బిలన్.

రా—అబ్బాయీ ! మాననీయుఁడైన మునియెడ దుర్వినయమైదర్థ్యము దగదు.

జా—వీని కేమిదోషము ?

రా—భగవంతుఁడా ! ఇపు డీక్షీరకంఠునియెడఁ గఠినమయిన కోపముఁ గావింపఁదగదు.

జా—ఎట్లు వీఁడు క్షీరకంఠుఁడు ? విషకంఠుఁడుగదా వీఁడు.

ల—విషకంఠశిష్యుఁడా ! అట్లయినన్, మిక్కిలి క్షమింపఁబలయును.

జా—ఆ ! విషకంఠనామసామ్యమువలన భగవంతుఁడయిన శ్రీకంఠునివలె నీవును గురువా నాకు ?

ల—[విహసించి] ఎట్టన్యథాజ్ఞానము నిన్ను వ్యథపెట్టుచున్నది? నావిన్నపము వేఱుగానే చుమీ. అ దెట్లన్నన్

క. చూడాగ్ర మెక్కెనేనియు, బాలప్రాలేయపదుఁడు భవునిమనమునన్
గ్రాలునె కోపం బెపు డే, నేలాగున నేని లీలనెసయుం గాదే.

అందుచేతం దపంతేవాసి యగు నీవును నాయెడ క్షమింపఁదగుదు వసి.

జా—[స్వ.] ఆహా ! ఈరాచకుఱ్ఱనిమాటనేర్పు ! కానీ. [ప్ర.] నాయోర్పును.

రా—[స్వ.] జామదగ్న్యుండును క్షత్రియజాతియందు క్షేమముఁ గనుచున్నాఁ డని నాకుఁ గౌతుకమును.

జా—ప్రకృతికఠోరమైన యీనాకుఠారమైనన్ క్షమింపదు.

తే. తనదుధారను క్షత్రవధం బొనర్చి, నెత్తురెమ్ములు నెఱులెందు నెరయ రెంట
నేయదిత్రివర్ణయుతనుగాఁ బృథివిఁ జేసె, నట్టి యీగొడ్డలిదిశీల మెట్టెఱుఁగవు.

[వెండియు స్సంరంభంబుగ] ఇంతేకాదు, ఎట్లీజామదగ్న్యునిగండ్రగొడ్డలి బాలుఁ డని తలఁచును ?

మ. తొడరన్సంగరమందుచేనిడియ యాదుర్వారధారాహతిన్
గడునీరేణుకయయ్యె క్షత్రశిశురక్తవ్యాప్తిచే ధాత్రి య
క్కడఁ దద్బాలకుల స్వరించు సుమనఃకన్యాళిపిలాంబుజో
జ్జ్వలదామంబులదోఁపరాగమున నాస్వర్గంబు రేణ్వాత్మమున్.

ల—నీకుఠారధారచే ధారణి నీరేణుక యయ్యెనన్నందున నిందాఁక సత్యము.

జా—[తనలో] వీఁడు రేణుకావృత్తాంతముచేత నేతీరున మదిఁ దాఁక నాడుచున్నాఁడు ? [ప్రకాశముగా,] ఓరీ ! నిరపరాధుఁడవైన, నీవిషయమునఁ జాలిమి చాలును. కటువులైన మాట లాడిన నీకంఠము గండ్రగొడ్డటి వ్రేటుచేతఁ దెగఁగొట్టఁబడును.

[తెరలో] జామదగ్న్య ! జామదగ్న్య ! ఏల ప్రేలుచున్నావు ? జండనల్ల నిన్నుం దండింప పిల్లంగుఁగొనుచున్నాఁడను.

జా—[స్వ.] ఆ! ఎట్లు నామెదఁ బొడమిన యత్నమువల్ల పెలఁకడినవాఁడు వీఁడు. ఆలోచింప నేల ? [బిగ్గరగా] ఓయి ! యోగీశ్వరశిష్యుఁడా ! నీకు శరాసన మేల ? పద్మాసన మవలంబింపుము. [మఱియును సోపహాసముగా.]

శా. ఓరుబ్రాహ్మణరోజ్జ్వలద్గళులుగండో శ్రోత్రియక్షత్రియుల్
ఘోరాజిం బోనరింప శక్తి యొది మీకుం గోర్కి వష్మేయవుల్
వా.రన్యుల్గద పంచశాఖకలితప్రాంచత్కృపాణోరుధా
రారాద్ధాతరిపుద్విపాస్తమదపంకాళుల్ ప్రవీరుల్ వరుల్.

కావున నీవలనఁ గాఁదగిన దేదియుం లేదు. ఈ రాచమిండఁగురులజత రూపుమాపెద.

[తెరలో] జామదగ్న్యుఁడ ! జామదగ్న్యుఁడా ! అట్టిశాంతిసిద్ధియైన జమదగ్నికిఁ బట్టిగఁ బుట్టిన నీ వేటి కిట్లు శమధనహీనుఁడవై నాఁడవు ?

జా—శతానందుఁడు వీఁ డేల వచ్చె ? [ఉచ్చైశ్శ్రవసితో,] ఓయీ ! అహల్యానందన ! గౌతమునివలననా, గోత్రధ్వంసివలననా, పితండ్రివలన శమాభిధాన మిది నీకు సంప్రాప్తించెను ?

[తెరలో] జామదగ్న్యుండ ! జామదగ్న్యుండా ! ఆ ! పాపా ! క్షత్రియాపుత్రా ! కన్న తల్లికుత్తుక న్నఱికిన గండ్రగొడ్డలి గలవాఁడా ! కులమున కనలమైనవాఁడా ! తపస్తుంగమైన యాంగిరసకులముం గూడ నెట్లు కళంకితముగం గావించుచున్నావు ?

జా—కులపాంసనా ! పాంసులాసూనా ! సమగ్రతపోగ్రగణ్యంబగు భృగువంశముం గూడ నెట్లాడుచున్నాఁడవు ?

రా—భగవానుఁడా ! భృగ్వంగిరుల తపస్సు భువనవిఖ్యాతము. విశేషముగా భర్గశిష్యునికి విజ్ఞాపనము సేయుచున్నాను.

చ. మునులగు మీకు నొఁ దపము ముఖ్యముగాఁగను శాంతచిత్తముఁ
వినుతజపాక్షమాలికయు విశ్రుతదర్భలు గుండ గోలయుఁ
వనమున నెందు నే నుటజవాసము గాని యి దొప్ప దుగ్రభా
షణమును భ్రూవిభంగమును జాపము రోషము నుం గుఠారమున్.

ఇంతియకాదు. ఈవే విచారింపుము.

ఉ. ఎక్కడఁ జూత మా తను విడెక్కడ నీకు నసత్వరశ్వధం
బెక్కడఁ జారుశీల మిది యెక్కడ ఘోరతరోరు కార్ముకం
బెక్కడఁ బర్ణశాల యిది యెక్కడ నుద్ధతయుద్ధసాధనం
బక్కట కాండకాండమరయ న్విషమం బిదియే యపుంగదా.

జా—ఎట్లు పెఱతపసిఁబోలె నన్నును వెన్నుచున్నావు.? నేను జామదగ్న్యుఁడను.

శా. ఛిన్నక్షత్రియకంధరాక్షతఖవాక్షీణాపగాస్నాతుఁడు
న్నన్నారాతిశిరోజము ల్గుశలుగానుం జేసి మేల్గన్నవాఁ
డున్నా నేఁడిదరక్తతర్పణము లస్థుల్గాంచెఁ బిత్రాళిసం
పన్నంబంచును సంతసంబుననుఁ నేవన్నెమ్మినవ్వాళ్ళలన్.

కాన నేను,

స్రగ్ధర. ముయ్యేడై మాఱులున్న - న్బొవరిచితి నరిక్ - భూపనిర్వాపణంబుల్
గయ్యంబుం జేసి యింకం - గడఁక నొనరుతుం - గాక యట్లేసుమాఱుల్
అయ్యోయుద్ధంబులందుల్ - హతనృపతిశిరా - ఘూష్టిఁ గాపాలికంబై
తియ్యంబౌనక్షమాలల్ - శివిరియిడుదువం - దింతుఁదత్తేత్రపాలున్.

రా—అంజలిం జేసి,

మ. కొనుచున్నీవు ప్రసన్నభావమును వాగ్దోషంబునా దెన్న కిం
కెనయింపెన్మదిఁ గిన్కనుం బలుమఱుల్ పేరాశమ్ముంగా యశం
బనువిత్తంబును జిత్తముం గితవు నట్లత్యంతముం బాపు నీ
ఘనతన్మిన్నక పల్కుకుందుము జగత్ఖ్యాతుండవయో భార్గవా.

జా—ఎట్లు పలుకుదును ?

ఆ. వాగ్వివాదంబనైక వైదుష్యులైనమీ,యొడను బ్రచురవాణి యేమిటికి కిటఁ
బరులయసురుగొనెడు శరముల నా వాని, నైపుఁ డీర లెల్ల నైరణమెయి.]

రా—[కొంచెము విహసించి,] అన్యులతో నేమి ? నేనే నీబాణపరంపరను, ఖండపరశు చాపారోపణద్విగుణితసీతాశయకిసలయోపనీత మహోత్పలమాలికాలోలరోలంబ గానయశఃపరిమళమిళితం బగు నురస్థ్సలమున స్సహింతును.

జా—శా. ఉగ్రత్యక్తపురాణధర్మదళనప్రోద్భూతగర్వోన్నతి
వ్యగ్రుం డీవన నెంతవాఁడవు మదీయాస్త్రాళికిం బాళఖే

ఉగ్రామేయతపోమహత్త్వమున మున్నొందెన్వరంబుం దగన్
వాగ్రామాధిపువల్లనీగురుఁడు విశ్వామిత్రుఁడే బ్రాహ్మ్యమున్.

రా—[తనలో] ఎట్టితఁడు పూజనీయుండైన విశ్వామిత్రునిఁగూడ నధిక్షేపించుచున్నాఁడు ? ఇంక సహింపను. [ప్రకాశముగాఁ జెల్లడిగా]

శా. ఉగ్రత్యక్తపురాణధర్మదళనప్రోద్భూతగర్వోన్నతి
వ్యగ్రుం డేనన నెంతవాఁడను త్వదీయాస్త్రాళికిం దాళలే
ఉగ్రామేయతపోమహత్త్వమున మున్నొందెన్వరంబుం దగన్
వాగ్రామాధిపువల్ల నాగురుఁడు విశ్వామిత్రుఁడే బ్రాహ్మ్యమున్.

[మఱియుం సకౌతుకసంరంభంబుగ]

చ. కులిశకఠోరమైనవిలుకోలది భగ్నమె భగ్నమయ్యె నా
వలనను నీహృదిన్ శరము వైఖరిమగ్నమె మగ్నమయ్యె నే
మొలయును శైవమైన మఱియుం ద్విలువైష్ణవ మైన నేమి నా
బలుపగువోర్విలాసము ధ్రువంబు గణింపదు దేనినేనియున్.

జా—బాగురా ! బాహుజబాలకా! మిమ్ముఁగురుఁబురువా ! బాగుబాగు. ఎట్లనఁగా, జామదగ్న్యనామకుఁడైన ధామనిధిమ్రోలఁ గ్రాలుచున్నావు. [వెండియుం సాటోపంబుగ] ఏమంటివిరా ! ఏమంటివి ! [కులిశకఠోరమైన విలుకోలది యనుపద్యమును జదువుచున్నాఁడు.]

రా—ఓయి, ఇదే పలుమాఱు చెప్పెదను [అదే పఠించుచున్నాఁడు.]

జా—చక్కఁగా జ్ఞప్తియైనది.

రా—ఏ మది ?

జా—ఉ. దేనిదినారి మ్రోఁత హరిదిభ్యకరాహతిఁ గల్గి యంతటన్
వానిసుదామభృంగములఝ్వానముచే ద్విగుణంబ యౌను ర
క్షోనళినీక్షణాక్షయసుశోకరవత్రుటి పాతకాళికిన్
బ్రణవముభంగినౌనదిది వైష్ణవకార్ముకరత్నమే సుమీ.

రా—[సకౌతుకంబుగ]

ఆ. శార్ఙ్గి కేలుదమ్మిఁ జెలువు లీలల నేది

జా— శార్ఙ్గ మద్ది యిద్ది చాపరత్న

మిడుకొనంగ వలఁతివేని గైకొను సుమీ
కొనఁగఁ జాలవేనియును విడువుము.

రా—[గైకొనుచున్నాఁడు.]

జా—చేకొన్నావు కావున, కన్నీటిబొట్లుగారుచున్న నీచుట్టములచే దట్టమైన యీచోటు దాటి, జగడమున కనువగు నెడకుఁ జనెదము. [అని రాములు నిష్క్రమించిరి.]

ల—[విలోకించి, సకౌతుకహర్షవిస్మయంబుగ,]

ఉ. పొందునె శైవమైనవిలుపోలిక నిద్దియు భంగమ న్మతిన్
మందచలద్భుజుం డయిన మారఘురామునిచేత నిశ్చలా
బొందుగఁ జక్రమట్లొనరెఁ బూర్ణముగాఁగను వంపఁబడ్డదై
యందమునైన వైష్ణవశరాసన మియ్యది వింత యెంతయున్.

[తెరలో] ఆహా! కుతూహలము. కుతూహలము.

మహాస్రగ్ధర.

పొడమెన్ శ్రీరామబాణంబు మొదట విలసత్పూర్వబాణాసనానన్
గడిమి న్నిస్సంటె నంతం గలఁచె భృగుసుతఖ్యాతశాతాధ్వమున్నే
తెలిపుర్గా నాఁగ నొప్పెం ద్రిదివసుమపతీవిస్తృతప్రాంచితంబై
గడుఁ గీర్తిం గాంచి వచ్చెం గళిసి పొదికలంకారముం జేయుఁ జాలన్.

[అంతట రామజామదగ్న్యులు ప్రవేశించుచున్నారు.]

జా—[రాముని విలోకించి నిర్వర్ణించి.]

ఉ. లోకత్రిలోకియుద్ధి యొసఁగుం గని మోదము నేది తోఁచినన్
బ్రాకటనాగ్ని కాసమున భాసిలు నాసినవోంబుజాఖమున్
శ్రీకవలాభుఁ డేఁ బిసఁడు తెల్లగు బాలుఁడు సన్మనోహరుం
డేకరణిం దదుజ్జ్వలమతీద్ధ్వనము జ్యోతి జయించె నిట్టహా.

[పెండిముం దన వెంపమునందుం దలుపోసి,]

క. పురవైరిశరాసనమును, శరముగ నేఁడిట్లుగాఁ జెసఁగ బాలుండై
యరిదిగ నీవి ట్లిక్కడ, నరుదంచెఁ బురాణపురుషుఁ డని మదిఁ దలఁతున్.

[శ్రీరాముం గాంచి,] ఓరఘుకులశిరోరత్నమా! ఇటు చూడుము.

రా—[సిగ్గుతోఁ దలవంచుకొని నిలుచున్నాఁడు.]

జా—[ముందుకు జరిగి, రాముని గడ్డము నెత్తి,] ఇది లజ్జాస్థానమే మోయి!

తే. కమలలోచన నీచేతఁ గన్నవాఁడ, నధరభావంబు నీమహిమాతిశయము
చేత నీఁక నీవు దేవతాశ్రేణిమాళి, మణుల నధరీకృతములఁగా మనుపలేవె

రా—[కేలుమోడ్పుతో] చాలునింతతో, దుర్వినయపంకపంకిలుఁడనైన నన్ను భవదంఘ్రి నఖరకిరణతరంగిణీజలమునఁ గడుగుకొనుచున్నాను.

తే. చండతేజమె యుండు మార్తాండునకును, సౌమ్యతేజమెయొప్పుఁ జందురునకుఁ
జండసౌమ్యంబు తేజంబయుండు నీకు, నట్టిసేబిట్టుతేజూన కమరుతు నలి.

[అని పాదములకుఁ బ్రణమిల్లుచున్నాఁడు].

భా—[లేపి,] ఓయి ప్రకృతికల్యాణనిధీ! ఆశీస్సక్తి కూడ నీవిషయమునఁ బునరుక్తియే. అట్లైనను ఇట్లాశీర్వదించుచున్నాము.

కవిరాజవిరాజితము.

వెలయఁగఁ జేయుము దప్పఁగఁ గీర్తిని వేడ్కను గంగ యనంగఁ గడుం
లలనలకన్నులనిద్దురచీఁకటులం బెడవాపెడు వెన్నెలనా
నలరుత మిద్ది జగత్త్రయిత్వద్విశిఖార్దితరావణమూర్ధచయ
ప్రలుఠనహృష్టభుజంగనరామరరాజివిరాజితమాజిభవా.

నిజాశ్రమగమనమునకు నీఁక నా కనుజ్ఞ నిమ్ము.

[అని నిష్క్రమించుచున్నాఁడు.]

రా—భగవంతుఁ డగు భార్గవుఁడు కంటికి కగపడక యెట్లు నిష్క్రాంతుఁడ యయ్యెను? వత్స! లక్ష్మణా! రమ్ము. జామదగ్న్యవియోగఖిన్నమైన మానసమును జుట్టములఁ జూచుటచేత సంతోషపెట్టుకొందము. [అని, యందఱు నిష్క్రమించుచున్నారు.]

ఇది శ్రీమత్ప్రసన్నరాఘవనాటకమునఁ జతుర్థాంకము.

ఆంధ్ర ప్రసన్నరాఘవ నాటకము

పంచమాంకము

[అంతట గంగాయమునలు ప్రవేశించుచున్నారు.]

సఖి—కాళిందీ! ఏల కుందుచున్నావు?

యమున—భాగీరథీ! కతము గలదు.

గంగ—అది యెటువంటిది?

య—ఒక కారణ మేమనఁగా, నా సైదోడు సుగ్రీవుఁ డనువాఁడు గలఁడు.

గం—[సకౌతుకంబుగ నాత్మగతంబుగ] ఆ! కోఁతిజాతియందుఁ బుట్టినట్టి సుగ్రీవునిం దోఁబుట్టువని యెట్టు వ్యపదేశించుచున్నది. [విమర్శించి] వీ రిరువురికిం దండ్రి సూర్యుఁ డొకండే కదా. [ప్రకాశంబుగ,] అతని కేమి?

య—ఆ యీతఁడు వాలి యని పేరొందిన బల్లిదుండైన పెద్దక్రోఁతిచేత నోడఁగొట్టఁ బడినవాఁడై కొంత క్రోఁతిగుంపుతోడఁ గూడుకొని యొండు కొండనే యుండగోని యున్నాఁడు.

గం—ఏమీ? వీ రిరువురు సోదరులా? అట్లయిన వీరి కిటువంటిది వైరమా? అటు గాక కౌతుకమా? ఏకామిషాభిలాషయే వైరశాఖకి మూల మని యిద్ది ప్రసిద్ధము, ఇందుచేఁ జాలు. రెండవకారణ మంతయుం దెలుపుము.

య—ఒకానొకనాఁడు తపసితనమును గైకొన్నవారు వలెఁ జూమనులవంటివా రిరువురు ప్రాయపువారు జడదారులును బున్నమచందురునిఁబోలిన నెమ్మొగమ్ములగల యొక కొమ్మయును నాకుఁ గేల్మోగిచి దక్కిణపుదరి దాటి పోవుటకుఁ గడఁగిరి.

గం—తరువాతఁ దరువాత.

య—అంతఁ గొంతసేపటికి నాపె కేలుదోయి గీలించి నన్నుఁగూర్చి యిట్లు విన్నవించెను. ఓ దేవీ! ప్రొద్దుముద్దుగూఁతురా! వెండియు నీకుటుంబమునకు చూడ్కి మేలు గలిగింపు మని.

గం—అది నీ వెట్లు తలంచుచున్నావు?

య—[గంగచెవిలో] నీ తెఱంగున నే.

గం—ఇది యూహింపఁగూడనిది. సుడివడుపునఁ దిరుగుడువడిన మడిఁ గలదానవై

నిజముగా నిదే యేమొ లేనిదానినే యనుభవించితివి. [విమర్శించి] అటుగాదు దైవముయొక్క సంవిధానచాతుర్యము నెవఁ డెఱుఁగును ?

య—పూజనీయురాలవైన నీవు నదేమియు నెఱుఁగవా ?

గం—ఇది యనుపయుక్తము. బ్రహ్మలోకమునుండి వచ్చిన సరస్వతియొక్క వాక్యముల యందు నెక్కొన్న నెమ్మనమ్మున నున్నదానను. అందువలన రమ్ము. తత్పట్టణవాస్తవ్యు డైన యేనివలననేని వృత్తాంతమును విని నిరూపింతము. [అని పరిక్రమించు చున్నారు.]

ఇది మిశ్రవిష్కంభము.

సరయువు—[ప్రవేశించి] దేవులయిన మీకిరువురకు న్నమస్కారము.

ఇద్దఱు—అవిరళమంగళవు గమ్ము.

గం—[సరయువు చేయిపట్టుకొని,] యేలా? యీలాగునఁ దాపమున మునిఁగియున్నావు?

స—దేవీ ! ప్రతికూలాలాప మాడుచున్నావు. ఈశరీరసంతాపమేగదా, లజ్జాపంకమున మునిగియున్న నాకు నగ మవలంబనము గలది ?

గం—అదియంతయు స్పష్టముగాఁ జెప్పుము. ఎట్టు నీకర్థావలంబనము ?

స—ఇప్పుడు గదా.

మాలిని. దశరథపురపౌరోదారకాంతాశ్రుధారల్
భృశగళితములం దాపేద్ధము ల్మత్స్రవాళిన్
గుశము నడుకఁజేయం గొంచుఁ బెంపొందుమేనే
నసురుసురనిసిగ్గో యంబకాంతుం ద్యజింతున్.

గం—[సాతంకంబుగ] మఱి వీరి బాష్పవృష్టికిం గారణ మేమి ?

స—[గంగచెవియందు నిటువలెనే]

గం—హా ! ఇందుమతీనందనా ! హా ! కోదండపండితా ! హా ! శతమఖసఖా ! హా ! అనేకమఖావభృథపవిత్రీకృతగాత్రా ! హా ! నిజతనుజనిర్విశేషపరిపాలితాశేషజనా ! హా ! రామచంద్రైకజీవితా !

స—[తనలో] వీనివలని విలాప మిది.

గం—హా ! మహారాజా ! దశరథా ! [అని మూర్ఛిల్లుచున్నది].

య—[పైఁటకొంగున వీచుచున్నది.] అక్కా ! ఊఱడిల్లు మూఱడిల్లుము. ఎల్లగొనములచే పగచుటకుఁ దగినవాఁ డావేఁడు.

గం—[ఊఱడిల్లి] సఖీ ! సరయూ ! నీకొకతెకే కాదు. సర్వజనసాధారణముగదా యీతాపము ? కావున రామచ్ఛత్రచ్ఛాయచేఁ బోఁగొట్టుకొందము.

స—[నిట్టూర్చి] అక్కా! ఎడబాటులేని నీటికలిమిగలిగియుఁ గమలకేదార మేరీతిఁ బరిశోష మొనయుచున్నది?

గం—వ్యక్తముగా సంతయుం జెప్పుము.

స—[మోవి యదరుట నటించుచున్నది].

గం—చాలుఁజాలు. దావానలపరిశోషితమైన మ్రానితొఱ్ఱయందు గొడ్డలివేయుటకు నిచ్చగించుచున్నావు. [విమర్శించి] అటు గాకున్న సంతయుం జెప్పుము. ఏమి వృత్తాంతము?

స—[తనలో]

ఆ. సుజనుఁడైనయట్టి స్వజనునియందుఁ గల్గినది చెడవదోసము గనినని
తగ దెలియఁగ వాఁడఁ బడవఁ జూడంగను, గలదె యింతకంటెఁ గష్టపాటు.

[ప్రకాశంబుగ] రామభద్రు నభిషేకించుటకుఁ గోరిక గలిగిన దశరథునిఁ జేరి మొదట నిల్చె వాకొన్నది కైకేయి.

ఆ. తనదు ప్రలిన నెఱపి తనరుట ప్రజఁ బత్రిపాలనం బొనర్చి వాసిఁగనుట
యనెడు నిదియె నృపుల కహహా! స్వర్గద్వార, మదియనర్గళముగ నగపడియెడి.

గం—[తనలో] ఇందుచేతనే యందాకం, దురాశచే నమంగళము సూచింపఁబడినది. [ప్రకాశముగ] తుద యేమి?

స—ఇది.

మ. మును నీ విచ్చినదౌ వరద్వయము నిప్డు న్నాకు నీరాముఁడే
వనవాసంబున కేగుతన్ భరతుఁడే పాలించుత న్స్వామి నం
చనఁ గైకేయిది మాట వించు జనకున్ వ్యగ్రాత్మునిన్ మ్రొక్కి వీ
డ్కొని సంతృప్తిని రాముఁ డేగెను మహాఘోరాటవీవాటికిన్.

గం—హా! రఘుకులకుటుంబకంబా! చెడితివి.

య—ఒక రఘునృపంగడమె గాదు. మఱి మొగములు తెలుపులు కాటివేల్పులుదక్కఁ దక్కిన జగమంతయు రాముమోము నెలచల్లనిమాపు లేమిని మిగుల వగవఁ దగినది.

స—ఇది యిట్లే.

క. చలువలఱేఁ డపగంగన్, విలాతికిం జొట్టఱికము నెట్టనఁ గనుటన్
గలువవలె జిగిచెడవు జగం,బులుగా చీఁకటిని మునుఁగుఁ బోఁడిమివీడన్.

గం—హా దశరథ! సకలగుణభాజనమవై యెట్లీ స్త్రీవసుచే వంచితుఁడ వైతివి?

య—[సాభ్యసూయంబుగ] ఎవనిచే నటువంటికొడుకు గఱికపరకవలె విడువఁబడెనో, యటువంటివానిని మీరేల వెండియుం గొండాడుచున్నారలు!

స—పాపము శాంతము. పాపము శాంతము.

శా. కైకేయీవచనంబులన్ దశరథక్ష్మాభర్త యొక్కింతసే
పే కాంచెం బహుమోహమున్ వ్యథ నిరూపింపంగఁ జోరార్థితుం
డౌ కార్పణ్యధురంధరుండు కరగంబౌ రత్నముంబోలె దూ
రావ్వ కాండంబులఁబోలెఁ దావిడిచె హా ప్రాణంబుల న్వేండియున్.

గం—మఱి యిప్పుడు రామచంద్రునియందు సీతాలక్ష్మణులవృత్తి యెటువంటిది ?

స—నడురేయి చందురునందుఁ జంద్రికాప్రసాదములవి యెట్టివియో యట్టివే.

గం—[స్వ] రాముని తోడఁగూడ వెలువడి రవ నుడువఁబడుచున్నది. [ప్ర] సఖీ! ఇంచుక సేదదేఱుచున్నాను. అంతవఱకు నీవచనామృతము చేత. క్షణమయినను రామచంద్ర వియోగము ననుభవించుటకు సైఁపనోపనిది మాజానకి.

స—ఇది యిట్లే. ఓసీ! సీతా! నాతల్లులను గొలుచుచుఁ గొన్నిదినములు గడపుము. ఇట్లని రామచంద్రుని చేఁ జెప్పఁబడినదియై జానకి మూర్ఛిల్లెను. ఎట్లనఁగా, బంధుజనులచేతఁ దేఁబడిన చల్లని నీటిబొట్లచేతఁ దడుపఁబడినదైనను దెప్పిరిల్లదయ్యె.

యు—మఱెందుచేత మూర్ఛఁదేఱెను ?

స—అమృతవాహిని. వనంబునకు నాతోడఁ, జనుదేరవె రామరో
యనుసీరామవాక్యంబె, విను తామృత మాటచేస్.

యు—మఱి రామలక్ష్మణులకు నేసేని సమాలాపము జరిగెనా ?

స—జరిగెను. రామునిచేఁ జెప్పఁబడినదిగదా !

ఆ. కడపుమీవు కన్నుగవ మూసికొంచును, గొన్నియేండ్లు బంధుసన్నిధాన
నన్నుఁబోలె శిలసన్నుతుభరతునిఁ గొలుచుచుండు మీవు గుణభరితుని.
లక్ష్మణునిచేతనుం జెప్పఁబడినది.

క. సీతోడఁగూడ నాకొఁ, శ్రీ తిన్నాలుగుయుగములు వెస నలుజామున్
సీతోడఁగూడకున్ననొ, యాతన్మన్వంతరంబు లన్నియె యేండ్లున్.

మఱియును,

క. నీసంగతి సుఖినగునా, కౌసంవత్సరసమంబు లాకల్పంబుల్
నీసంగతిఁ గన కఱునా, కా సను లేకల్పసమము లాలోచింపన్.

గం—మఱి కౌసల్యచే రామభద్రుఁ డేమైన శిక్షితుఁడయ్యెనా ?

స—అయ్యెను. ఆమె, వత్స ! రామభద్ర ! జానకి నని యర్థోక్తి చెప్పఁగానే, కన్నీరును దగ్గుత్తికయుఁ గలది యగుచు నిట్లు చెప్పినది. జానకినిఁ జూచుటకే యిట్లు లుండ, లక్ష్మణుం జూచుటకు నీ వెట్టివాఁడవు ? కాఁబట్టి యిదే నిన్నుఁ గోరుచున్నదానను.

క. అగుమీదుర్గమములు నెడకా, సుగుణా సెనకా లక్ష్మణు నెడ సుదయుండ వరయం
దగు రాజ్యసుఖముకంటెకా, మిగులంగ నీవధికుండ వని మెలంగెదు నిశ్చలా.

రాముండు చెప్పెను, ఓయమ్మా! నాకుం బ్రాణపదుండైన నీనియందుమం దక్షిణుండ వవు మని శిక్షింపఁదగు.

గం—అదిమొదలుగ రామభద్రునకు సహజసౌందర్యమే యాభరణమా?

స—వేఱొకటిగూడ. రామభద్రుండు సర్వాభరణములను వదలుచును గౌసల్యచే నిట్లు గోరంబడియెను.

క. మైథిలిమాంగళ్యలక్ష్మికి, నాపటుహస్తావలంబనార్థనుగా నీ
శ్రీదమురతనపుటుంగర, మేదకు మోవత్స రామ హితమిది గనుమా.

[వెండియు సఖేదంబుగ] వేఱొండును నీకుఁ జెప్పెద ధీరురాలవగుచు వినుము.

గం—ఇంతవఱకు వినుచున్నదానవైన నన్ను నధీరురా లని యేల శంకించుచున్నావు?

స—చ. ప్రముదితవక్త్రశోభ కలరామునికిం జడలల్లె లక్ష్మణుం
డమరఁగ మల్లెమొగ్గ లన నగ్గలమైన నిజాశ్రుబిందులకా
శ్రమమునఁ దప్పి లోకమె భృశంబుగ శోకముఁ దాల్చునట్లుగా
నమయకచెల్ల యేమనుచు నాదట నాడెప పీడెఁబోఁడుముల్.

య—తరువాతఁ దరువాత.

స—అంతట సప్రణయంబుగం బంధుజనులచే రామభద్రుం డిట్లు తెలుపంబడియె.

ఆ. సీత చాలబాల చిఱుతవారలు మీరు, దక్షిణంపుదిక్కు వైత్యనిలయ
మందువలనఁ జెపుదుమయ్య వత్సలతచేఁ, జనకు మీవవాచికి నిఁక రామ.

అంతటం దద్దిశంగూర్చియే.

క. పురజనసయనార్పితమా, వరకువలయదామమూని వడిఁ జనె. రాముం
డురుసురమురజిద్విగుణిత, గురుగుణరవఘుష్టశార్ఙ్గకోదండుండై.

య—వెండియుం వేలుపుమద్దెలసద్దునకుఁ గత మెద్ది?

స—సఖీ! గంభీరముగా మ్రోయు సురమృదంగంబులచేత గంభీరమైన విషయమే సూచింపఁబడుచున్నది.

య—చుట్టములచేత జానకి యేమైనను బోధింపఁబడినదా?

స—అమ్మా! తత్ప్రతీపమ్మిది.

క. వనవాసోత్కంఠుండగు, తనపతితోఁగూడఁ జనుచు ధరణీసుతయే
తనుమంజులమంజీర, స్వనమున బంధులకు దెలిపె సాధుచరితమున్.

ఇంతవఱకు జరిగెను.

చ. మనుజనునాథువెన్కఁ జొరిఁ బూనిక వేగముగానె యేగునా
జనకజయం ఘ్నులం గిసలసచ్ఛుష్రలం గనుబాంధవాత్ములన్
గొనబయి శాకరాలెఁ గడు గొప్పగ నశ్రులు శీతలోష్ణముల్
గనుటెనము త్రియంబు లనఁగా నటు లేల ఘటిల్లెనో కనన్.

గం—హర్ష విషాదములవిలసిత మిది. [వెండియుం సకౌతుకంబుగ] యుక్తము. అప్పుడు సుఖభోగమును సుమిత్రయం జిన్నవాఁడైన లక్ష్మణునిచే నపేక్షింపఁబడ లేదా ?

స—కోరఁబడినవే.

ఆ. పెద్దయన్న వెంటఁ బ్రభుశక్తిఁ జనువాని, కయ్యయోధ్య యయ్యె నడవి మఱియు
భోగమెల్ల రామభూమీశ్వరుండె సుమిత్రసత్పవిత్ర ధాత్రిపుత్రి.

య—సులక్షణుఁడైన లక్ష్మణున కిది దగియున్నది.

గం—సఖీ ! కైకేయీవచన మిదే భరతునకు ననుమతమా ?

స—మేనమామయింటినుండివచ్చిన భరతునకుం గైకకును సమాలాపమే యిట స్ఫుట మయిన యుత్తరము.

య—మఱి యది యెట్టిది ?

శా. అమ్మా యెక్కడి కేగెఁ దండ్రి సుత యింద్రాస్త్రాని కేలా విదో
గమ్ముం గల్గఁగ నాత్మపుత్రు నిది పోఁగా నేల యాతం డర
ణ్యమ్ముంగూర్చి నృపోక్తి నాతఁ డెటు లన్యాయంబుగం బల్కె వా
క్యమ్మే బంధముగాఁగ నాడిఫలమే మా నీకు రాజ్యం బయో.

గం—మఱి యిప్పు డిక్కడ రాజ్యధరుఁ డెవ్వఁడు ?

స—క. కమలాలంకృతములు మణి, రమణీయంబులు నఖిలసరప్రణుతంబుల్
విమలములు రాజ్యధరములు,

గం—అ దేమి, (రాజ్యధరులు) భరతశత్రుఘ్నులా ?

స—పాపము శాంతము, పాపము శాంతము.

గం—మఱి యవి యెవి ?

స— క్రమముగ శ్రీరామపాదుకారత్నంబుల్.

గం—బిడ్డఁడా ! భరతుఁడా! స్వీయశీలసలిలముచేత నీతల్లియొక్కయు నకీర్తిపంకమును గడిగినవాఁడవు.

య—అంతట నంతట.

స—ఆటుపిమ్మటనో, తద్వృత్తాంత నిరూపణముకొఱకు నిజకమలవనవాసి కలహంసము నాచేతఁ బంపఁబడెను.

హంసము—[ప్రవేశించి] ఆర్యలారా! ఇదె నాప్రణామము.

అందఱు, కోమలకంఠా! మంగళమందిరుఁడ వగుము.

గం—నాబిడ్డలయొక్క సంచార చరితములను మొదటినుండి తుదవఱకుఁ జెప్పుము.

హం—మ. తనువెన్నంటినపౌరులం బరువడిన్ దామాన్పి విఘ్నాల నా
మునుము న్నేగె విరాగిసద్గుణుఁడు రాముం డొక్కఁ డొక్కమ్మడిన్
జనియెన్ సీతయుఁ దద్విభూతి యనఁగా సంతుష్టయై వెన్క వే
డ్కను బోయెన్ బిదప న్సుమిత్రసుతుఁడున్ గాఢప్రమోదాప్తి నాన్.

అంతటఁ బథికజనులచేత వత్సవర్గము ప్రణయమధురముగఁ జెప్పఁబడియెను.

చ. సికతిల మున్నమంబు నయి చెన్నలరారెను దారి మార్దవ
ప్రకటసుశాద్వలం బిలయు వాహిని ప్రబ్బలి గల్గి చల్లనై
నికటమునందు ముం దలరు నీరజినీకుముదిన్యుపేతమై
వికటమునై మరాళరవవిభ్రమ మైనసరస్సు లెస్సగన్,

మఱియును,

ర. కనుఁగొను మిదె శీతచ్ఛాయంబున్ క్షురదురుమధుశీకరముకుటం
బు నిదియె యమిషేస్వచ్ఛ స్వల్పస్ఫురితలహరివాహినిబాగొఁ
బెనుపొందినయది వెండియుఁ దుష్మెవపిండు లులియవలపుల కిష్మే
యనఁ దామరతంపర గలదీకొల నహాహా తామరతంపరగాన్.

గం—ఆహా! తెరువునడక బడలిక నుడుపు నవి తెరువరులపలుకులు.

య—తరువాతఁ దరువాత.

హం—తర్వాతఁ బ్రాణనాథుని వెనువెంట జానకి చనుచున్నది.

మ. హరిణంబుం గని భీతముం గురుదయాయత్తాత్మ యై తిన్నఁగా
హరిణాక్షీమణి సీత స్వాంశుకము చే నాత్మేశ్వరేష్వాసమున్
వరలీలాప్తి మఱుంగిడెన్ వరిమడిన్ స్వశ్రోత్రభూషాయిత
స్ఫురితం బౌ వరిమొల్కఁ గైకొని యిడెన్ సొంపొందఁగా నింపుగన్.

గం—ఈవిధమునఁ గనికరింపఁదగినది నాదుముద్దుబిడ్డ.

హం—ఇంకను,

మ. ప్రియమారంగ సరస్తటంబున నదీప్రాంతైకతంబందునం
బ్రియు నొక్కింతయుఁ బాయఁజాలనిది యా శ్రీచక్రవాకాంగనల్

దయివారం గని దారి వారక ప్రమోదంబుం గనెన్ రామస
ద్దయితారత్నము సీతయాత్మగుణయుక్తప్రీతియుక్తంబె కా.

గం—అంతవఱకు నాబిడ్డలనడవడులు, నడకబడలిక నుడుపుచుంటివా ?

హం—మఱి ప్రయాణశ్రమ మెట్టిది ?

స—చ. అలఁతిగ నెండ యుండఁగనె యాఁ బయనం బవిఘ్నమైన మెండుగా
నిలుకడ గల్గుచుండెడును నీరజబంధుని డాలు డీల్పడన్
వెలయుఁ బ్రయాణము న్మఱి రవిం గనలేమినిఁ గన్నుమూయఁగా
జలజిని పీఁకుపట్టుగను జక్కఁగ నెక్కును టౌను నక్కడన్.

హం—నిచ్చలు నడచు తెరువరులకు నిది నియతము గాదు.

గం—[సాతంకంబుగ] జానకీసుకుమారావయవములు బీరెండతాఁకుడుం గూడ నెట్లు కందకున్నవి ?

హం—వెఱపు వలదు.

తే. ఎండమెండైనఁ దాపంబు నెనయకుండు, మార్గమునయందు సీత క్షమాతనూజ
నల్లగల్వలదండ డాల్చలువ మీఱు, రాము డెప్పార్పకయె చూచు నామె గాన.

గం—[సహర్షంబుగ] సఖి సరయూ! ప్రియతమస్నేహశీతల యయిన సీతయే కా దామె చేత మనమును మనుచున్నాము.

స—ప్రోవఁబడుచున్నాము.

హం—మఱియును.

తే. నేల బీరెండ మెండుగఁ గాలుచుండఁ, గర్కశాంగుల కేనియుఁ గానిదారి
స్నేహసంభృతయాటచే క్షితిజపతిపదాంకితక్ష్మాతలము శీత మనుచుఁ దలఁచె.

య—ఓతండ్రీ! జగముచుట్టమా! నీవంగడమునందును గనికరములేనివాఁడవుగా నవుచున్నావు.

స—ఓదేవి! క్షమా! నీతూఁతునందును నిర్దయ వగుచున్నావు.

గం—ఈ యిరువుర యుపాలంభము చేఁ జాలు. స్నేహానుగుణప్రవృత్తులు మహాభూతవృత్తులుగావుగా ?

హం—శా. శ్రాంతశ్రాంతయు నయ్యు సీత పతికిన్ సంసేవ సేసెం గడున్
వింత ల్దాఁగను వల్కలాంచలమున న్దిన్నంగ వీచోపుగా
నంతన్ రాముఁడు విశ్రమాంబుముఖుఁడై యాజానకీతుష్టిచే
శ్రాంతశ్రాంతుఁడ యయ్యె వెండియుఁ బథిశ్రాంతిం గనం డేమియున్.

గం—అహో ! వినయముయొక్క మనోజ్ఞత !

స—తరువాతఁ దర్వాత.

హం—ఉ. చేరువ రాఁగ మన్కి మును జెచ్చెరఁ గొన్నిరొ యజ్ఞ లేగి త
చ్చారుకనంబునుండి కొని చాపము దస్సినప్రాణకాంతుఁడౌ
ధీరసహోదరాన్వితునిఁ దిన్నఁగఁ గెంజిగురాకులం దగం
గా రహి వీచు సీ— ... కార్యసమంచితప్రై జయుఁ ... సాన్.

ఇవియుం జేమో సరసను ... ... వించుచున్నాను.

చ. క్షితిసుతచేత వీవఁబడు కెంజిగురాకులచల్లగాలి త
త్క్షితిపతిపుత్రయుగ్మకము చెంపలఁ జెమ్మటఁ బాప నోపెఁ గా
ని తగఁ దదీయశోకభవనిర్గతనేత్రజలంబు మాన్ప దా
కతమున నద్ది సౌఖ్యజనకంబుగ నయ్యును దుఃఖదంబె కా.

ఇంతియ కాదు.

శా. ప్రత్యావాసమునందు లక్ష్మణుఁడు సర్వస్తుత్యశిక్షాప్రచే
సత్యంతంబు భజింప నింపుమెయిఁ ద్యక్తాయాసుఁ డౌ రాముఁ డా
సత్యస్థుం దని మేషబాష్పయుతవీక్షం గాంచ సౌమిత్రి త్య
క్తాత్యాయాసుఁడు శీఘ్రలాత్మకుఁడై మై కన్నట్టు నెప్పట్టున్.

గం—రఘుకులీనులయొక్క సముచితప్రణయపేశలత చెప్పఁబడ నేల ? బిడ్డలచేత రఘు
రాష్ట్ర మెన్నిదినములం గడవ దాటఁబడెను.

హం—రాఘవుల యాధిపత్య మె ట్లెఱుఁగనిదాన వవుచున్నావు ?

శా. వీరల్గాస్వరసావనప్రవరపృథ్వీపాలమాళ్యజ్జ్వల
శ్రీరత్నస్ఫురదంశుమాంసలపదప్రేంఖన్నఖప్రాంకితుల్
దూరోన్ముక్తచతుస్సముద్రలహరీతో యోత్థశుక్తిస్థల
ద్రారాద్వరశుక్తిభూవలయముల్ దాల్తుర్ ధరామండలిన్.

ఉత్తరకోసలముల మూడునాలుగునాళ్లలో దాటిరి.

స—తరువాతఁ దర్వాత.

హం—అంతటం ద్రిపురదమనమౌళిమాలతీమాలిక మ్మందాకినిం ద్వరితంబుగఁ గళిందగిరి
కరిప్రకాండగండమదధారోదారం గాళిందినిం దాటిరి.

గం—[జనాంతికముగ] సఖి ! కాళిందీ ! నీవు నా కేది తెలిపితివో యది యిది.

స—విదపఁ విదప.

హం—అంతట, వ్యాధయూధ విదళిత వింధ్యాద్రి కుంభికుంభస్థల గళితములైన ముత్తెముల మొత్తములే మెుగ్గలుగాఁ గల తీఁగలఁగల కాఱడవులే వలువలుగాఁ గలిగిన నర్మదను దాటి, చంచలకర్ణాంచల సురభిళ శుండాల గండ చలిత సహాచర సమాగమమువలన సమ్మోద మ్మొనసిన యాఁడుదుమ్మెదల ఱుమ్మయిన ఝుంకారమ్ముచే రమ్యమైన గోదావరీసవిధమునకుఁ జనిరి.

య—అన్యా! అన్యా! అయ్యెడఁగద, లంకయొడయుని చెల్లెలు క్రొవ్వినది చుప్పనాతి యను నొక్కరక్కసి చెరిలాడుచున్నది.

హం—మిక్కిలి క్రొవ్విన దని పక్కాణింపందగు. ఇపుడుగదా యది లక్ష్మణకౌక్షేయకమ్ముచేఁ గోయఁబడిన తనపుక్కుయొక్క నల్ల యను కల్లు నానినది.

య—[సహర్షంబుగ] దాని సబాముకు నిది దగినదే.

గం—[స్వ.] ఇది యేదో యనర్థాంకురము గాఁదగినది. [ప్ర.] దానిని విని జనస్థాననివాసులైన రాక్షసులసమూహ మేమి సేసెను?

హం—కత్తుల విండ్లం గైకొని రామభద్రుని కభిముఖముగఁ గదలెను.

గం—[స్వ.] పిమ్మటఁ బిమ్మట.

హం—ఆటుపిమ్మట, సౌమిత్రిచే రామభద్రుఁడు విన్నవింపఁబడెను. ఆర్యా!

క. రక్కసుచెలియలి మెత్తని, ముక్కుఁ దఱిగి నల్లయందు మునిఁగి పదునతో
మిక్కిలి మెఱసెడు నాయది, యిక్కత్తి నిశాట.ఝాటహింసకుఁ దివురున్.

రామభద్రునిచేఁ జెప్పఁబడెను. వత్సా! అబలాజనము ప్రకృతిభీరువుగదా! అందుచేత సీతతోఁ డఁగూడిన పర్ణశాలనే నీవు కత్తినెత్తికొని కాపాడుచుండుము. "నేను శీఘ్రముగా," అని యర్థోక్తియుండే, మానవాదసమూహమ్ము సమ్ముఖమ్ముగఁ జనుదెంచెను.

క. అంతట ముహూర్తమాత్రన, నెంతయుం జయలీలచే రహిం బిల్వఁబడెన్
శాంతుఁడు లక్ష్మణుఁడు,

స—[సహర్షంబుగ] రామభద్రునిచేతనా?

హం—కాదు కాదు.

స—భగవతి భాగీరథీ! నన్నుఁ గాపాడు కాపాడుము. రాక్షససమూహము చేసనిచెప్పనో?

హం— అరితతి, గంతుకొనఁగ నులియురామకార్ముకమణి చేస.

గం—ప్రథమక్షణమున నగపఱుపఁబడిన బీరెండగల దిది యమృతవృష్టి గాదు.

య—తర్వాతఁ దర్వాత.

హం—అంతట సంతుష్టులైన సంయములచేఁ బలుకఁబడిన సాధువాదములను విను వినోదముచేఁ గొన్నాళ్లు గడచెను.

చ. వరకురువిందనేత్రము ప్రవాళవిషాణము హా క్తికోల్లస
ద్గురుతరచిత్రమండనము కోమలహాటకకాయమై యహో
హారిణము గల్గె నొండదవి నంతట భూరిసునోహరంబు సం
చరవమరాగ మోయనఁగ జంగమరోహణశైలమో యనన్.

గం—తరువాతఁ దరువాత.

హా—తర్వాత.

తే. భూరిజితాసమశరచాపమును గనుచు, నిజకరయుగమున నతివరభూరిసుపవిత్ర మమరఁగ
సీతకడకంటిచూడ్కి దాఁ జేరి దాని, రాముఁడును నసితోత్పలశ్యాముఁడు మఱి.

గం—తర్వాతఁ దర్వాత.

హా—శా. భీతార్తం బయి యార్చు నామృగముతో వేగంబె యేగంగ శ్రీ
సీతాకాంతదిస్వాంతమాతురతతో శ్రీలక్ష్మణుండుం ధను
ష్స్ఫీతుండై చ నియోం దదాశ్రమము రక్షింపంగ నందుండక
ప్రీతిం బ్రీతిని వచ్చె నచ్చటి కహో భిక్షుం డొకం డెవ్వఁడో.

గం—[తనలో] అందువలన నిది యనర్ఘనాటకమునకుఁ బూర్వరంగకల్పనమువలె నని
భావించుచున్నాను. [ప్ర] అంత నంత.

హా—అంత.

ఉ. ఆకడ రాముఁ డుజ్ఝితదయన్ హరిణాంగమునందు బాణమున్
వీఁకను వేసె లక్ష్మణుఁడు వేగనె వచ్చె సధర్ముఁ డన్నపైఁ
బ్రాకటభక్తి సీత యిడెశైక్షము భిక్షువుకేల లీల నే
నాకసమందునుండి యొకయప్పుడె కంటిని దీని నంతయున్.

స—[ఔత్సుక్యమును వ్యక్తీకరించుచున్నది.] అంతట నంతట.

హా—మఱియుం నేను,

చ. కనకమృగంబుగాత్రమున గ్రద్దరిసూ ల్కిదిపాటుఁ గాంచుటన్
గనికర మొందుడెందమునఁ గానఁగనేరక చూపుఁ ద్రిప్పికొం
చును నిలిపృత్తము న్నుపతిసోమునివృత్తము సీతఁ జెల్ప గొ
బ్బున నిటసీతటి ద్దిగితిఁ బుణ్యపయోసరయూ సరస్వతీ.

కావున మీరు ఈ దివ్యవారియందు వాల నాకనుజ్ఞ నిండు. అలసినదానను.

గం—క. తిరముగ నలరుము శుచిజల, మరవిందవికాసముగలయంచితసరసిన్
బురతరుణీచరణరణ, ద్వరనూపురకూజితోత్కటతన్ హంసకమా.

హం—[నమస్కరించి నిష్క్రమించెను.]

స—భాగీరథీ! ఈ నూపురోద్దేశము చేఁ జెప్పఁబడిన వృత్తాంతముచేత దానిచే మఱవఁబడిన దేమో యొకటి నాచేతఁ దలఁపఁబడుచున్నది.

గం—అది యెటువంటిది?

స—ఎటువంటి దనఁగా, అడవికి వెడలునపుడు, పతివ్రతాశిరోమణియైన యరుంధతి యంతెలజోడు చేతఁ బట్టుకొని ప్రేమమీఱఁగ నీతో సాదరంబుగ నీమాటఁ జెప్పెను.

చ. హరిణదృగంగనామణి యుదంచితమై కనియెన్ యమింపలన్
వరమణిమండితంబులు వలన్ ప్రసూనస్వన సద్ధ్వనిపుష్టిగా
విరహముఁ గాంచ రెప్డుఁ బతి ప్రీతికి పాత్రము కాదు రింతుటీ
స్ఫురదురునూపురప్రవరము ల్ధరియించిన వీనిశక్తిచేన్.

సీత, ఆరీతినే చేసినది.

గం—బ్రతికితిని. నాయనుంగుఁజెలికత్తె పసిమసహాధర్మిణి సత్యవాదిని. కాఁబట్టి యీ వృత్తాంతమంతయును రఘుకులవత్సలుఁడైన సాగరునకు విన్నవింపఁబోదము. [అని పరిక్రమించుచున్నారు.]

గం—[సవిస్మయంబుగ] ఓసీ! ప్రవాహజవాతిశయముచేతఁ, దూరముగఁ జెచ్చెర వచ్చినారము. ఇఁదుగో గోదావరీసహాచరుం డగుచు సాగరుం డేమో మాటాడుచున్నాఁడు. మనము వేలాతమాలమాటుననుండి తద్వృత్తాంతము నాలకింతము.

[అంతట, గోదావరీసాగరులు ప్రవేశించుచున్నారు.]

సాగరుఁడు—తరువాతఁ దరువాత.

స—తద్వృత్తాంత మిటను నేల చెప్పఁబడుచున్నది?

య—అంచచేతఁ దెలుపఁబడనియది యెదో యదే యగుఁ గాఁబోలు.

గో—శా. రామోన్ముక్తశరప్రభిన్నతనునిర్యద్రక్తసంసిక్తమై
హేమాంగం బగునాను రంగ మపు డాయె న్నేఁకుమారీ చూఁడే
యామస్కర్యథముండు రావణుఁడుగా నయ్యెం దశాస్యుండు సు
శ్రీమత్కుండలమండితుండును మహోద్రేకాతిరేకుండునై.

గం—హా! హతలమైతిమి. [విమర్శించి,] ఐన నేమి? అంచెలదోయి గలదు.

సా—[ససంభ్రమంబుగ] అంతవఱకు మాచిన్నది నిశాచరునిచేతఁ దాఁకఁబడకున్నదా?

గో—అట్లేకదా!

చ. దనుజునికేలు దాఁకమికిఁ దా ననసూయయొసంగినట్టి స
ద్వినుతతరాంగరాగమున వెల్వడి వెల్గాకఁడంటరాని వే

ల్పనఁగ వెలుఁగుచుఁ గువలయచ్ఛదశీతముగానె యై తనం
తనె వెస సీతఁ గ్రమ్మెను ఘనమ్ము దటిత్తు ననంగ నర్తతిన్.

సా—[సహర్షంబుగ] అంత నంత.

గో—అంతట, వరుణమంత్రచింతనముచేత సమానీతమైన నూతన జలపటలముచే నిచోళితహస్తుం డగుచు నంటకయే,

శా. హానాథా రఘునాథ సాధుజనరక్షా దుష్టసంశిక్షకా
ప్రాణేశా జగదేకవీర కరుణాపాథోధి శ్రీరామ నీ
దాని న్నన్ను నుపేక్ష సేయఁదగునే ధర్మజ్ఞ యంచుం బొరిం
దీనత్వంబునఁ బల్కుసీతఁ గొని పఙ్క్తిగ్రీవుఁ డేగె న్దివిన్.

స—[సవిషాదంబుగ] భాగీరథీ! మనయభాగ్యమువలన నరుంధతివాక్కులు గూడ మృషగాఁ గలవు.

గం—కావు కావు.

సా—[సవిషాదంబుగ] అంత నంత.

గో—అంత నత్యంతోన్నత శిఖరి శిఖరనిశాంతుఁడును, శకుంతరాజును నగు జటాయువు దారి నడ్డగించి సాటోపంబుగ దశాస్యు నుద్దేశించి యిట్లు వచించెను.

శా. ఓరీ పాపుఁడ నేఁ గనుంగొనఁగ రామోర్వీశరామన్ హరిం
తేరా చౌర్యముచే గిరీశ్వరశిరస్థేందూల్లసద్రేఖ నాన్
ఘోరాస్మన్నఖరాళి నీతలల నేఁ గ్రోధోద్ధతిం ద్రుంచి ని
స్నేరా చంపెదఁ దత్సుపర్ణుఁ డమృతాస్వీతోరగంబుంబలెన్.

గం—ఇది నూపురప్రభావము.

సా—[సహర్షంబుగ] పిమ్మటఁ బిమ్మట.

గో—తే. అజ్జటాయువుతన్నుల నంతరావణునకు రక్తసిక్తంబయి తనువు ప్రిదిలె
రథము హేమాభరణము ధరాసుతాప్తి, జనితవితతమనోరథముచు గ్రమమున.

సా—అంతట నంతట.

గో—అంతట, నిశితనఖనిస్త్రింశనిపాతభీకరమైన సమరసంరంభంబున విజృంభమాణుండగు రావణునియొక్క యొక్కకేల సంభ్రమాతులమై యున్న యాకెది.

తే. క్షణము లేదుగదా జనకజదియంచె
క్రందనము సేయుచు చిలఁ బడెఁ గరుణముగను

గం—అయ్యో! ఇపు డపనీతాశుల మైతిమి.

గో — నిలునిలుము వచ్చితిని నీవు ఖలయనుచును
 ఖడ్గహతుఁడై జటాయువుఁ క్షమను బడియె.

సా — హా! బిడ్డా! సీతా! ఇప్పుడు దానవునిచేఁ గొనిపోఁబడుచున్నదానవా? [అని, మూర్ఛిల్లుచున్నాఁడు].

గం — [వెవ్వెర వచ్చి వీచీపటాంచలముచే వీచుచు] దేవా! ఊరడిల్లు మూరడిల్లుము.

సా — [ఊరడిల్లి,] ఎట్టికడం గంగయుం గాళిందియుం సరయువును? అందువలన నన్నుం దఱుం బట్టుకొనుండు. వంతవఱదచే నేను గొట్టుకొనిపోవుచున్నాను.

గం — భయంపడ నేల?

తే. సంపదలును దురాత్ముల కింపునిదవు, తుదకు నాపదలౌ యిడి తొలఁగుఁ గాన
 నాపదలును మహాత్ముల కడలు నిడవు, తుదకు సంపద లిడుటచే నిది తగుఁగద.

సా — గోదావరీ! రామభద్రునివృత్తాంత మెటువంటిది?

గో — రామభద్రుఁడో,

వసంతతిలక. హా తన్వి హా విధుసమాననయంచు దుఃఖో
 పేతుండవై పలుకు చేదువు దోఁప సౌమి
 త్రీతుండెయ్యెడక యే మెడలంగ నెట్లో
 సీతేశుఁ డేగెఁ గలశీసుతదిఙ్ముఖుండై.

స — సఖి గోదావరీ! ఆ నూపురముయొక్క వృత్తాంతము నెఱుఁగుదువా?

గో — దానిని దీసికొని యేదో యొకక్రోఁతి ఋశ్యమూకపర్వతాభిముఖముగ నరిగిన దని వనదేవతాముఖమున నేను వింటిని. [నేపథ్యమందు,] సఖి కాళిందీ! వర్ధిల్లుచున్నావు.

య — మఱి యిట్లు సూచీశలాకాశల్యక్షతములైన నాగోళ్లను ఉత్తుక రసముచేఁ దడుపుచున్నవా రెవరు?

తుంగభద్ర — [ప్రవేశించి, విలోకించి,] కాంతాజనపరివృతుఁ డగుచు సాగరుఁ డిట నెటు లున్నాఁడు? [ముందఱికి వచ్చి,] దేవుఁడు సర్వోత్కృష్టుఁ డవుత.

సా — తుంగభద్రా! కాళిందీవర్ధనము నంతయుం జెప్పుము చెప్పుము.

తుం — సోదరుఁడైన సుగ్రీవునియొక్క వానరరాజ్యలాభముచేత.

య — ఇపుడు బీరెండతోడను, గంధముతోడను గూడుకొన్న రెండుప్రక్కలు గలదాన నగుచున్నాను.

సా — వాలిచేఁ బాలింపఁబడు రాజ్యలక్ష్మి యెట్లు సుగ్రీవునిఁ బొందెను?

తుం — ఏల వాలికథ యిప్పుడు? సీతాపదగళితమఃఖర రత్ననూపురప్రదానమ్మున నమ్మిక

సెమ్మది రామభద్రుని ముందు, భక్తుఁడైన శరణ్ సుగ్రీవుని సమర్పించిన హను
మంతుఁ డప్పగిది యత్నించెను. ఎట్లన, ఆయత్నముపలన

శా. లీలామాత్రముచే వధించి మును వాలిన్ వైఁడిలేడింబలెన్
శ్రీరాముండు వలీముఖేశపదవిం జెందించి సుగ్రీవునిన్
శూరత్వంబున మిత్రశత్రు సమితిమాను ర్వ్యాకమొందించె స
ద్ధీరత్వంబున నాత్మగోత్రపతి నందించెన్ హరి స్తోమమున్.

సా.—అంత సుగ్రీవుఁడు ప్రత్యుపకార మేమి సేసెను ?

తుం.—అంత నతఁడును.

చ. వసుమతి కంటె కుంది కడువాడినచంపకమాలవోలెఁ బో
ల్పెసఁగక యుండుసీతను మహీ స్వదనం డెటనేని మాన కం
చు సముచితార్థ్వముం దెలిసి శూరుల నీలనలాంగదాదులన్
వెసఁ జనుదేరఁ డంచుఁ బనిపెన్ హనుమన్ముఖు లేగి రాకపుల్.

సా.—ఇపుడు బ్రదికితిని.

గో.—ఈ వాకఁడవా? ఈసకలలోకమును.

సా.—ఇది యెట్లే. సకలజన కుముదానందకరుఁడుగదా, రామచంద్రుఁడు. ఇంకే యం
తయుఁ దిలకింపుము.

ఉ. ఉండెడు నీభగీరథజయుం బ్రవిశాసరయూసరిద్వరల్
మెండగుకూర్మిఁ గూడుకొని మిక్కిలి నన్నలరించువారు నీ
రొండనె నేను సాగరుఁడ యుక్తముగా రఘువంశపతుల్ మే
యుండినమాకు రామునిశుభోదయభావ మెసంగు టబ్రమే.

[మీఁదు సూచి, సాశ్చర్యంబుగ,]

మ. పవిధారాదితపక్షము ల్గద గిరుల్ భావింపఁగా నన్నియున్
భువి మైనాకుఁ డొకండు నాపయసునన్ బో మున్గియుండుం గదా
యెవఁడో వీఁ డిట నన్ను దాఁటెడుఁ గరం బేపొంది గర్వంబుఁడై
యిపవుంగొండయొ వింజపున్నలయొ యూహింపంగ రాదేమియున్.

కావున వీఁ డెవఁడో యంతయు నిరూపింతము రండు [అని, యందఱున్నిష్క్రమించు
చున్నారు.

ఇది, పంచమాంకము.

ఆంధ్ర ప్రసన్నరాఘవ నాటకము

షష్ఠాంకము.

[అంతట, రామలక్ష్మణులు ప్రవేశించుచున్నారు.]

రాముఁడు—శా. సౌమిత్రీ ద్రుతలంబు సేరవలయుం జండాంశుఁ డేచుం గడున్

లక్ష్మణుఁడు— రామా రాత్రిరిప్రాద్దు సుద్దియెది రేరా జీతఁడే రాజిలున్

రా— సోముం డీతఁ డటంచు నెట్లెఱిఁగితో?

ల—[సప్రత్యభిజ్ఞంబుగ] చూపట్టుటం జింక యుందు,

రా—[సానుస్మరణంబుగ, సకరుణంబుగ,]

ఓ మత్ప్రేయసి! హామృగాక్షీ! యెట నుందో గ్లాముఖీ! జానకీ.

[వెండియు నవలోకించి,] అక్కటా! అధికసంతాపముచేత మోసపోతిని. ఆకాశముపైకి నెక్కుచున్న రోహిణీహృదయచందనుఁడు చంద్రుఁడా వీఁడు? [చందురుం దిలకించి,]

చ. అమృతకరుండ నీకరము లారయఁ గైరవబాంధవంబులో
నమరెను జాగరూకములె య్యై భువనాళిపిశిష్టచేష్టలన్
సమమతిఁ జెప్పవేల యది శ్యామ మదీయ వసించు నెక్కడన్

[విమర్శించి]నమ్మృగుఁడ వౌదు పీ వికఁ నిశాచరుఁ డౌదువు చందమామవే.

ల—[తనలో] కట్టా! వనటయల యెట్టిమానసీయుని మానసంబునుం బొరలించుచున్నది? ఆటులవుటవలన, వేఱువిషయముమీఁదికి నరుగఁ జేయుదును. [ప్రకాశంబుగ] అన్నా! ఇటఁ గాంచుము. ఇదె, చంచలచంచూపుటముచేఁ ద్రావఁబడుచున్న యమృతకరకర నికరము గలది, వెన్నెల పులుఁగు.

రా—[విలోకించి]

మ. మును నీచేడియతోడఁ గూడుకొని సోము న్నాని యేదానిచ
క్కనిచెక్కిళ్లదిడాలు గ్రోలితివి వేడ్కం జాడ్కికిం బందువై
తనరంగా నలసీత నెమ్మొగముఁ జెంతన్నాకుఁ గాన్పించి ధ
న్యునిఁ జేయంగదె నన్ను నన్నద్విజమాజ్యోత్స్నప్రియోత్తంసమా.

ల—అన్నా! ఈకడ నాలోకింపుము. ఇదే శరత్కృశయు, సుధాకరకరకరంబిత తరంగయు నగు తరంగిణి.

రా—[కనుంగొని,]

క. కల్లోలిని నీవలెనె, య్యల్లలన ః కురంగనయనయందము గృశతన్
సల్లలితవు సహజసుశీ,తోల్లసితవు సీత దావ మొంచు న్మఱియున్.

ల—ఇక్కడఁ జూడుము. సగము విచ్చిన నల్లగలువ మొగ్గనడుమ నడఁగియున్న దిదిగో గండుఁదుమ్మెద.

రా—[చూచి,]

మ. వికసల్లోచనరోచిరాళిలహరీపీతంబు లామోదమా
త్రకము ల్గాఁ బసకర్ణపూరముల నాఘ్రాణించి కించి ద్రుతిన్
బ్రకటించీవుగదా మదంగనకు మిత్రత్వంబు సంధించి యా
యకమో మెందుఁ గనందగుం దెలుపుమయ్యా యన్న పుష్పంధయా.

ల—[తనలో] అన్న యిందాఁకం దీని నాలోకింప కున్నాఁడా ?

రా—తమ్ముఁడా ! ఇది యెట్టి పిట్ట !

క. ఇది కుంకుమరుచి వెలుఁగులఁ, బొదలించును గాంచి లోనఁ బొరిరాగంబున్
నదితటమున నేస్పౌదు తన, ముదితను గనుఁ గాని కదియ మొఁగయదు కరుణన్.

[నిరూపించి] అగుఁగద, యిది సహచరీ విరహవిధురిత హృదయము. వరాకము చక్రవాకము. [నిశ్శ్వసించి] ఇది యొకఁడే తుల్యసుఖదుఃఖముచేత నాతున్నమానశీలము. కాని నాకును దీనికిని సమానశీలత యేలాగుఁ గను ?

ఉ. ఈయదిచక్ర మిందు వుదయింపఁగనుం బ్రియవిప్రయోగమున్
జాయ మగండు రా మఱియుం సంగమసౌఖ్యముఁబొందుఁ బొందుగన్
జాయను బాసి గాసిపడు నాకన నెన్నొకొ యయ్యె నయ్యయో
యోయనదుఃఖదంబులు విధూష్ణకరోదయముల్ క్రమంబుగన్.

ల—అన్నా ! ఈకడ నాలోకింపుము. ముకుళిత నళినీవనిసరానుసారి కలహంసకము.

రా—[కని] కనికరమున,

మ. గిలిగింత ల్పచరించి నన్నఖములం గీలించినం గోరకం
బులు రోజంబులు బాగటన్ మధుకరంబు ల్పాడమిం బన్నినిం
గరుణాహీనని శేనపాదహతి భంగస్మార్చితాంగం గటా
కలహంసంబు గనుంగొనుం బలుమఱున్ గ్లాంతంబు క్లాంతంబునై.

[విమర్శించి, వెండియు సవిషాదంబుగ] ఇటువంటివానికి సహచరీజనానుకంపా కోమలము మానసము మేలు. స్వభావకఠినుఁడైన రామునికో కాదు.

ల—[తనలో,] ఎట్టిప్పుడును, అన్నమనమున జానకీమయ మింద్రజాలమన్మీలించుచున్నదిః

[తెరలో,] సఖా! రత్నశేఖరా! చిరకాలమున కగపడితివి.

ల—[ఆకర్ణించి,] ఇదియేమి? [మఱియుం బరులో] చెలికాఁడా! చంపకాపీడా! ఇది యిట్లు. నేనింతకాలమువఱకు నఖిలమహానిధి యగు, సూర్యాదులలో నగ్రేసరుండును నైన మయుఁడను దానవునియొక్క పూఁటూసము, కపటో సంబుట్టువు, నవు నామె ననుస రించుటకు లంకయందు మునికెంగొనియుండు చిత్రరూపుఁ డను దానవునివలన, సకల మగు నింద్రజాలకళనఁ దెలిసికొనుచుంటిని.

ల—అవు నిది యెవరో యుపపురు విద్యాధరుల సంవాదము.

[తెరలో] సఖా! రత్నశేఖరా! ఆహా! ఏన నదియేమో, నిజకళాదర్శనమును గావింపుము.

[తెరలో] చెలికాఁడా! చంపకాపీడా!

క. నరులకు సురాసురులకుం, గరుడోరగసిద్ధసాధ్యగంధర్వులకున్
గర మరిది యైనచిత్రము, పెరవారఁగఁ జూపు మెవనివృత్త మెనరెదున్.

అటుగానియెడ, వేటేల? లంకననుసరించినదే యేదేని నవీనమును, సరసరమణీయము నైన చరిత్రమును నీకుఁ గనఁబఱిచెద.

ల—అన్నా! ఇక్కడ నిడఁబడు నీమది యయత్నోపనీతము ప్రేక్షణీయము ప్రేక్షణికము.

రా—వినకయే.

గీ. నీ సురతసపుటం జెలనినదము విని, కలఁగి కలహంసములు కలకలము సేయ
లక్ష్మణపదాబ్జము లజాడ లచిత్ర లవు, గౌతమీసైకతములను గనుము సీత.

ల—అన్నా! ఎక్కడ? మఱి యిక్కడ గోదావరియు వైదేహియు?

రా—ఎట్లు ప్రతారితుఁడనైతి మతిభ్రమము చేత? కానేని, కృతార్థీకృతుఁడ నైనాను. దీని చేఁగదా?

ఆ. సీత లక్ష్మణుండు గౌతమీతీరశ,పోవనములఁ బార్శ్వములను బరఁగఁ
గడపినాఁడ నిమిషకలన నెయ్యాచి యట్టిదినము, లింక మందు నొనరుపఁడెదు.

[మఱి ప్రత్యాశతోను,] కాని!

క. ఇది వేనితోఁ జూపెద్, మునునున గోదావరియల ముత్తసులసెరున్
ముదితవియవి నచనసుధల్, గుదురుగఁ జెవి చేరఁ జవిఁగొందునో మఱలన్.

[తెరలో]

క. గోదావరి యో సొబగుఁడ, తొఁ దాల్చుం జేతను వెలిదామరగొమగున్
ల్రోదిగనల వెలిసీవురు, నేఁడకయే పీచు నీకు నిది యురమగదా.

రా—[సహర్షంబుగ] అవు! అదే యిది, ప్రేయసీసమాలాపము. అలాగున నే.

చ. పరిమిత మాట హృద్యమగువాగ్విభవంబొ సుకోమలంబయా
సరసము మాధురీధురం బ్రశంసిత మింకను సేసునం జనున్
స్వరమున వీణియం బనరుపంచమమున్ మురిపించు దీనికిన్
వరకలకంఠకంఠరుతి పన్నడెసన్ బ్రమదాకభూమిరామి.

[విలోకించి] ప్రియురాలు మరి యెక్కడ ! ఏ ట్టిని యస్పష్టచంద్రరేఖ కాని చంద్రాతపము ? [అంతట [illegible] ప్రవేశించుచున్నది.]

రా—[సావేగంబుగ] ప్రేయసీ! ఎట్లిప్పుడె కన్పడితి వచ్చితివి? [అని కౌఁగిలింపఁ గోరుచున్నాఁడు.]

ల—అన్నా! ఏమిది యింద్రజాలమును నిశ్చయింపఁ గలంచుచున్నది.

రా—[నిర్వర్ణించి,] ఆహా! ఏమిది సన్నివేశవిశేషము! ఎట్లన్న

మ. ఒకకేలం గయికోఁబడెం దగ నశోకోర్వీజసచ్ఛాఖ వే
రొకకేలం దినచంద్రమస్సరుచి యయ్యుం జెంప యొంపొంచెడున్
సుకచంబున్ లులితంబునై పిఱుఁదుపై సొంపేచెడుం బొర్లుచున్
బ్రకటంబౌఁగద పత్త్రలేఖవిగళద్బాష్పోరుపుష్పాప్తమై.

[వెండియు విభావించి,] తగు నిది యశోకశాఖను సఖినిఁబోలె నవలంబించి నిదురఁ బొందినది. దీనికా ?

చ. వికసితసీతనీరజసువిభ్రమమున్ గనఁ గన్నుదోయి ప్రా
యికసుమకోమలాంగము వహించు నహో శిథిలత్వ మొందియున్

[వెండియు విమర్శించి,] తగు నిది మనస్సంతోషమునకు, స్వప్నమందుం దీనిచే నెవఁడో చూడఁబడినాఁడు. ఐన, దీనికి,

ఇఁకఁ బలుకం గడంగనవు డెన్నఁ బ్రవాళసుశోభఁ జెన్నగున్
బ్రకటముగా ముదశ్రుకణవారము ముక్తికరాళి నాఁ దగున్.

సీత—[కనులు తెఱచి] అయ్యో! ఏమి! ప్రాణిలోకము వేఱువిధముగా నున్నది? గోదావరితక్కర యెక్కడ? ఎక్కడ నల్లగలువవలెఁ జామనిచాయవాఁడు రాముఁడు? లంకాపురి యెక్కడ? ఎక్కడ రాముఁడే మనుగడ గాఁగల సీత? [అని మూర్ఛిల్లిపడుచున్నది.]

రా—[భూమినిఁ గూర్చి,]

ఉ. దేవిని దాల్చి గర్భమున దివ్యసతీమణిరత్నగర్భ నా
గా నుతవైతి సార్థకముగాఁగను గాంచితి నామధేయము
మానినిసీత నీవయిఁ గ్లమంబునఁ బొర్లఁగఁ గాంచి యుంచుకే
మానుపవేల ధాత్రిమతిమాలితొ సర్వసహాఖ్య నీవె కా.

కావున దీనిఁ దేర్ప నిన్నే ప్రార్థించుచున్నాను. [విమర్శించి] కానిచో నీప్రార్థన చే నేమి ?

క. తనకూఁతురైనసీతకు, జనవు మెయిన్ సేసఁదేర్ప సమకట్టనిచో
ఘనకఠిన ప్రకృతిక యా, తనసుబిడ్డయందు నేని దయ యెటు లౌనన్.

అటు లప్పటికలన దీనిని యభ్యర్థించుచున్నాను. [ఆకాశము చూచి]

మ. చెలికాండ్రై సంపన్నోత్సాహ సీతాసఖుల్ శ్రీఘ్రంబుగాఁ జేసి మి
ల్లులసం బల్లవసంస్తరింపను లత్తావల్లువుం బల్లగన్
వెలయంగం దనకంటిసీటి నిచి ముష్టి ఘామునం బోసి ని
న్నలరించెంగద ప్రత్యహంబును దయాయత్తైకచిత్తంబునన్.

[సవిషాదంబుగ,] ఏమి వినిపించుకొనకయే నిరాకరించినది యిది అహో! పలాశి కకృతజ్ఞత, [చింతించి,] సఖీ !జానకీ ! డోలడిల్లు మూలడిల్లుము.

సీత—[డోలడిల్లి,] ఎట్లు నాయొక్క నేస్తకత్తె త్రిజట యిక్కడ నున్నది?

త్రి—చెలీ ! అకాలమనోహరమయిన యీ నీముఖ రేఖచే నూహించుచున్నాను మనో జ్ఞమైనదాని దేనినో చూచినదాన వని.

సీత—చెలీ ! ఇది యిట్లే. నే నిప్పుడు కలలో గోదావరితీరమునఁ గ్రొత్తగాఁ గట్టబడిన యజ్ఞోపవీతమున్ ఫురుసేత్పురు చేతను, పెల్లదామరరెమ్మ చేతను, గొలువఁబడు నాథునిఁ గనుఁగొంటిని.

త్రి—[సహర్షంబుగ] సఖీ ! వర్ధిల్లెదవు. సుస్వప్నముగద యిది ?

సీ—[నిట్టూర్చి] చెలీ! అతనియందే యొలుకఁబడిన వగవు గలదాన నైన నాకుఁ గల యందు నమ్మిక యెటువంటిది?

త్రి—చెప్పుము. ఎట్లు చింతాస్వప్న మని యెన్నుచున్నావు ?

సీ—అట్లే.

త్రి—కాదు కాదు. అచుంబితముగదా యిది.

సీ—మఱి యేమి యలవడనిది ?

త్రి—ఏది తలఁపఁబడనిదో ?

సీ—ఏది తలఁపఁబడనిదో, అదియు నీజగమునఁ గలదుగదా ? రాముమోముచందురుం జూడనిదగుచును జనకునికూఁతురు మనుచున్నది. అందువల్ల నేల యీ నా యొలుకు నాపెనిమిటిచే నొప్పరికింపఁబడినదానను.

రా—ప్రియురాలా ! నాచిత్తమందు నున్నదాన వయ్యును, ఎత్తెఱఁగున నాచిత్త మెఱుఁగని దాన వవుచున్నావు?

సీ.—కాకున్నఁ, నేమని చేసికంటి భూమిజకపుఁ జందమామయందుఁ గందు నెలకొలు
పుదు? ఇప్పటికిని నాపెనిమిటి నాజాడ నెఱుఁగకున్నాఁ డని తలఁచుచున్నాను.

రా—ప్రియురాలా! ఇపుడు బాగుగ నాలోచించుచున్నావు.

సీ.—క. మొరసెడు నందియయేనిక్, దొర కెఱిఁగింపదు నను మఱివోలఁగ న్దానే
పారసెనో మూఁగతనం బని, యెుదల ననఁగ నేల దయ్యా మొత్తిడి యిడఁగన్.

[తెరలో] ఓ లంకావాసులారా! సావధానుల రగుచుఁ జక్కఁగా నుండుండు.

క. ఎవఁడో పీఁడోకకీశ ప్రవరుండు మహాబలుండు ప్రాకారంబున్
నవలీల దాఁటి లంకం, బ్రవేశముం జేసె మోఁతఁ బడనిపిడుగనన్.

[ఇరువురు వెఱపు నటించుచున్నారు.]

[తెరలో మఱియును.] ఓరోరి లంకావాసులారా! చాలం గ్రాసము చేతను. రాక్షస
రాజకుమారుఁ డక్షుఁడు పీఁడలికుపితుఁ డగుచుఁ దానే తదభిముఖముగ ముఖరథను
ర్ధరుం డగుచు నరుగుచున్నాఁడు.

సీ.—[సత్రాసంబుగ] చెలీ! మఱియుం నేల యీయశోకవనము వణఁకుచున్నది?

త్రి—[సవితర్కంబుగ,]

ఉ. వెన్నెల యెచ్చునెచ్చు వెడవిల్తునియేపున కోపఁజాల కా
పన్నుఁడుత్యక్తలజ్జుఁ డయివచ్చెను రావణుఁ డమ్మచెల్లనిక్
సన్నుతసూర్యవంశసతి సాధ్వని రామనిషణ్ణమానసన్
దిన్నఁగ బుజ్జగించి మది నెవ్వఁలుప న్విపినాభిముఖ్యుఁడై.

[అంతట రావణుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

సీ—[వెఱపుతోఁ బెడమోమిడుకొని కూర్చున్నది.]

రావ—ఓసీ! సీతా!

శా. ప్రద్యుమ్నజ్వరవేదనాపరిపతద్బాష్పప్రతిక్షాళ్యమా
ణద్యుస్త్రీకుచకుంభకుంకుమరజోన్యస్తాపరాధోజ్జ్వలం
బుద్యద్దిగ్గజదంతిదంతశిఖరప్రోల్లేఖవిఖ్యాపిత
ప్రద్యోతోరుజగజ్జయం బిదియె నావక్షంబు నిన్గోరెడున్.

సీ.—[వినమిచేత]నుఱియును రామచంద్రుని మోముచందురునిచే నాకన్దోయినిఁ జల్లఁ
జేయఁగలనఁటే?

త్రి—[జానకింగుఱించి జనాంతికంబుగ] ఓసీతా! ఈప్రకారముగాఁ బ్రలాపించుచున్న
వాని లంకానాథునిని వాకుచే నందాఁక నాదరింపవే.

రా—ఓత్రిజటా! ప్రలాపించుచున్నవాని నని వచించితివి. బాగు.

రావ—చ. నటుసకొనంగ మున్ను మఱి నాతల లున్నవ మొంది. మ్రొక్క న
క్కఱి మెడవాని కేని నతికై దశనుం బెది వంగ దద్ది నా
సెఱతల యిద్ది మ్రొక్కుచును నీకమలాంఘ్రుల గాసి జానకీ
కౌఱబఁగనిన్నుఁగోరుఁ గదుఁ గూర్మిని గొప్పతనంబుఁగాంచవే.

సీ—[సంస్కృతము నాశ్రయించి,]

శ్లో. నిజేపాణౌకృత్వా వకుళలతికాబాలముకుళం
యయోశ్చక్రే గుంజన్మధుపమవతంసం రఘుపతిః
అపీమాః కర్ణౌ మే వచనమిదమాకర్ణ్య నకథం
విశీర్ణాయుక్తం వాం చరితమిదమంతఃకుటిలయోః.

చ. మును దనచేత గుంజదళిపుంజలసద్వకుళోరుకుట్మలం
బుని చె వతంసమై తగఘృకూద్వహూ జైత్రుఁడు వేనియం దవే
విని యుఁను నాదుపీను లిట వీనిదురుక్తిని వీ్రిల వేల యె
ఘ్లుసుగుటిలాంతరంగములు ఫుట్టుచరిత్రమి దౌను యుక్తమే.

రావ—ఓవైదేహీ ! విలోకనమాత్రమునకైన సంతసఱచు నన్ను సంభావింపవే.

సీ—తే. అపుడు నినుఁ గాంచులంకేశు నవనితనయ

రావ—[సహర్షంబుగ] వే జెప్ కాల షేటికి వేఁడె దీప్తు
దానిఁ దెలుపుము నీఁ దెవియేనిఁ జేయు

వసంతతిలకవృత్తము.

మందోదరిన్సతిని మానుసురాజ్యమున్నన్, బొందించు నీదుపదముం బరమాదరానన్
జంద్రానసా బహువచస్సులిఁకేల నీకై, చెందుం దశాననుఁడు స్వీయశిరస్కహానిన్.

సీత—చెలఁగునేని ఖద్యోతరుచిని జలజిని.

రావ—[సక్రోధంబుగ] హా! దోసకారీ ! ప్రొద్దు మెఱుఁగుడుఁబుసపులను సెంత యంత రువో, యంత యంతరమూ రామరావణులకు ? [కత్తి దూసికొని] కావున నీ విపుడు చంపఁబడుదువు.

రా—[సకరుణంబుగ]

శా. హా సీతా యిపు డేక్రియ న్మనెదవే యయ్యో యయో యయ్యయో !
[సగర్వంబుగ]
ఛీ సీ దయ్యము నీదుచేఁత పొరిదుశ్చింత్యంబు క్రూరంబు
[సక్రోధంబుగ]
రా, కాసీపాపుఁడ యోఱులాధముఁడ నిక్కంబోసు నేఁ ద్రుంతు నిన్

[ససంభ్రమంబుగ]

హా సౌమిత్రి యొసంగు విల్విలు మదీయం బీయ దే దివ్వహా.

ల—ఇది యింద్రజాలభ్రాంతి చేత.

రావ—ఈచంద్రహాసాసి సామాన్యముగాదు. మహోగ్రకరవాలము. కాలవ్యాళము. కావున నీవడినే వడినే నీవు రావణభుజాశ్లేష భేషజమును గ్రహింపుము.

సీ—శా. ఓరీరాక్షస మానుమాను ముఱి కీర్తూళిం గదుం బ్రేలె దే
హా రా నాదగు కంఠసీమ నెవఁడే నంటం డోరుం డెప్పుడున్
శ్రీరామోరుభుజాసితోత్పల సుమశ్రీధామదామంబునన్
గ్రూరాత్ముండగు నీకృపాణమున నెట్లాగోల్కొంద మాఁదేటికిన్.

[చంద్రహాసముం గూర్చి]

తే. చంద్రహాసమ శ్రీరామచంద్ర విరహ, హారిభవాస్మత్తయాత్తాబమార్పు మీవు
కాంతిజితశుక్తిభవచూర్ణకమవుదాల్తు, ధారచేతను శీతలవారి నార.

రావ—ఇఁకఁ గాలక్షేప మేల? అందువల్ల దీని కత్తుక నెత్తుటి చేతఁ గాళికను దృప్తిసొందింతును.

—అహాహా!

శా. కఱచుం గట్టడిసైంహికేయుఁడు శశిం గ్రౌర్యంబునం గోఱలన్
నెఱిమంటన్ దవవహ్ని గాల్చెడును జన్నేగంధపుం జెట్టునున్
మొఱకోపీఱిఁడి త్రెంచు నుత్పలసరంబు న్సౌరభోపేతమున్
బెఱుకుంబద్మిని మత్తహస్తి పరహానిం జేయు దుష్టుం డహా.

రావ—[వాలంకించుచు,] ఎవఁడు? ఎవఁడుగా యిక్కడ? నా చేతియందుఁ గపాలపాత్ర మిడవలయును. దేవ దీని కత్తుక నెత్తురు గోరుచున్నానో? [అహ, అశోకవిటపివిటపంబునం గేలుసాచుచున్నాఁడు.]

రా—చ. కువలయదామశోభ నిడిగోకచరించుఁగృపాణ మియ్యెలా
భవగళమందు నిందున నె ప్రబ్బెడుఁజీఁకటి నల్లఁజూడఁగాఁ
దవదను కైవడిన్ జలధిఁ దానె మునింగి యుగంబు సర్వమున్
నవ చెడి ధిర్ధిరం దిరుగు సంస్మృతి దప్పెడు నిప్డు నాకహా.

రావ—[విలోకించి, చమత్కారంబుగ] ఆహా! ఎట్టిది యెవనిదో శస్త్రచ్ఛిన్నమయిన తలయే నాయఱచేత నిడఁబడినది. [సవితర్కంబుగ] మఱి యిది యెవని దవును?

[నిరూపించి] అయ్యో ! చచ్చితి. ఇది యక్షకుమారునియొక్క శిరస్సుగదా ! హృదయమున నునిచికొని,] హా ! వత్సా ! [అని మూర్ఛిల్లి పడుచున్నాఁడు.]

త్రి—దేవా ! ఊఱడిల్లు మూఱడిల్లుము.

రా—[ఊఱడిలి,] ఎవని కిటు లిది వెండియుఁ గావలసినది ? [మిగుల వగచి] సరే ! అదుఁడగపు పల్లునకు. అందువల్ల ముందుగం దానినే ప్రవింతును. [అని నిష్క్రమించుచున్నాఁడు.]

రా—[సహర్షంబుగ,] ఆహా ! విషమే యమృతత్వము నందినది.

ల—ఆహా ! సంవిధానవిశేషముయొక్క చమత్కారము !

త్రి—[సీతను గౌఁగిలించుకొని,] చెలీ ! పుణ్యముచే జీవించుచున్నావు.

సీ—పుణ్యము గానిదానిచే నని చెప్పందగినది.

త్రి—ఎందు కని ?

సీ—ఎట్లు మఱినాకు నపుణ్యముగాదు ? ఎందువలన, రామచంద్రు నెడబాటువలనఁ బొడమిన వేఁకినిఁ బోకడవెట్టుటకై కోరునట్టి నేను జంద్రహాసము వాడరచేతఁ దొలఁగింపఁబడనయితినో ?

త్రి—చెలీ ! ఇట్లు చెప్ప నొప్పదు. "జీవన్ భద్రాణి పశ్యతి" "బ్రదికియుండిన సుఖములఁ బడయవచ్చు" అని, వాక్రుచ్చెదరుగద ?

సీ—దీనిచే నేమి ? ఈ నామేనిని జల్లఁగఁ జేసికొనుటకై నిప్పుం దెమ్ము.

త్రి—పాప ముపశమిల్లుత. ఏమిది యపుణ్యము నుదాహరించుచున్నావు ?

క. హిమకరరుచియుత మరకత, సుమణిమయ మనోజ్ఞపట్టసుందరమందున్
సమలయజరసమునందున్, రమణునియెదయం దణఁతు విరహతాపంబున్.

సీ—ఆసాస లిడు నీనుడికారముచే నేమి? నీ వొక నిప్పురవ్వఁ దెమ్ము. దానిచే నీచెట్టుక్రింద రాలియున్న చిదుగులమంటఁబెట్టి నాకోర్కినిఁ గొనసాగించుకొందును.

త్రి—[పోయి తిరిగివచ్చి] నెచ్చెలీ ! ఇచ్చోటు చిచ్చుదొరకనిది.

రా—బాగు. త్రిజట చతురురాలు.

సీ—[అశోకమును విలోకించి, సంస్కృతముతో.]

శ్లో. కురుసకరుణంచేతః శ్రీమన్నశోకవనస్పతే
ద్రవానకణికామేకాం వామేపురఃప్రకటీకురు,

ననువిరహిణాం నంతాపాయస్ఫుటీ కురుతేథవాక్
నవకిసలయశ్రేణీ వ్యాజాత్కృశానుశిఖావళిమ్.

ఉ. శ్రీమదశోకమా కరుణఁజెందినదాశిఁగఁ జేయుఁచేలఘుక్
నామునుమ్ముందటక్ శిఖకణంబొకఁడేనియుఁనుంపు మింపుగక్
బ్రామిడివెల్లడింతుగదపల్లవపాళికెపంబునం బోలిక్
భీమమహాగ్నికీలతతి జేఁగవియోగిను లెల్ల మల్లడిన్.

ఇప్పుడీ మ్రాఁకుయొక్కకొమ్మ యను చేలిచేత నిప్పుతునుక యిడఁబడియెడి.

రా—[సవిషాదంబుగ.]

తే. అయ్యయ్యయయ్యె యశోకమిదయ్యనయ్యెఁ
గా నశోకంబు నాదుభాగ్యంబుకతన

ల—చాలుఁజాలు భీతిచేత. ఇది తలఁపఁ దగనిదిగద? చెట్టింగలము నొసంగుచున్నదఁట ఇది యెట్టిమాట?

రా— రామవిధివైభవరియుఁ నఁట యేమి యూహ
సేయఁగా నీదువైభ... ...యిదికడేఁచి.

సీ—[ముందు బోయి చైకొనఁ ... ...న్నది.]

రా—చ. హరిహరికంజకోమలము నైకనరారెదు సీతచేతిలో
స్ఫురదరుణోత్పలంబు దగుమొగ్గ యనంగ నెసంగుటొప్పు నీ
కరయఁగ సచ్చరిత్రమది యబ్బెడు నేక్రియఁగృష్ణవర్త్మనా
ధరణిఁబ్రసిద్ధిఁజెందితికదా. సకలాశనయాశ్రయాశుఁడా.

సీ—[చేతఁ దాఁకి సవిషాదంబుగ] అక్కటా! నాయొక్క యపుణ్యపరిణామము! దాననే యగ్నియుం జల్లఁగానయ్యె. అయ్యో! ఇయ్యది యుంగలపుఁ దునుకగాదు. మఱి మానికమా?

త్రి—ఎట్టు భాగ్యవంతుల కన్నిరయును రత్నమగుచున్నదన్న ప్రవాదము. సత్యమే యయ్యెను?

సీ—[కైకొని,] ఓసీ! ఇది, స్వామియైన రామభద్రుని ముద్రిక. [దానిగుఱించి కన్నీరు నించి సంస్కృతముతో.]

శ్లో. యూ శైశవాదథిమనోరమ రామచంద్ర
హస్తాంగుళిప్రణయినీ సుభగా సువృత్తా,

అన్వేషసా జనకరాజసుతా కథన్ను
లంకాముపాగతవతీ మణిముద్రికేత్వమ్.

ఆ. చిన్ననాఁటనుండి శ్రీరామచంద్రుని
కేలిప్రేలుపట్టి క్రాలె నీవు
వేఱు సీత యొసంగ విసుగవె ట్రేలంకఁ
బొందినాఁడు వత్సముద్రికయిపుడు.

[కంఠమునం గరాంగుళికిసలయముచే లాలించుచు]

ఓసీ! రతనపు ముద్దుటుంగరమా! కుశలమా, లక్ష్మణునితోఁడఁ గూడుకొనియుండు శ్రీరామచరణములకు?

హనుమంతుఁడు—[తెరచీరఁ దొలఁగఁ దీసికొని ప్రవేశించి,] కుశలము. దేవీ! కుశలము.

సీ—అమృతముఖా! ఎవఁడవు నీవు?

మ. విను తారాపతి కేను సేవకుఁడ భావింపంగ శ్రీరామభ
ద్రునికి న్దూతను ప్రాణదేవునికిఁ బుత్రుండన్ హనూమంతుఁ డం
ద్రు వనున్ లోకులు సిన్నుఁ జంప దశకంఠుం డేగుదేరంగఁ ద
[illegible] స్వీత[illegible]ముం బార్కొల్పితిం జిన్నఁగన్.

ర—[illegible] నాభాగధేయముయొక్క చెద్దు!

ల—ఆహా! సంవిధానముయొక్క చమత్కారము!

సీ—ఓయి భద్రముఖా! మఱి యేతఁడీ తారాపతి?

హ—తే. శౌర్యనిధియైనవాలికి శాత్రవుండు
లోకబాంధవుఁ డైనసూర్యునికి సుతుఁడు
రామపాదాబ్జములకు పరానురక్తి
సమతిసుగ్రీవుఁడను కపిచక్రవర్తి.

సీ—మఱి యెవనిచేత మానుసులకుఁ గోఁతులకు నిటువంటి చెలిమి కావింపఁబడినది?

హ—రామబాణము చేత నే.

తే. వాలి కెడఁబడె స్వర్లోకబహుళవైభ
వంబు మొదటను బిమ్మట వాలిదైన
తారతోఁడుతఁ దన్మహోదారరత్న
మకుట మర్పిత మితనికి మహితచరిత.

సీ—మందభాగ్యురాలనైన నానిమిత్తమునం దుర్బలుం డై నాండా యేమి యిప్పుడు రఘునాథుండు ? అదంతయుం జెప్పుము.

హ—అది యేమన నేమని చెప్పుదును ? ఇప్పుడే.

క. ఒగి బహుళపక్షశశివలె, రఘునాథుండు కృశతంగాంచుం బ్రతిదినమందున్

సీ—అయ్యో ! అయ్యో !

హ— తగుదనని నవలయిదృ్యతి, యగపడునసుభావము క్రియందరి తెలుపుగన్.

సీ—ఇప్పుడేమో తేజుంగొనుచున్నాను.

హ—ఓదేవి ! దేవుని చేత నీకుం దెలుపు మని పంపంబడిన సందేశమంతయుం వినుము.

చ. అమృతకరుండు చండకరుం డంబుధరుండు దవానలుండు స
ద్విమలసరిత్సమీరణము భీమఫణిశ్వసనానిలంబు గా
నమరెడువల్లి బల్లెముగనాం గువలాటవి యీంటెకూటువో
సుముఖిరో నీవియోగమునం జొప్పడె నాకు జగంబు వింతగన్.

మఱియును,

చ. ఎవనికిం జెప్పి యిప్పాలము నే నెడంబాయుదు నెంజెలిం జెలీ
[illegible] ద్దుఃఖయొప్పెక [illegible] బల్లి [illegible]
[illegible]
బవ్వంగి[illegible] నాము [illegible] నే సు [illegible]న్.

సీ—[సిగ్గు నభినయించుచున్నది.]

త్రి—సఖీ ! నీవును రఘుపతికి నేదేని సందేశమును గుఱుతును అందింపుము.

సీ—ఇదే నాప్రతిసందేశము. వారక కారుచున్న కన్నీటి సెలయేటిచేం గలిగిన దయుఁ్యను నా మాడ్కి నీయొక్క నెమ్మొగమ్ము పోయగ మ్మను నీ రానంగోరుచున్నది. [చూడామణిం దీసికొని హనుమంతుని చేతియందు నిడుచున్నది.] ఓతండ్రూనికమా !

క. రక్కసునిచూడ్కి దగులుట, మిక్కిలిముఱికియయినట్టి మేనిం గడిగికొ
మ్మక్కఱరామునిదయి తగు, చక్కనికాల్గోరిడాలు జక్కరనీటన్.

హ—దేవి ! సెలవిమ్ము. రామచంద్రచరణ సందర్శనోత్కంఠ నన్నుం ద్వరపెట్టుచున్నది.

సీ—[కన్నీటితోడను, డగ్గుత్తికతోను.] ఓయీ ! నెపములేని యనుంగువగు నీవు పోవ, మఱియును నాకు నెవండు తెలుపంగలండు రాఘవుని సుద్ది ?

హ—దేవేరీ ! దైవముచే సంసృ్కతిం జెందినవాండనై తిని. దేవునిచేత దేవికి సందిష్ట మయ్యెం గద ?

వసంతతిలకావృత్తము.

చింతిల్ల కుల్లసిలు సీతరొ మత్ప్రవృత్తిక్
సంతోష మొందఁగను జక్కఁగఁ జెల్పు నీకున్
స్వాంతా ప్తలక్ష్మణుసజ్యాసనము ల్పరద్వి
ట్కాంతాళియేడ్పులును గ్రందుగఁ గల్గితోడ్తోన్.

[తెరలో,] ఆ. ఎట్లొ రాజపుత్రు హింసించ యత్నుని
వానరాపశదుఁడ పాశె బెటకు
నిన్ను మన్నిగొనఁగ నెన్నురావణునాజ్ఞ
నింద్రజిత్తు కార్ముకేంద్ర మూని.

హ—దేవేరీ! కృతకృత్యుఁడనైతిని. ఇఁక నన్ను దాఁచుకొనక ప్రకటించుకొనియెదను. కావున నిదిగో నమస్కరించుచున్నాను. సెలవు దీసికొనుచున్నాను.

సీ—ఓయీ! ఊర్పువేల్పుకొడుకా! బడలికలేకయే యీచెదురాకాసిన్సంద్రముం దాటుము.

హ—దేవియొక్క యీప్రసాద మాదలఁ దాల్చుచున్నాను. [అని నిష్క్రమించుచున్నాఁడు.]

సీ—చెలీ! మజ్జడా! నింగి దృష్టినై వీనినదపడియంతయుం గనుంగొనుము.

త్రి—ఇట్లగుఁగాక. [అని నిష్క్రమించెను.]

[తెరలో,]

శా. వీరుం డీతఁడు మేఘనాదప్రహితస్ఫీతాస్త్రముల్ ద్రుంగెడున్

[అందఱును హర్షమును బ్రకటీకరించుచున్నారు.]

[మఱి తెరలో]

ఘోరేంద్రారికిఁ జిక్కి బద్ధుఁడయియుండుం దోఁకఁ గాల్పంబడెన్

[అందఱు విషాదమును వ్యక్తీకరించుచున్నారు.]

[మఱియుఁ దెరలో,]

ఘోరజ్వాలలచేతఁ గాల్చు నహహా పొల్పేదఁగా లంక వీడు

[అందఱు హర్ష విషాదముల నభినయించుచున్నారు.]

[మఱియొకసు తెరలో,]

ఓరా వీఁడలయందు వార్ధిజలమం దార్చున్ స్వవాలాగ్నినిన్.

[అంతయును మహానంద మొందుచున్నారు.]

[మఱిం తెరలో]

అహా! అహా! అహాహా! ఆశ్చర్యమాశ్చర్యము!!!

మ. పొడపుంగుబ్బలినుండి సూర్యుఁడు నభంబుందాఁటున ట్లిప్పుడి
క్కడవేలాగమునుండి దాఁటెడు నహా గంభీరమంభోనిధిన్
గడువేగంబునఁ బుట్టు గాలివలనం గాండంబు లిట్టట్టువో
నడుచక్కిం గనుపట్టుఁ బాపనొర యెన్నంబోల్చు సామీరియున్.

సీ—[తెరవంకఁజూచి] చెలీ! త్రిజటా! పుడమిని డిగితివి. కాన మేలు దెలుపుదాన
వైన నీమేనిం గౌఁగిలించుకొంచున్నాను. [అని, నిష్క్రమించెను.]

రా—ప్రియురాలా! నన్నుం దిలకింపుమీ.

ల—ఏమిది? లంకావృత్తాంతము ననుకరించినదియై విద్యాధరవిరచితమైన మహేంద్ర
జాలమునందు, మఱిమఱి భ్రమించుచున్నావు.

రా—భాగ్యముచేత మనచేత స్వవిక్రమ కథన విముఖుండయిన హనుమంతుని చరిత్ర
రహస్య మెఱుఁగఁబడినది.

[తెరలో] ఓరఘునాథా! ఇతఁడుసుమీ,

తే. అతిమదోద్ధతు దశకంఠు నడలఁజేసి
మధువనంబున బహుఫలమధువు లాని
వచ్చుచున్నాఁడు త్వత్పదపద్మములను
గనఁగ నంగదముఖులతో మనహనుమయు.

రా—వింటివా? అబ్బాయీ! లక్ష్మణా! కావున నీవు రమ్ము. కృతకృత్యుఁడయిన హను
మంతుని నెదుర్కొందము.

[అని యందఱు నిష్క్రమించుచున్నారు.]

ఇది, ఆంధ్రీకృత ప్రసన్నరాఘవ నాటకమునందు, షష్ఠాంకము.

ఆంధ్ర ప్రసన్నరాఘవ నాటకము

సప్తమాంకము

[అంతట బులస్త్యశిష్యుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

[చుట్టుఁజూచి] సన్నివేశమరయనివాఁడనైతిని. ఆగనియి ల్లెదియని యెవని నడుగుదును? [వెండియు విలోకించి] వీఁడేల లంకేశమహామహుఁడును, మహాసంత్రియునగు మాల్యవంతుని పరిచారకుఁడు కరాళకుఁ డీడనే యున్నాఁడు? [దగ్గరగా,] సఖుఁడా! కరాళకుఁడా! [ఇటుఁ బ్రవేశించి,]

కరాళకుఁడు—మునీ! నమస్కరించుచున్నాను.

ముని—ఇష్టసిద్ధిఁ జెందుము. విభీషణభవనమును నాకుఁ దెలుపుము.

కరా—అంచేమి?

ముని—ఏదో యొకసందేశము విభీషణుని కందింప భగవంతుఁడైన పులస్త్యునిచే నేనాజ్ఞాపింపఁబడినాను.

కరా—ఇప్పు డిక్కడ విభీషణుఁడు లేఁడు.

ముని—ఎందువల్ల?

కరా—ఒకప్పుడు మ్రొక్కుచున్న విభీషణునియొక్క చేతినుండి, వ్రాయఁబడిన యొక పత్రమును లంకేశ్వరుఁడు సకౌతుకంబుగాఁ గైకొని వినోదంబుగాఁ జదివెను.

తే. అభ్యుదయసిద్ధిఁ దమకెప్డు నర్థిఁ గోరు
సుజను లనురాగమున నొందుఁ జూడరుగద
చవితినాఁటి శశాంకలేఖనలెఁ దలఁచి
పరసతీఫాలపట్టికఁ బరఁగినఁ గడు.

ముని—ఆహా! ప్రభువగు విభీషణునియొక్క విజ్ఞాపనాచాతురి. తరువాతఁ దర్వాత.

కరా—అటుపిమ్మట లంకేశ్వరునిచేత సహాసంబుగఁ జెప్పఁబడియెను. సరే, ఎవఁడో యొక పిఱికివాఁడు చెప్పిన దిది. ఇది ప్రసిద్ధమేగదా?

ఆ. కొఱలు పరవనితల కుచకుంభములయందు
ఘోరవైరి కుంభికుంభములను
బడవు రక్తిశక్తిఁ బరమభీరువు లవి
దృష్టులును బృషత్కవృష్టులు మఱి.

ముని—అహా! లోకముయొక్క నిజచిత్తవృత్తి భూమికానుసారములు వాక్చిత్రములు! తరువాత.

కరా—అంతట, సప్రణయకోపవిహాసుం డగుచు విభీషణుండు లంకేశ్వరునికిఁ జెప్పుచున్నాఁడు.

చ. శివునిశిఖాస్రజం బయిన సింధువును న్నిరసించుచులీలమై
నెవడినకీర్తి యెవ్వనిపెయే కడుగుం దన లన్న గోదలన్
దవిలితి పట్టివాఁడ వెటు ధాత్రితనూభవపై నయో యిదే
యయువు బులస్త్యసంతతి యశోబ్జునికిం దగనట్టి కం దిఁకన్.

ముని—పిమ్మటఁ బిమ్మట.

కరా— పిమ్మట.

తే. రోషభీషణపాటలలోలదృష్టి, గర్వమున నెత్తఁబడినట్టి ఖడ్గముష్టిఁ
బొనరురావణుచే వంశభూషణుండు, బెగడ కెదఁ దన్నఁబడెను విభీషణుండు.

ముని—[విహసించి,]

తే. అరయఁ గ్రోధాంధుఁడైన దశాస్యుచేత, ననయకవచుం డయిన విభీషణుఁడు గాఁడు
పాదతాడితుఁ డాత్మీయభద్రమూర్తి, తన్నఁబడె నంచుఁ దలఁచుట దగును మిగుల.

అది చెప్పుము. మఱి యిప్పుడు విభీషణుఁ డెక్కడ నున్నాఁడు?

కరా—సరే. రాముని నే యాశ్రయించి యున్నాఁడు.

ముని—[తనలో] ఐనన్, పులస్త్యసంసేశరహస్యమును విభీషణుఁడు ముందే యనుష్ఠించె. [ప్రకాశముగ] మఱి యిపుడు నీ వేమి యొనరించుటకుఁ బ్రయత్నించుచున్నావు?

కరా—జానకీవిరహవిహ్వలుండగు లంకానాథుని మనోవినోదముకొఱకు నెవఁడో యొక చిత్రకారుఁడు రచియించినది యీ చిత్రపటము తద్గోచరముగాఁ గావింప సమర్థుఁడగు నొకానొకనిచేత నియ్యవలసిన దిచ్చిత్రపట మని, మాల్యవంతునిచే నాజ్ఞాపింపఁబడితిని.

ముని—[సకౌతుకంబుగ] శత్రువు సమీపించియుండ, మహామంత్రియగు మాల్యవంతుని దిదెట్టియుపచారము! సరే. ప్రకృతోచిత మే. ఇది యేదో కాఁగలదు. [తెరలో]

శా. ఓరీ నూఱుము చంద్రమశ్శిలపయిన్ బ్రోత్సాహివై చందనం
బోరీ కూర్పుము చామరంబుఁ గడు నే ర్పొప్పంగఁ జంద్రాంశులన్
సారోదారమృణాళతంతుతతిచే జానొందఁ బద్మచ్ఛద
స్ఫారాబ్బిందువులన్ రచింపు సుమణిస్రగ్వర్య మోరీ వెసన్.

ముని—[సోపహాసంబుగ, తనలో] లంకేశ్వరున కీశీతోపచారము కర్కశముగాఁ గాఁగల

దని శంకించుచున్నాను. విరహసంతప్తుఁడైన లంకేశ్వరునికి శీతోపచారార్థముగా నిశా
చరు లేల నియోగింపఁబడుచున్నారు ?

కరా—ఖేచరులును. ఇప్పుడు గదా !

మ. అమృతాంశుండు కరంబులం బులిమెడుక్ హర్షంబుగం గంధముం
గొమరొందంగను దాళవృంతకలనం గూర్చు న్వసంతానిలుం
డమరం గంజదళాళిఁ దల్పమును నొయ్యం జల్పునద్దేవుఁ డీ
క్రమమారం గొలువంబడు న్సురలచే లంకేశ్వరుం డిప్పుడిన్.

ముని—ఔరా ! వదరుఁబోతులయొక్క వాగాడంబరసారస్యము !

కరా—[తెరదిక్కు చూచి,] ప్రహస్తుఁ డేల రాజద్వారమును జేరుచున్నాఁడు ? అందు
నలనం జిత్రపట మీతనిచేతి కిత్తును. నీవును పొమ్ము. [అని నిష్క్రాంతులైరి.]

ఇద్ది శుద్ధవిష్కంభము.

[అంతట రావణుఁడు ప్రవేశించుచున్నాఁడు. చిత్రపటహస్తుఁడయిన ప్రహస్తుఁడును.]

రావ—[తనలో]

తే. అకట రాజల్లలాటఫలకసుముఖర, కాంచికాగుణకేశపక్షయుం నగుచును
మారనారాచయష్టి నామానసమునఁ, దూఱినది యది నేఁ జేయుదు నిఁక నేమి ?

[విమర్శించి,] అహా ! ఎట్లిప్పుడు మలినవేషమును బొందినదయ్యెను, జనస్థానమందు
నున్నదానివలె జానకిని సమంచితరూపఁగానే కాంచుచున్నాను ?

[విమర్శించి,] కానిచేనియు,

ఆ. మ్రింగి యొల్లరుచుల మించిమించినయన, కాంతు లెంతయేని గ్రమ్మియున్న
జానమీఁఱునెన్నె శశిరేఖ ధూసర, యయ్యు వేడ్కఁజూడ్కి నాఁచికొనదె.

ప్రహస్తుఁడు—[చిత్రపటమును విప్పి] దేవా ! ఈ చిత్రపటమును వినోదార్థముగా
విలోకింపుము.

రావ—ఏ మిందు వ్రాయఁబడినది ?

ప్ర—ఇంతవఱ కిది, తిమితిమింగిల వాలాహతి కపిశ సలిలకలభ కోలాహల లోన్నిద్రము
సముద్రము.

రావ—ఇది యేమి ? రత్నాకరమున కుత్తరమున తాపించభఘండాఖండలధనుస్సహస్రము
ననుసరించి, గగనమును గపిశముగఁ గావించుచున్నది ?

ప్ర—ఇది, యాసుగ్రీవపాలితము కపిబలము.

రావ—[నవ్వి,] ఓయి ! వాలిపాలిత మని వాకొనఁదగినది. దీన నేమి గాఁగలదు? మఱి
ప్రకృతి లలితులైన యీయిరువు రెవరు జడదారులు ?

ప్ర—ఈయిరువు రారామలక్ష్మణులు. ఈయిర్వురలో నగ్రజుని చేత సుగ్రీవాధీనముగా నొనరింపఁబడినది వానరబలము.

రావ—[వినకయే] ఓయీ! వీఁ డేఁడు, చిలుకుటచేఁ గలిగిన యలలచాలుచే దవ్వుగఁ ద్రోయఁబడి కపర్దికపర్దారోహ కుతూహలుండగు చందురునిచందంబున మిక్కిలి చిక్కినమేను గలిగినవాఁ డగుచుఁ దీరముచేరువ నత్తి యత్తమిల్లియున్నాఁడు?

ప్ర—వీఁడు దర్భశయనుండు, లంకాగమనకౌతుకి, నిజకులగురుని సాగరుని నుపచరించుచున్నాఁడు రాముఁడు.

రావ—ఎట్లు వీఁ డీవిధమున నే, జానకీలాభకౌతుకి, నన్నును నుపచరింపఁగలఁడు?

ప్ర—ఈకడ విలోకింపవలయును. వీఁడు, క్రుద్ధరాఘవకోదండ ముక్త కాండ పాత కాతర తరళ తిమి మకర పరివారుండు పారావారుండు.

రావ—ఓయీ! వీరు వీరిరువురు కృతాంజలులు వానరభటుల చేత సాదరంబుగ పెద్దముని యొద్దికిఁ గొనిపోఁబడుచున్నారు?

ప్ర—వీఁ డింతవఱకు సముద్రుఁడు. ఇతఁడో, దేవరయొక్క తమ్ముఁడు, [అని యర్ధోక్తి చెప్పఁబడఁగ,] బాంధవవిరోధియైన వీనియొక్క పేరు వక్కాణింప నేల? [అని, మిన్నకున్నాఁడు.]

రావ—వీఁ డేమి విభీషణుఁడా? నావిరోధముచే రాము నాశ్రయించుచున్నాఁడు. కానీ!

క. సకలనిశాచరమాళి, ప్రకటమణిప్రపూజితాంఘ్రిపద్ముండగు నే
నిఁక రావణసందర్శన, మకుటిలముగఁ జేయ నర్హుఁ డగు నే వీఁడున్.

ప్ర—[స్వగతంబుగ] ఇది సత్యమే.

రావ—[సకౌతుకంబుగ] మఱి యిది యేమి యక్షరావళిద్వంద్వము?

ప్ర—సముద్రవిభీషణులంగూర్చి లక్ష్మణునియొక్క వాక్యద్వయ మిదిగద.

రావ—ఇందొకటి చదువుము.

ప్ర—[చదువుచున్నాఁడు.]

మ. విడుమీ త్రాసము నోసముద్రుఁడ కడుఁ జేరాముక్రోధాగ్నిఁ ద్రా
వెడుబందీకృతదేవసుందరుల పై పెంపొందుకన్నీళ్ల నే
యెడరు న్నీమకరీగణం బితనివో నమ్ము ల్దశాస్యాంగనో
జ్జ్వలగండస్థలపత్రభంగమకరీసంహారమే చేసెడున్.

రావ—అన్యముం జదువుము.

ప్ర—[చదువుచున్నాఁడు.]

మ. ఆదరం జేయుటచే శిరోనతిని రక్షాపేక్షచేఁ జేరుటన్
గడునాన్నృణ్యముగా విభీషణుని లంకన్ రాజుగాఁ జేయు రా
ముఁ డితం డిప్పుడె యీనరేశునిభుజంబుల్ ప్రాతిభావ్యాఢ్యముల్
పుడమిన్ సూర్యజరాజ్యదంబు లిట మేము న్వాస్థులై యుందు నూ.

రావ—[వినకయే] కానీ. మఱియేమిది యబ్ధిమధ్యమునఁ గానఁబడుచున్నది ?

ప్ర—శ్రీరామయశఃప్రశస్తిరచనాప్రబంధము, సేతుబంధము.

రావ—ఆహా ! చిత్రకారుని చాతురి. ఎందువలన నిది యసత్యమయ్యును సత్యమువలెఁ జూపెను.

ప్ర—[స్వ] ఎట్లిపుడును స్వామి కళీకసంభావన ? [తెరయందుఁ గలకలము.]

రావ—ఓయీ ! ఇదేమి కోలాహలము ?

ప్ర—క. ఇది రామచమూచరులగు, సుదర్శకపికుంజరులది సౌరిదిగ నవనీ
రదములగర్జనమువలెన్, గదిసెనుగోలాహలంబు గడుభేదిదముగన్.

అందువలన శంకింపం దగినది. మఱి మాఱుసేఁత సేయందగినది.

రావ—ఆ ! ఏమి యిట శంకితవ్యము ? ప్రతీకారము సేయఁదగినది ఇందుచేఁ గద ?

తే. కపులకోలాహలంబుచేఁ గాంచునాదు, మది ముదంబునె యెంతయుం మానసీయ
మైనమందోదరీనూపురాస్తమణుల, శింజితముఁ బోవలెం జాల మంజులముగ.

మందోదరి—[ప్రవేశించి,] అయ్యాపుత్తునకు జేజే.

రావ—ఓసి ప్రియా ! ఇట నిట.

మం—[ముందు వచ్చి, యథోచితముగఁ గూర్చుండి,] క్రిందు చూచుచున్నది.

రావ—తే. వెలయుం భుగ్నాలకను స్మితవిజితచంద్ర, లోకమూలోకమాత్రవశీకృతభువ
లయము నీమొగ మిపి సురలకు నవిష్మ్య, మింతి ననుఁబోలె నూరక యెంతు వేల?

ప్ర—దేవరా! వానరసేనాకలకలమును జింతించుచున్నదివోలె దేవేరి యధరీకృతముఖగా నగుచున్న దని యెన్నుచున్నాను.

రావ—ఆహా ! ఇది యేమి చింతావిషయము ? ఓసి ప్రియురాలా !

రత్నావళి. ఇది యంగదభుజలతనీలాలక - యిద్ధ లసత్తారకముదహా
సవయితచారునయన తారాపతి - సన్ముఖవానరసేనయగున్
ముదితవలెన్నాముందట దర్పము - మొనయించవ్వలఁతిగ నెటుతోఁ
గదియించుచునున్నదిదైన నిటం - గందర్పునిదర్పము నాకున్.

మం—వేఱుశతమును గలదు. ఇపుడుగద, దేవరకు నకినముఁ జూడఁ గొండసిగరమున నెలకొనియుండు బోయపల్లెకు నాపనికత్తె నాచేఁ బనుపఁబడెను. అదియుం నక్కడ

నొక్క గుడిసెదండ నుండు సింగపుఁగొదమను బుజ్జగించుచున్న యొకబోయతయొక్క యీపలుక్కు విన్నది.

రావ—ఏమది ?

మం—క. నాగపతిపరిఘవంబున, నేగాకుముఖర్వగర్వనిర్వ్యూఢుండ పీ
చోఁ గవిసె శరభనందనుఁ, డీగిరినికటంబునను మృగేంద్రుఁడ వినుమా.

[శ్లేష మనుసరించి, మఱి కాయం.]

క. నాకపతిపరిభవంబున, నేకాకుముఖర్వగర్వనిర్వ్యూఢుండ పీ
పీకడ దశరథనందనుఁ, డీకుధరనికటమునందు నేఁచు న్వినుమా.

రావ—ఇందిది యేమి విషాదస్థానము ? ఇది మావిషయమం దుదాసీనము.

ప్ర—దేవా ! ఇది వేఱువిధమున నెఱుఁగఁబడినదే.

రావ—ఆ ! ఇది యేమి, దశకంఠునియందును శకునవిచారగోచరత.

[తెరలో,]

శా. స్ఫారాస్ఫాలితరామలక్ష్మణధనుర్జ్యావల్లరీఝల్లరీ
ప్రారబ్ధధ్వనితప్రరూఢపులకప్రాగ్భారనీరంధ్రితుల్
సైర్వరప్రోత్పతదిద్ధకీశకదళీచంచత్కృపాణాంచలో
దారస్ఫూర్జితదోర్బలైకచపలు ల్దర్పింత్రు రాత్రించరుల్.

రావ—ఇప్పుడు నిశాచరవిజయోత్తరము, సమరము.

[మఱియుఁ దెరలో] ఇది.

తే. రఘుపతికి మ్రోల నున్నమర్కటసువీర, సేనయొ మునిండిపండుడా ల్గా నెఱుపగు
మొగ మొనరఁ బ్రాగురా కాసిమొనలపిండుఁ, భ్రాతరాదిత్యుడు చిత మోవ్రాతము నన.

రావ—ఆ ! మర్కటములచే నెట్లుంత్కంఠితము ? ఎవఁడురా ఇక్కడ ?

చ. ఒనరి బి మున్విని ద్రుని బలోద్ధతు పీసనిఁ గుంభకర్ణునిన్
బనుపవలెన్మహోద్భుతసుఖండనముం బచరింప రాముతో
ననుపవలెం జితేంద్రుని మహామహులశూరుని మేఘనాథునిన్
ఘనకదనంబు సల్పఁగను గ్రచ్చఱ లక్ష్మణుతోడఁ జెచ్చెరన్.

[తెరలో] దేవరా ! భవదభిప్రాయాభిజ్ఞుఁడైన మాల్యవన్మంత్రిచేత ముందే యిది సమకూర్పంబడియెను. ఇప్పుడు గద !

క. రామునితో దుర్భరసంగ్రామం బొనరించుఁ గుంభకర్ణుఁడు కడిమిన్
సౌమిత్రితోడఁ బోరెడు, ధీమంతుం డింద్రజిత్తు దివ్యులు బెగడన్.

[వెండియుఁ జెరలోఁ]

మ. తనదంష్ట్రాశను లన్మహాకపులు శుద్ధప్రాయులై రూపఱన్
దనరారాచసువృష్టి మర్కటమహాదావాగ్నులై యాఱఁగన్
ఘనవీరుం డగుకుంభకర్ణుఁడును మేఘధ్వానుఁడౌ నింద్రజి
త్తును దగ్ధాశరథిప్రయాస్త్రశిఖియందు న్మిడుతలై రక్కటా.

[మందోదరీరావణులు మూర్ఛిల్లిరి.]

ప్ర—దేవా ! ఊఱడిల్లు మూఱడిల్లుము.

రావ—[ఊఱడిల్లి.] దేవీ ! ఊఱడిల్లు మూఱడిల్లుము.

మం—[ఊఱడిల్లి,] అయ్యపుత్త్రుఁడు కాపాడవలెను. నేనెవ్వగచీఁకటి న్మునిఁగియున్నాను. కాన నన్ను లేవనెత్తవలయు నయ్యపుత్త్రుఁడు.

రావ—చాలుఁ గాతరతచేత, ఈచంద్రహాసచంద్రుఁడే నిన్ను న్నెంజెలిచీఁకటినుండి లేవనెత్తుచున్నాఁడుగా ? [కత్తి దూసికొని] నాయ దీయది గద ?

తే. ఛిన్నభిన్నంబులౌ మరుత్సింధురోరు, కుంభకూటకవిచకిలగుణమనోజ్ఞ
మాహవోత్కంఠితాభ్రచరాత్ములకును, జంద్రహాసమున్మీలనసన్మద మిడు.

[అని, ప్రహస్తునితోఁడఁగూడ నిష్క్రమించెను.]

మం—అందువలననే యేమో, పోరిపేరిమి యబ్బురమున నిబ్బరమయిన కనులుగలిగిన విజ్జాదరులజంట, యేమేమో మంతనమాడుచుఁ జూడఁబడియెడి. అందుచే నేదో పెనుగలని పెనుపు వెలయుచున్న దని యెన్నెద. కాననే, అయ్యపుత్త్రునకు గెలుపు గలుగ నాయిలువేల్పులఁ గొలువ నరిగెదను. [అని, నిష్క్రమించెను.]

[అంతట, విద్యాధర మిథునము ప్రవేశించుచున్నది.]

విద్యాధరుఁడు—ప్రియురాలా ! ఆలోకింపుము.

మ. రణముక్తాసువులైనరాక్షసులు వీరశ్రీయుతు లాస్వర్గ్యసం
దును బెంపొందఁగ జొత్తు రంబుజమునందుం దుష్మైవల్పంజనాఁ
గ నీఁక నీరలచేత భిన్నమయి యాకాశోరుకుంజంబునం
దును భిన్నంబయినట్టి తెట్టియ యనం దోఁచుం దినేడ్బింబమున్.

విద్యాధరి—ప్రియుఁడా! వీఁ డేఁడు కలను జలపు వేడుకఁబొడమిన గగ్గుపు మొగ్గలఁగల వాఁడు, పండినబుజముపిండడవివాఁడు. కొమ్మద్రిమ్మరి దండున కెదురుగ నరుగుదెంచుచున్నాఁడు ?

వి...రుఁడు—వీఁడు, బంధువధామర్షదుర్ధరుండు, దశకంధరుండు.

వి...రి—మఱి వీఁ డెవఁడు? ఇప్పుడు కాటుకకొండవలె నుండువాఁడు? గరుడిమానికము వంటివాఁడు, వీని కెదురుపడుచున్నాఁడు ?

వి...రుఁడు—ప్రియా ! విచిత్రజన్యశీలుఁడు, వీఁడు నీలుఁడు. మఱి యచ్చెరియముగ, చూడు చూడు.

ఆ. నీలుఁ జేసినట్టి నీలాద్రిశిఖరంబు, దపుల వక్షమునను దశముఖుండు
తలఁచుఁ దరుణి వేయఁ దనకు నీలోత్పలం, బగుచుఁ దప్పలంబు నగునె యొంచ.

[మఱి సకౌతుకంబుగ,] చూడుచూడు.

శా. నీలుం డీతఁడు పంక్తివక్త్రకరసన్నిరేఖవాంకంబునన్
రోలంబంబువిధంబునం బరఁగెడున్ బోల్చన్న జొక్కం దహో
నీలుండుం దశకంఠమౌళిలపయిన్నీలాశ్మలీలాఘ్యుఁడై
పోలుంగా తిమికిం దిమింగిల మనం బుట్టెం గడుం జిట్టలున్.

వి...రి—చూడుచూడు. వీఁడెవఁడో, రాకాసితేని కెదురుగవచ్చుచున్నాఁడు.

వి...రుఁడు—వీఁడు స్వామిపక్షపాతి, విభీషణుఁడు. [మఱి సవిషాదంబుగ] అహాహా !

క. ఏయది విభీషణునిపై, నాయెఁ బ్రయుక్తంబుశక్తి యద్దశముఖుచే

వి...రి—పిమ్మట నేమి ?

వి...రుఁడు—ఆయది ప్రియవలె నెదపై, నోయనలక్ష్మణునిచేత నొగిఁ దాల్పఁబడెన్.

వి...రి—హా ! హతనైతి. దైవముచేత.

వి...రుఁడు—[సవిషాదహర్షంబుగ] అయ్యో !

మ. పోరి వర్షించి మహాశుగంబులను దృప్తుండౌ దశగ్రీవుపైఁ
దరువాతం బహుళాస్త్రలంకగతసంత్యక్తాత్మసౌమిత్రిపై
వరహర్షోరుశుగాత్ములం గపులఁ దోఁపం జేసి రాముండు శ్రీ
హరి శ్యామాంగుఁడు పొల్చి వీరకరుణవ్యామిశ్రుఁడై చూడుమా.

వి...రి—[సహర్షంబుగ,] చూడుచూడు. రామునారసములగములచేఁ జీల్పఁబడు వాఁడగుచు పోవుచున్నాఁడు, పదిమొగముల రక్కసుఁడు.

[తెరలో]

తే. వత్స లక్ష్మణ యంబకాబ్జములఁ దెఱవు, మయ్య యువ్వెత్తుగ సమస్తమస్తమయ్యె
భాగ్యమర్కకులమునకు బ్రదిమి రామునకును నయనాంజనం బూర్మిళకును నకట.

వి...రుఁడు—సోదరశోకకాతరుఁడగు రామచంద్రుని విలాప మిది. [మఱి తెరలో] ఓ స్వామీ ! ఊఱడిల్లు మూఱడిల్లుము.

వి...రి—ఎట్లు ప్రొద్దునోమరునిచే రామచంద్రుఁ డూఱడింపఁబడుచున్నాఁడు? అందువల్ల నేమి యిప్పుడు నుడువఁగలఁడు ?

[తెరలో] చెలికాఁడా! సుగ్రీవుఁడా! నే నెట్లూఱడిల్లుదు?

క. ఓరాఘవులారా యను, సారవచస్సుధను బ్రాఁగి సంయమితతిచే
నోరాఘవ యనుపదవిష, మేరీతిగా రామహతకుఁ డింకం ద్రావున్.

ఇంతేకాదు.

ఉ. మాపినతల్లికాళ్లకు నమస్కరణంబు నొనర్చునప్డు నే
సైఁపను నెట్లు నా కెలన జాఁగెడునిష్ఠురదృష్టి నయ్యయో
పాపము శాంతమాత మనవాంఛయుఁ గల్గినఁ గర్కశాత్ముఁడే
నీపినతమ్మునిం దొఱఁగి యేగఁ డయోధ్యకు రాముఁ డెప్పుడున్.

వి...రుఁడు—అహహా! కరుణైకార్ణవము క్రమ్ముచున్నది. [ఎంతయుఁ జింతిల్లి] ఐన నేమాయె ఇక్కడ నేమో యొక్క ప్రతికార మగును. అటుగానియెడఁ బ్రతీకార మేది? అట్లేని? విధి విపరీతము.

వి...రి—హా! హా! మిగుల బెగడుఁగొలుపుపని చూడుచూడు. ఈ క్రోతియును బదితలల రక్కసునిచేఁ జేయఁబడిన సంధానము గొండసిగరముం గైకొనుచు రాముని కెదురుగ వచ్చుచున్నది.

వి...రుఁడు—చెవులు మూసికొని, పాపము శమించుత. పాపము శమించుత. వీఁడు,

తే. కడఁకమై గంధమాదనఖ్యాతమగు మహౌషధమహామహీధర మమరఁ దెచ్చి
చేయసౌమిత్త్రి నిపుడె సంజీవితునిఁగ, వచ్చుచున్నాఁడు వడి జగత్ప్రాణభవుఁడు.

వి...రి—బ్రదికితిని.

వి...రుఁడు—[సహర్షంబుగ] చూడు చూడు.

ఆ. అమ్మహౌషధులది యాగంధమున నె సౌమిత్త్రి కనులఁ దెఱచె మించె మఱియు
శౌర్యధుర్యుఁడగుచుఁ జక్రీకృతశరాసుఁ, డై యొనర్చురాముఁ బ్రాప్తకాము.

[వెండియు సకౌతుకంబుగ,] చూడుచూడు. రాఘవానందకందళితవానరకుల కోలాహలాంకురితక్రోధకళంకితముఖుండు రావణుండు వెండియు రామసమ్ముఖమ్ముగ వచ్చుచున్నాఁడు. కావున, సావధానముగఁ గాంచవలయును. ఈరామరావణాహవము వీరశ్రుతులాధిరోహము గదా?

వి...రి—పలువురు బల్లిదులచే గెలువఁబడిన పదితలలరాకాసితో సరిగ, నెల్లజగములందును వాఁడిమగల మేలుబంతియైన రాగవునికి జగడపువేడుక, వాఁడిసిరికిఁ దరాజు నెక్కుట యెక్కరణి నగును?

వి...రుఁడు—సత్యము. సకలలోకైకవీరుఁడే రాముఁడు. కానీ. ఈరావణుఁ డేమి సామాన్యుఁడా! ఈరావణుఁడు దక్క వేఱెవఁ డిక్కయివడి నేచె?

శా. నాకస్త్రీకుచకుంభకుంకుమలసత్స్నానావిధస్థానక
శ్రీకాండంబు స్పృశింపకే చెఱుప జేచెన్ వాల్గలాఁ డేఁ డీఁకన్
వీఁక న్నారిత దివ్యవారణశిరోనిర్యన్మణివ్యక్తహా
సైకం బెవ్వని చేత వాసవయశోహృచ్చంద్రహాసం బగున్.

మఱియును.

శా. పోలం బల్కెడు మెట్టు లీదశముఖుం జోరన్ బడన్ వజ్రఘా
తాళు ల్నవ్వెడువాఁడు పీఁ డమ విహాయస్సారశాసార స
ల్లీలసీవిని పాణిపద్మములు మే ల్మే లా ననంగం గడుం
గైలాసంబును జంద్రమౌళియుతముం గావించె రాయంచగాన్.

ఏ...రి—మఱి యె ట్టరదమున నున్నబంటి మోములరాకాసితో సరిగ నేలపై నున్న రామునికిని బెనకువ గనఁబడియెడి?

ఏ...రుఁడు—ప్రియురాలా! వెఱ పేల? ఇదిగో వచ్చెఁ గదా, కృతాంజలియైన మాతలితోఁడఁగూడఁ బురుహూతరథము! వినయారాముఁడైన రాముచే నెక్కఁబడినది.

[తెరలో,]

శా. హేలోన్మూలితశూలిశైలములు దత్తైలాబిలోకార్తులున్
శ్రీలంకాభయదంబు లింద్రనగరస్త్రీబృందబందీకర
శ్రీలంబుల్ జనకాత్మజాకుచలసచ్ఛ్రీకుంకుమాస్థంబు లే
మాలోకింతుము పంక్తికంఠజయదోర్వ్యాపారము ల్గ్రాలెడున్.

[మఱియును దెరలో,]

శా. హేలోన్మూలితశూలిచాపములు దత్తైలాబిలోకాభయ
శ్రీలుఁన్ లంకకు భీతిదంబులును స్వస్త్రీబృందబందీహర
శ్రీలంబుల్ జనకాత్మజాకుచలసచ్ఛ్రీకుంకుమాస్తంబు లే
మాలోకింతుము రామరాజజయదోర్వ్యాపారము ల్గ్రాలెడున్.

ఏ...రుఁడు—తగునిది రక్షోమర్కటులయొక్క స్వస్వామి వర్ణనానుసారమును బ్రాజ్ఞజనమనోహారమునగు వ్యాహారము.

[తెరలో,]

ఓయి దశకంఠుఁడా!

తే. అకట సౌజన్యముక్తుఁడ వవుచునీవు, ఖరుఁడు మారీచుఁడును వాలి యరిగినట్టి
తొంటిదారినె యరుగంగఁ గొంటివీవు, సంధువునఁ బడుసంధానుగాంధుని వలె.

వి...రుఁడు——రామ వాక్సాయకముచే హృదయమునఁ గొట్టఁబడినట్టి వాఁడు పంక్తి కంఠుఁడు సాకూతంబుగ నిపు డేమి పలుకఁగలఁడో విందము.

[తెరలో,]

చ. ఖరుఁ డన నెంత వాలి యనఁగం గపి మారిచుఁ డన్న జింక త
త్తరముఖజంతులం దునిమి కాంచెద వేటి కఖర్వగర్వమీ
వరయము వచ్చి పీఁ డిట దశాస్యుఁడు స్వగపురవారణౌఘముఖ్
పరసమరంబునం గెలిచి భాసిలు కేసరి వాసిఁ గాంచెదున్.

అటుగాకున్న ;

శా. కేలీకేసరికేసరాంచితసటాళ్లప్రోల్లసన్మంజుల
క్రీడాచామరకోమలానిలలవశ్రీపీతఘర్మాంబువౌ
శ్రీలుం డీతఁడు పంక్తివక్త్రుఁడు జయశ్రీఁ గాంచుఁ బంచాస్యస
ల్లీలాలాపముచే నవహ్నుతయశోలిప్సుం డెవండౌ ననిన్.

వి...రుఁడు——ఏల, యీరావణ వాక్యముచే లక్ష్మణుఁడు కనలినవాఁడువోలెఁ గానఁబడుచున్నాఁడు ? కాన, నే మని పలుకఁగలఁడో ?

[తెరలో,] దశాననత్వముచే నొందెం బంచాననత్వముచే నొందె, నీ కేమి? ఇప్పుడా!

మ. మదముం బోనిడి యీవిభీషణునవలె న్శ్రీరాముపాదాబ్జముం
దుఁ దగం జేరుటఁ గమ్ము తుమ్మెదగ సంతోషమ్ముఁ గాం తింక నే
నిది కర్తవ్యము గానిచో మిడుతగా నే కమ్ము దుష్టాత్మ దు
ర్మదుఁడై కూలినకుంభకర్ణువలె రామస్ఫీతబాణాగ్నిలోన్.

వి...రి——ఎటు లిటీవల నదదెఱపిలేక వాలమ్ముల చిమ్మచీఁకటి న్నెఱపుచున్న పదితలరక్కసుఁడు రేమొగమువలె నగుచున్నాఁడు.

వి...రుఁడు——కాని మ్మింతట మార్గణకిరణములచే దానినే దవ్వుగఁ జోపుచున్న రామచంద్రుఁడు చంద్రునివలె నగుచున్నాఁడు. [వెండియు, సకౌతుకంబుగ] ఓసీ ! అనేకాస్త్రవిద్యానిరస్తదివ్యాస్త్రుండును, సావహేలఖండిత కోదండుండును, కుంఠితుండు నగు దశకంఠుంగుఱించి రాముఁ డేమో పలుకవేఁడువాఁడువోలెఁ గానఁబడుచున్నాఁడు.

[తెరలో]

తే. అయ్యో ఖండితమిష్వాస మనుచు వగవ, కూనరా యింక నేదేని యంరుతరాయుధంబుఁగడఁగుము మఱియుఁ యుద్ధంబున కిపు, డీవు నాతోడఁ బోరాడ నెంచితేని.

వి...రి——వింధ మంతయుం నేమని యిపుడు నుడువునో రావణుఁడు ?

[తెరలో]

చ. ఎవి తనసామసామ్యమున కెంతయునైనఁ గకోపమూని యే
పొదవఁగఁ ద్రావెఁ బల్కుఱు స్వరుత్పలవృష్టుఖచంద్రహాస మ
య్యది విన వేమి యియ్యెడ దశాననబాహుపటీరకాననా
స్పదఫణిచంద్రహాసము విభాజితపార్వణచంద్రహాసమున్.

వి...రుఁడు—[సకౌతుకంబుగ] సావహేలదళిత చంద్రహాసుండును, సోత్ప్రాసహాసుం డును నైన రామచంద్రుఁ డిపు డేమి చెప్పుచున్నాఁడు ? [తెరలో] అంతతో నా రావణుఁ డిపుడు ఖేదించుచున్నాఁడా ?

వి...రి—ఇప్పు డేమి చెప్పఁగలఁడు రావణుఁడు ?

[తెరలో]

ఆ ! ఎట్టిపుడే లంకేశ్వరుఁడు ఖేదించుచున్నాఁడురా ? ఓరీ !

మ. పదియాబాహులచేతనే దశదిశల్ ప్రధ్వంసముం బొంద వే
ర్పది యా బాహులు భారమాత్రములుగా బల్పొందు రుద్రుం డగుం
గద యారాధ్యుఁడు కేశవుండు జడధిం గా గూర్కుచెల్లప్పు నిం
కెది కర్తవ్య మటంచు నెంచుచును లంకేశుండు ఖేదించెడున్.

వి...రుఁడు—చూడు చూడు.

మ. ధనువుల్ఖడ్గము లోనుగాఁ గలుగుశస్త్రంబు ల్విడం గ్రుద్ధుఁడై
తనర న్రావణుఁ డార రామశరకృత్తస్వీయమూర్ధంబులం
గని యువ్వెత్తుగ నింగి నొక్కొకటినే కైకొంచు వే క్రేతులన్
బొనరం బై కెగయించుచుం దనభుజంబు ల్సేయు సార్థంబులన్.

[మఱియు సవిస్మయంబుగ]

చ. ఎటు లెటు రామబాణములఁ గృత్తములై యెగురుం దశాననో
ద్భటశిరము ల్నభంబున దివస్పతి దా పులకాంకురాళితో
నటు లటు లేచుఁ బెంపుగఁ బ్రహర్ష తరంగము లిందు జేని క
ప్పుటిలనిశాటమూర్ధచయకుర్దనకృత్యవినోదనాదృతుల్.

వి...రి—అయ్యో! ఇపుడును రాకాసిజేనిచేఁ జేజానిడఁబడిన వేలుపువెలఁదులఁ జూచుట నా కేల యరిదిగా నున్నది ? నఱుకఁబడినన్ పీనితలలు వెండియుం బొడముచు న్నందుననో ?

వి...రుఁడు—విషాద మేల ? ఇందుచే రామచంద్రుఁడు కేవలము వినోదించుచున్నాఁ డు. ఇపుడును గోపించినవాఁడు కాఁడు. చూడు చూడు.

ఉ. ఉల్లమున న్వసించుశివుయొక్కశిరస్సున నున్నచంద్రరే
ఖోల్లసితామృతోరుపృషదోఘమహత్త్వము చేతఁబోలె ని
ష్టల్లవె రామబాణములనైనను గృత్తము లుత్తమాంగముల్
బల్లిదుఁ డౌదశాస్యునికిఁ బల్మఱు మొల్చెడిఁ గల్గుఁ బెన్దలల్.

అహో! ఇప్పుడును దుర్వ్వాసనాపిశాచి నిశాచరేశ్వరుని శిపమూషించుచున్నది.

ఉ. ఈతఁడు రాముఁ డేపఱుప నేపునఁ దున్మ శిరంబుల స్తథా
స్యాతతహృద్వ్యథం జలుపఁ డావఱ కెంతయు సంతసంబునే
యీతఁడు రావణుం డెవయు హృత్సరసీరుహమందునుం ధరా
జాత నిరంతరంబుగను జక్కఁగ నెక్కొనియుంటచేఁ గదా.

[తెరలో] ఓ రామా!

క. చెండాడె దేల యీతల, పండులఁ గ్రీడావినోదపరత నీకే నీ
వొండుములికిచేతనె యిట, నిండింపుము మాకుఁ గోర్కె నెఱిని జగములన్.

వి...రుఁడు—సరి! ఇత్తఱిఁ గ్రతుభుజులు త్వరపెట్టుచున్నారు. అందువల్ల రాముఁ డేమి యిప్పుడు చెప్పఁగలఁడు?

[తెరలో] ఓభుజదండములారా!

చ. ఉడిగి యుమేశుచాపమును నొప్పెడినూశశిలేఖ నొక్కటిఁ
గడమ దిగీశహాసలను గల్గినరత్నము లెల్లఁ గొండి య
క్కడిదపుమానికంబులనె కల్గి మదీయపరాక్రమంబునుం
బెడఁ గగుమ్రోఁతఁ బాడు బలుమేల్మొలనూలిని సీత దాల్చుతన్.

వి...రుఁడు—ఓయి లంకేశుఁడా! సముయజ్ఞుఁడ వగుచున్నావు. భుజములనే నియోగించువాఁడవు గావున, ఇప్పుడు భుజమండలమే నీకుఁ బరిచారవర్గము. [చూచి, సాహూతంబుగ] ఓహో! ఈదశకంఠవచనముచే నెట్లో జానకీజాని కుపితుఁడువోలెఁ గానఁబడుచున్నాఁడు, [వెండియు సహర్ష విషాదంబుగ,] చూడు. ఆ.

ఆ. వికచకుసుమనిసరవిలసితమపుశళి, మణిమయోరుతల్పమునను లీల
నేఁడు పండె వాఁడు నేఁడు పండుఁ బుడమి, రావణుంపు రామరాగదృష్టి.

వి...రి—కావున నీవడినే జనకనందిని రామచంద్రుని శోఁడఁ గూడఁ గలదు.

వి...రుఁడు—సరే. ఈమెగా!

తే. వెలుచ నెఱమంటలను దెసల్వెలుఁగఁ జేయు, నగ్ని లోఁజొచ్చి యవనిజయు హావచ్చె
సమధికద్యుతితో దివసముఖసమయ,మునను గిగిడెడు నినకరముపళిమువలె.

వి...రి—చూడుచూడుము. ఇతఁడు తనవారితోడఁ గూడుకొన్నవాఁడగుచుఁ బొలికలనికెలన నడుగుపెంచుచున్నాఁడు రామచంద్రుఁడు. [ఇపుడు దీనిని కర్ణామృతము పులోమజునకు నివేదింతముగాక! (అని నిష్క్రమింతురు).]

[అంత రాముఁడు సీతాలక్ష్మణులతో సుగ్రీవవిభీషణులతోఁ బ్రవేశించును.]

రామ—ఓయీ! ఎట్లిపుడుపు బొడమెను నిశాచరసేనాసోదరంబు తిమిరనికరంబు?

విభీషణుఁడు—ఇంతటం గూడ నిగిడెనుఁగద, రామశారాచకుటుంబకంబు సుధాకరకిరణ వికాసడంబరంబు?

సుగ్రీవుఁడు—ఇట్లే యిది. ఇవి గదా?

ఉ. ఇందుకరాళి పాల్కడలి నేచిన పెన్నురువందుఁ దెల్లనై
యిందుశిలాంబుశీకరసమేతము నుత్పలమాలికారజో
బృందముసై చకోరముఖభిన్నసముచ్ఛిదమై చమత్కృతిం
బొందుగఁ జూపుచుం బొదలు భూరివియోగినిగాత్రవల్లికన్.

ల—అయ్యా! చూడుము చూడుము.

ఉ. చీఁకటిగుంపు శ్రీగళుని శ్రీగళరోచిగఁ బ్రాచిఁ గ్రమ్మఁగా
శ్రీకుముదాప్తదీధితియు క్షీరసముద్రపు వెల్వగా నొగిన్
గోకచకోరశోకసుఖకోరకితగ్లపనప్రసన్నదృ
గ్లోకవిలోకితం బగుచు లోక మిదెంతయుఁ గ్రాలు లీలగన్.

రా—ఇట్టిది. ఇప్పుడు గదా!

మ. ధవళాంశుస్ఫుటికాలవాలవలయద్రాగుల్లసత్కౌముదీ
ప్రవలద్వల్లివిపల్లవంబులననం బ్రాపించి యొక్కింతసే
పు వరశ్రీనిజకోరచంచుపుటకప్రోచ్ఛిన్నకాండక్షర
త్ప్రవరక్షీరనిరంతరప్లుత మసన్ భాసిల్లు సిల్లోకమే.

[వెండియుం సవితర్కంబుగ,] ఇప్పుడుగా!

రథోద్ధత. శంకరార్ధతను - శైలకన్యకా
కుంకుమాక్తకుచ - కోరకాకృతిన్
బొంకమా శశిమ-నోజ్ఞసూల్లస
త్పంకభూను తుళ-భంగి నంగుగన్.

[వెండియు సహర్షంబుగ] తమ్ముఁడా! లక్ష్మణుఁడా!

పంచపాదోత్పలమాలికావృత్తము.

సోముఁడు పేఁడె యుప్పతిలుఁ జూడు వియన్మణి సాంధపాళికిన్
గామభుజంగమూర్ధమణి కామమదాపహభీమభీముచూ

డామణి తారహారమణి డంబరశంబరవైరినారికాం
చీమణి సర్వచకోరకులజీవనభాగ్యదభానితాస్తదిం
తామణి యుజ్జ్వలావనకసన్మణి నిర్మణి సన్మనోజ్ఞుఁడా.

ల——ఇట్లే యిది.

ఉ. చించుచుఁ గల్వమొగ్గలను జెల్వఱఁ దమ్ము: మొగ్గ మొగ్గగా
వించుచుఁ గేళిహాళి నొదవించుచుఁ బాంథులఁ జాల నొంచుచున్
బెంచుచు వెన్నెలం జెసల వెల్లఁగనే యొసరించు చద్ధిఁ బొం
గించుచుఁ గోకిఁ ద్రెంచుచు మొగిం గ్రసియించు చిరు త్వెలుంగు గ్గా.

సుగ్రీవుఁడు——నెయ్యుఁడా ! విభీషణుఁడా ! చూడు. అ.

పృథ్వీ. స్థిరాంశునఖరత్రుట-త్తిమిరకుంభికుంభస్థలో
చ్చల త్తరళతారకా-చ్ఛలవికీర్ణ ముక్తౌఘమై
పురందరహరిద్దరీ-స్ఫురితగర్భసుప్తోత్థమై
కురంగధరసింహ మే-గును వియద్వనీపాటనే.

విభీ——[విలోకించి, నిర్వర్ణించి,]

చ. హరిహయదిక్పటీరరసహారిసుపత్త్రముగా సుమాస్త్రసాం
దరవిజయాతపత్త్రముగ నాకరమాసతిపంతపత్త్రమై
హరిణసహస్రపత్త్రముగ నారతికేళికి రాత్రిరామకున్
సురజనశీధుపాత్త్రముగఁ జూడఁబడున్ శశిలోకనేత్రమై.

రామ——సఖుఁడా ! సుగ్రీవుఁడా ! చంద్రచరణములం దిలకింపుము.

మాలిని. ధవళరుచికపాలన్ - ధ్వస్తపద్మాననశ్రీన్
రవిసువిరహతాప-ప్రావృతన్ వ్యోమలక్ష్మీన్
శివసువిమలతారా-శీకరాసారసిక్తన్
సవనిశ యలరించున్ - జంద్రికాచందనాప్తిన్.

[వెండియుం జంద్రుని విలోకించి, తనలో,]

ఆ. అత్రినేత్రజుఁ డని యందు రిందువు నెట్లు, భ్రమముగల్గఁ బ్రజ్ఞఁ బరఁగువారి
కీసుధాంశుఁడు రతియాడితాధరసుధం, గ్రోలుమరునికంటెఁ గ్రాలుఁ బోడమి.

[విమర్శించి, స్వగతంబుగ,]

ఆ. ఇందు విందుఁ దనుట యొందుల కీయాస, పయసుబిందువుగను బరఁగు నితఁడు
హరిణదృక్కపోలహార్యాస్యముల నెల్లఁ, గొలఁదుఁగాద కాంతి దనకుఁ దనర.

[మఱియు మఱుఁగిడికొని సీతం గాంచి]

మ. తనుమధ్యా యెటులొందు నింపుఁడు సుధాధాముండు దుగ్ధాబ్ధికిన్
దనయుం డయ్యుఁ ద్వదాస్యశోభను లసత్తారుణ్యలావణ్యవా
ర్ధినిధానంబుఁ దరంగితేక్షణ వొకింతేఁ గమ్ము శీతాంశుఁ డొం
దును నీలాబ్జపనీవిహారకలనాధుర్యోరుహాంసద్యుతిన్.

సీత—[సిగ్గుతో మోము వంచుకొంచున్నది. వెండియు, సకౌతుకంబుగ నాలోకించి,]
ఆహా ! వీఁడే చందురుండు వెలుంగుచున్నాఁడు.

క. ముకుళీకృతారవిందుఁడు, సకలసతీమానహస్తిసమజమృగేంద్రుం
డు కువలయానందుఁడు రజ, నికనం జందనపుబొట్టు నెఱచందురుఁ డో.

రా—నెయ్యుఁడా ! సుగ్రీవుఁడా ! చూడుచూడు.

శా. ఇందు శ్రీభువిఁ గ్రమ్ము నిండువనరాత్రీందీవరాక్షీకుచా
స్పందశ్రీకరగంధసారముగ ద్యుశిపద్మాప్రకీర్ణంబుగన్
గందర్పస్ఫటికాలయంబుగను బ్రాక్కాష్ఠాంగనానాసికం
బందు న్ముత్తెముగ న్మహేశ్వరజటాప్రాంచల్లతాంతంబుగన్.

సుగ్రీ—ఓయి రఘునాథా ! సుధాంశుకిరణవికాసము పునరుక్తిం జెప్పుచున్నది.

రా—ఎటువలె ?

సు—మునుపే.

సీ. కర్పూరమునకంటె గంధసారముకంటెఁ గైతకంబునకంటెఁ గైరవంబు
కంటెను స్వర్గగంగాతరంగముకంటె క్షీరాబ్ధికంటెను స్త్రీకటాక్ష
మునకంటె శ్రీస్మితమునకంటెఁ బున్నమవెన్నెలకంటె రేవెల్గుకంటె
మానిమనముకంటె మఱిసరస్వతికంటెఁ గైలాసమునకంటె శూలికంటెఁ
దెల్లనగునీదుకీర్తులఁ దేజరిల్లు, సప్తసాగరసహితమహాతలంబు
ధవళధవళంబుగను దుష్టదనుజదమన, రచితసకలజగద్భద్ర రామభద్ర.

రా—[సలజ్జంబుగ] అళీకవాక్పరికరము చేఁ జాలు.

విభీ—ఎందువలన క్ష్మాతలము ధవళిత మని చెప్పఁబడెనో, అందువలన నిది యళీక మనుట సత్యమే. సర్వభువనములును భవత్కీర్తిచేత ధవళితములు గదా ? ఇప్పుడు గా ?

పృథ్వి. సదున్నతఘనస్తన- స్తబకచుంబితుంబీఫలా
న్నదన్మధురవీణాస్వ-ర్ణశివనేత్రసత్ప్రధిమన్
సుధాకరకరాయితా-ర్జునసుకాంతిసత్కాంతమున్
ద్వదీయయశమ్ముం గడుం - దనరఁబాడెదు న్వేడుకన్,

రా—ఓయి లంకేశ్వరుఁడా ! నీవును గిష్కింధాధీశ్వరునినే యనుసరించుచున్నావు.

[వెండియుం విలోకించి] తమ్ముఁడ ! లక్ష్మణా ! వీఁడుగా,

స్రగ్ధర. సౌరభ్యోద్రిక్తనక్తం - చరహయచశముఖో-చ్చండదోర్దండలీలా
కైలాసంబుం ద్రిలోకీ-కలితజయరతీ-కాంతశంఖంబు ప్రాంచ
ల్లోలాక్షీగండము న్స-ల్లలితజలధిక-ల్లోలఫేనోరుఖండం
బాలోకింపఁగదే యీ-యదనఁ బొదలు నీ-యబ్జుఁ డాకాశమందున్.

ల—[సకౌతుకంబుగ] అమ్మా ! జానకమ్మా ! అవలోకింపుము.

క. ఔనందము కుముదాదుల, కానందముఁ గొలుపుచుండుఁ డాకాశంబున్
దానుల్లంఘించును హను, మానుం డంబుధినిఁబోలె నహహా కనుమా.

సీత—[సవాత్సల్యంబుగ] ఓయి ! మంచిదిన్నెలఁగల లక్ష్మణుండా ! వెండియు నీపుడు
రాగవులవంగడముయొక్క యుక్కునడంచు గంధము గాలిమాలి.

ల—అమ్మా ! ఆహనుమంతుఁడు, బందుగుల నలరింప నయోధ్యకు రామచంద్రునిచేఁ
బంపఁబడినాఁడు.

సీత—కనుక మన మేల యాలస్యము సేయవలయును ?

రా—[విభీషణు నవలోకించుచున్నాఁడు.]

విభీ—[వెలువడి వెండియుం బ్రవేశించి,] పుష్పకాభిధానమైన విమానరత్నము నారో
హింపవచ్చును.

[అందఱుం దాని నధిరోహించుట నభినయించుచున్నారు.]

రా—ఎందువలన, త్రిభువనైకవీరుఁడు గుబేరానుజుఁడు (రావణుఁడు) కుబేరునివలననుండి
హరించెనో, యందువలన నిది విమానరత్నమే సరి.

ల—అన్నా! వెండియు వీఁడెట్లు కిష్కింధామాహీష్మతీపతులకంటె వీరుఁడని యెన్నఁబడు
చున్నాఁడు ?

రా—[విహసించి] వత్సా ! ఇట్టిది.

తే. అట్టిగట్టిబుజంబుల నదుముకతనఁ, గాఁగనిశ్శబ్దములు దశకంఠకంఠ
ములు దదాలింగితుండయి జలధులందు, ముంచినకపీంద్రుఁడవ్వాలికాంచు ఘనత.

[మఱి సకౌతుకంబుగ]

తే. రుడరుణీకృతదృగ్దీపరుచికపచితుఁ, డగుచు విజయోద్ధుఁడైన దశాననుం డొ
తనిదియగు బంధనాలయమున వసించె, నతఁడు హైహయపతి స్తుత్యుఁ డర్జునుండు.
ఔనుగాని, ఇతఁడును.

శా. ద్రాఘిష్ఠాసినికృత్తమూర్ధతతిపాదస్థానమందుం బడన్
శ్లాఘాపాత్రము గాఁగఁ బిండి శశిలీలం దత్పృథాధారలన్
వేగం గూర్చి తగం బునర్జనితుఁ గావించె న్నతు న్రావణున్
శ్లాఘింపంబడుఁగాత మాఁడు జగత్సంస్తుత్యుఁ డీశానుఁడే.

[నిర్వర్ణించి,] ఓయీ! ఏమిచెప్పఁబడును? త్రికూటశిఖరిశిఖర కంఠీరవుండగు పంక్తిముఖుని చరిత్రములు లోకోత్తరములుగదా?

ఉ. ఎత్తఁబడంగ నెవ్వనియహీనభుజంబులఁ జంద్రమౌళి భూ
భృత్తు నిరస్తభారత నహీంద్రుఁడునుం దల లెత్త దత్ఫణా
ప్యుత్తమరత్నరాజిరుచు లుద్యదినాంశులువోలెఁ బ్రాలఁ గ్రు
చ్చిత్తజవైరిదృక్త్రయముఁ జేరఁగ నద్దిన లెజ్జవాఱవే.

—అన్నా!

తే. రథ మిదియె మూర్తిమన్మనోరథమువోలె, నెన్నఁబడియెడి నాచేత నిపుడుమాన
లీలదూరాగతులకేని లేదుశ్రమము, సంతసం బెంతయేనియుఁ సమకొనియెడి.

రా—ఎట్లు దూరమువచ్చినారము? [విలోకించి] ఇదియిట్లు.

తే. కాండనిధిదాటి మఱిదండకావనంబు, మేఖలకళిందనందను. జెలఁగునెడలఁ
గడచివచ్చితి మిదియె శిఖండిమండి, తావనీజంబు చిత్రకూటాచలంబు.

సీత—[క్రేఁగంటఁ గాంచి,] అమ్మా! జమునా! నిక్కువమయిన మక్కువగలదాన వవుచున్నావు. ఎక్కతమున వెండియుం నీకోలమునకుఁ జూడిక్కనిడినదాన వవుచున్నావో, అక్కతమున.

రా—ఆహా! విడువఁబడిన వైరముగల క్రూరజంతువులఁ గలదిగనుక నిది భరద్వాజాశ్రమము.

ల—ఇది యిట్లు.

క. ఏనికగున్నలు తొండమ్ము,చే నెఱసింగములజడలఁ జెలఁగుచుఁ బీఁకున్
మానుగ నేనుఁగుపిల్లలు, మానిచి శిశువు హరిపాల మఱిమఱి గ్రోలున్.

మఱియును.

ఉ. ఆడెడుబాలకావళి పదాహతిచేత వినిద్రమైన శా
ర్దూలము గోశిల న్మెగముదూలను బాపికొనుం భయంబఱన్
వ్యాలము కేకిచంచువిహృతాంచితకంచుకమై నిశాంతని
ద్రాలసమైన ముంగిసది ద్రావెడు నూరుపుగాలి లీలగన్.

రా.—అహో! ఎట్లువచ్చినది, చక్రవాకవిలాసినీరభసమయము ప్రభాతసమయము! ఎట్లన్న;

మ. ఇవిగో కైతకధూళిధూసరరుచు ల్వీక్షింపుఁ డింద్వంశువుల్
దవిలెం బశ్చిమవార్ధితీరము జరార్తంబు ల్నిశాంతంబుగా
నివిగో సంవికసత్సరోరుహవనీ వృక్షాపతసంభావ్యముల్
రవిరాజత్కరము ల్వహించు నహహా ప్రాచీమహారాగమున్.

ల.—ఇది యిట్లు.

మ. ఇవి గావించును జక్రవాకులకుఁ దా మెంతేనియాశ్వాస మీ
యవి ధ్వాంతాబ్ధి మునింగినట్టిజగతిన్ హర్షంబుగన్ లేవనె
త్తు విలాసంబుగ దిక్సతీతతిని పేతోఁచు న్వసంతంబునన్
రవివో సత్కరము ల్సరోరుహవనిన్ రంజించు సల్లీలలన్.

సుగ్రీవుఁడు—[విభీషణుంగూర్చి,]

మ. నెరయుం జాల నిశానిశాచరవధూనిర్ఘాటనా మాంత్రిక
స్ఫురితంబుల్ రజనీప్రసుప్తనళినీప్రోద్బోధవైతాళిక
స్ఫురణంబు ల్జలజాతకోశకుహరప్రోద్భూతభృంగౌఘఘుష్టాం
కరణోంకారమహోపదేశగురులక్ష్యంబు ల్దినేశాంశువుల్.

[విలోకించి, సకౌతుకంబుగ,] అహో!

మ. దివసశ్రీపదయోజనానుభవప్రాప్తింబోలె ఖాశాకశా
ఖివలత్సత్కలికోరుపుంజము దిశాక్రీడత్కురంగేక్షణా
స్వవతంసభ్రమముం బొనర్చు చుదయప్రాంచత్సహస్రాంశ్వభీ
షవలోకంబు కడుంగడు న్వెలిఁగెడున్ జానొందగా నివ్వడిన్.

రా.—[సీత నపవారించి,]

మ. రవి యొందాఁక సరాగుఁడై కమలినీరాజీవకోశోల్లస
త్ప్రివినీవి న్వదలించుఁ దాఁ గరమునన్ భవ్యాళిమాలాసుకై
తవ మొప్పంగను జొప్పడు న్మతియు నందాఁకం దదంభోజినీ
చ్ఛవిమత్కాంచికచారునీలమణిరుగ్జాలంబు గ్రాలుం బోరిన్.

సీత—[నవ్వి, చూచి,] ఎట్టు వీఁడె పుట్టుచున్నాఁడు.

తే. పొడుపుఁగొండగవినినుండిపాలిచితమ్మి, యొడలఁ దనచల్లనియొడంద నెఱుకపఱుచు
చొందికుంకుమపుంబూఁత నొప్పుచిప్ప, డలరుచున్నాఁడు వేవెలుంగయిన వేల్పు.

రా—ఓసి జానకీ ! చూడుచూడు.

ఆ. ప్రచురతరతరంగరంగమాలికయును, మంజులతరహంసమాలికయును
మర్త్యమర్త్యలోకమంగళకారిణి, పరగు సౌరనేత్రసర్వ మగుచు.

సీత—[సహర్షంబుగ, దానినే పఠించుచున్నది.]

అయ్యపుత్రుఁడా ! ఇది యిట్లు.

రామ—ఓజానకీ! చూడుమూడు. [సహర్షంబుగ,] ఇది, రఘుకులకల్యాణప్రరోహధరణి ఇది సరయువు. మఱి, సరయూతరంగశీకరశీతలీకృతపరిసరనగరీసీమంతమణియయోధ్య.

ల—అన్నా ! చూడుము చూడుము. భరతానుగతుఁడు. పుణ్యజలపూర్ణ కలశహస్తుఁడు నీయభిషేకముకై సముత్సుకమతి భగవంతుఁ డరుంధతీపతి.

ఆ. గురుయశోదిలీపకులపరమాణిక్య, మఖిలదిగ్వికాసకాదిమూల
మగుచు సుపదయమొందినట్టిభాస్వంతుని, నిన్నుఁ జూడ వేడుచున్నవాఁడు.
కనుకఁ బుష్పకమవతరింతము.

రా—వత్సా ! (తమ్ముఁడా !) అందాఁకం బ్రతీక్షింపుము. సులభసకల మంగళాలోకుండును, అఖండలాశామండనుండును నగుభగవంతుని వివస్వంతునికి నమస్కరించుచున్నాము.

[సాంజలి యగుచు,]

క. ప్రాచీకుంకుమతిలకము, ప్రాచీనోదయగిరిశిఖరమణి త్రిభువన
ప్రాచుర్యభవనదీపము, నై వెలఁగెడు సూర్యునికి మదభివందనముల్.

[తెరలో] ఓవత్స ! రామభద్రా !

రా—ఆహా ! అద్భుతము ! ! !

తే. జలజములఁబోలెఁ జేయుచు సద్వికాసములను మామానసములను ముద మెలర్ప
భానుబింబంబునందుండి ప్రభయుఁబోలె, నేదొ యొకవాక్యమిప్డె యుప్పతిల్లు.

[మఱియుఁ దెరలో,]

శా. రామా నేత్రకువాలకాననతమశ్ప్రధ్వంసిచంద్రాతప
శ్రీమంతంబగు నీయశోంబుహారి భాసిల్లంగఁ జేయంగదే
భూమి స్వర్ణసహస్రము ల్మఱియుం సంపూర్ణంబునా త్వద్గుణో
ద్దామ శ్రీకథనామృతప్లుతముగం త్రైలోక్య మింపొందెడున్.

రా—మిగుల ననుగ్రహింపఁబడుచున్నాను.

[మఱియుఁ దెరలో]

ఓయీ! సకలకల్యాణగుణాభిరామా! రామా! వేఱేమి కోరువారము?

సుగ్రీవుఁడు—ఓయి తండ్రీ! ప్రభాకరపరిపూర్ణమనోరథుఁడు రాముఁడు. ఇందునేఁగదా!

బంగారము.

నిజగుణంబులచేత నిర్భరంబుగ మహోన్నతి సమకూనె మున్నె క్షితితలమునఁ - బ్రతిలేమి ని
పిత్రాజ్ఞ సద్భక్తి వెలయంగఁ బాలింపఁబడె ధర్మసూత్రంబు బయలుపడఁగఁ - బ్రజకెల్లను
మిత్రసుగ్రీవుఁడు పాత్రవిభీషణుఁడైరి మహారాజు లభిమతముగ - స్వాశ్రయార్తి
రావణుం డుగ్రసంగ్రామరంగంబున నయ్యెఁ గథాశేషుఁ డసురవైరి - యుగ్రముగా

చూడఁబడికెల్లబంధువులేక మెదలి - సొంపుమీఱఁ
గలితబాష్పోల్లసల్లోచనులుగ నగుచు - లలితముగా
పట్టభద్రుండయ్యె రామభద్రుఁ డొప్పె - భద్రుఁడై
యంద ఱానంద మొందిరి యభిలషితమహార్థసిద్ధి.

అట్లయ్యు నిది యవుత. [భరతవాక్యము.]

శా. ఆబాల్యంబుగ మానవావళికి విద్యాధిక్యమే పొందెడున్
దేవుండో శివునందు విష్ణువునెడన్ ధీభక్తిసంయుక్తమై
ద్వైవాద్వైతమతాప్తమై వెలయుతన్ ద్వైవారశేషస్ఫుటా
గ్ర్యావాసంబున జ్యావతెం బరఁగు శ్రీయార్యాలయాళి స్సదా.

రాముఁడు—అందువలన రండు. పుష్పకమునుండి దిగి గురుజన బంధుజన పౌరజనుల నందఱ నానందింపింతము.

[అని, పుష్పకమునుండి యవతరించుట నభినయించుచు నందఱు నిష్క్రమించుచున్నారు.]

గద్యము. ఇది, శ్రీమత్తనుమధ్యాంబాకరంబిత శ్రీబిల్వనాథమహాదేవశిష్య శిష్యోపజ్ఞాక్షర సాంఖ్యాచార్య పర్యవితకవిత్వతత్త్వవిత్ప్రకాండ శ్రీమత్కొక్కొండ వేంకటరత్నశర్మ వినిర్మితం బాంధ్రప్రసన్నరాఘవం బను నాటకంబు సర్వంబును సమాప్తము.



చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.